/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
15-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 226
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, శుక్రవారం, తిథి : అమావాస్య ఉ.06.07 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుని, తె:04.54 వరకు, వర్జ్యం: మ.12.54-02.41 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.33-09.21 వరకు, రాహుకాలం: ఉ.10.40-12.11 వరకు




## పుతిన్‌కు ఉత్తర కొరియా అండ

భేటీ అయిన ఇరు దేశాధినేతలు!

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని 'పవిత్ర పోరాటం'గా అభివర్ణించారు

2



# రైట్.... రైట్ విలీన బిల్లుకు పచ్చజెండా

## ఆర్టీసీ ఉద్యోగులు.. ఇక ప్రభుత్వ ఉద్యోగులే

ఎట్టకేలకు గవర్నర్ తమిళిసై ఆమోదముద్ర

బిల్లు పాసైన దాదాపు 40 రోజుల తర్వాత ఆమోదం

10 సూచనలు బిల్లులో పొందుపరచడంపై గవర్నర్ సంతృప్తి

గవర్నర్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు

ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (మనం న్యూస్):** ఎట్టకేలకు ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లుకు గవర్నర్ గురువారం ఓకే చెప్పడంతో చట్ట బద్ధత లభించింది. దీంతో 43,373 మంది ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు. టీఎస్ ఆర్టీసీ (ఉద్యో గులను ప్రభుత్వంలో విలీనం) బిల్లు-2023ను శాసనసభ గతనెలలో ఆమోదించగా, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ బిల్లుపై సంతకం చేసినట్టు రాజ్‌భవన్ తాజాగా ఒక ప్రకటనలో ..మిగతా 10లో





# సనాతన ధర్మాన్ని విమర్శిస్తే.. ఊరుకోం

సనాతన ధర్మం నిర్మూలనకు కూటమి కుట్ర!

దాడులు కూడా చేస్తారేమో!!

ఇండియా కూటమికి రహస్య అజెండా

కూటమికి సరైన నాయకులు లేరు

ఇండియా కూటమిపై ప్రధాని మోడీ విమర్శలు

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రధాని

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 :** సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని ఇండియా కూటమి నేతలు అనుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. స్వామి వివేకానంద, లోకమాన్య బాల గంగాధర్ తిలక్‌లకు స్ఫూర్తినిచ్చిన సనాతన ధర్మానికి వ్యతిరేకంగా.. బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఐదురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ఉధతం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని ..మిగతా 2లో



## ఆన్‌లైన్‌లో సుప్రీం కేసుల డేటా

'నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్'కు అనుసంధానం

చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 :** సుప్రీంకోర్టులో పెండింగ్ కేసులు, పరిష్కారమైన కేసుల వివరాలు ఇకపై ఆన్ లైన్‌లో అందుబాటులో ఉండనున్నాయి. నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్ పోర్టల్ (ఎన్‌జేడీజీ)కు సుప్రీం కోర్టును త్వరలో అనుసంధానిస్తామని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ గురువారం ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల ..మిగతా 2లో



## కేరళలో నిఫా కలకలం

ఐదుకు చేరిన నిఫా వైరస్ కేసులు

కంటైన్‌మెంట్ జోన్లుగా 7 గ్రామ పంచాయతీలు

హైరిస్క్ కేటగిరీలో ఉన్నవారు ఇళ్లలోనే ఉండాలని కేరళ ప్రభుత్వం సూచన

సీఎం పినరయి విజయన్ ఆదేశాలు

కోజికోడ్ జిల్లాలో కఠిన ఆంక్షలు

**తిరువనంతపురం, సెప్టెంబర్ 14 :** కేరళలో మరో నిఫా వైరస్ కేసు నమోదైంది. కోజికోడ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేసే 24 ఏళ్ల ఆరోగ్య కార్యకర్తకు వైరస్ నిర్ధారణ అయినట్లు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ..మిగతా 2లో



## వరదలు సృష్టించిన బీభత్సం

5వేలు దాటిన లిబియా మృతుల సంఖ్య

మరో పది వేల మందికిపైగా ప్రజల ఆచూకీ తెలియడం లేదు

వర్షాల కారణంగా రెండు ఆనకట్టలు కూలిపోయాయి

**ట్రిపోలీ, సెప్టెంబర్ 14 :** లిబియాలో భారీ వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సంలో 5,300 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో పది వేల ..మిగతా 2లో

### మంచిమాట

తెగిపోయిన బంధాలకు
మనం చేతులారా
తెంపుకున్న బంధాలకు
చాలా తేడా ఉంది
ఆరిపోయిన దీపానికి
ఆర్పి వేసిన దీపానికి
ఉన్నంత తేడా ఉంది.

శుభోదయం

## నేడు 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభం





సీఎం కేసీఆర్ చేతుల మీదుగా కార్యక్రమం

వచ్చే ఏడాది మరో 8 కొత్త వైద్య కళాశాలలు

వివరాలు.. 2లో

నేడు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం



## కరువు నేలకు కృష్ణమ్మ

రేపు 'పాలమూరు-రంగారెడ్డి' ప్రారంభోత్సవం

సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రాజెక్ట్ జాతికి అంకితం

'నార్లాపూర్'లో మొదటి మోటార్ స్విచ్‌ఆన్ చేసి ప్రారంభించనున్న కేసీఆర్

6 జిల్లాలు.. 19 నియోజకవర్గాలు సస్యశ్యామలం

2

## జమిలీ కాకపోతే.. కరీంనగర్ అసెంబ్లీ బరిలో దిగుతా..

గంగులతో కుమ్మక్కనడం మూర్ఖుల దుష్ప్రచారం

పార్లమెంట్ సమావేశాలు, అమెరికా పర్యటనలో ఉంటే కోర్టుకెలా హాజరవుతా?

జమిలీ ఎన్నికలొస్తే... బీఆర్ఎస్ నేతలకు డిపాజిట్లు కూడా రావు

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, సెప్టెంబర్ 14 (మనం బ్యూరో):** రాబోయే ఎన్నికలు జమిలీ పద్ధతితో జరగని పక్షంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. మంత్రి గంగుల కమలాకర్‌తో తాను కుమ్మక్కైనట్లు పలువురు చేస్తోన్న ప్రకటనలను కొట్టిపారేశారు. కొంతమంది మూర్ఖులు కావాలనే తనపై దుష్ప్రచారం చేసున్నారని వ్యాఖ్యానించారు. దేశం కోసం, ..మిగతా 10లో

## ఘనంగా మమత మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు



నూతన భవనాన్ని ప్రారంభించిన వైద, ఆరోగ్య శాఖా మంత్రి హరీష్‌రావు

ఘనంగా మాజీ ఎంఎల్‌ఏ, మమత విద్యాసంస్థల ఛైర్మన్ పువ్వాడ జన్మదిన వేడుకలు

2

## పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



10

కుల వృత్తులకు ఇతోధికంగా ప్రోత్సాహం

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

## వాయుగుండంగా మారనున్న అల్పపీడనం

తెలుగురాష్ట్రాల్లో విస్తృతంగా వానలు

వాతావరణ శాఖ హెచ్చరిక

2

## వచ్చేది కాంగ్రెస్ రాజ్యమే



టికెట్ ఎవరికిచ్చిన గెలిపించుకోవాలి

రూ.15లక్షలు.. 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి?

దళిత సీఎం ఉత్తమాటేనా?

బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలు

తుక్కుగూడ సభకు తరలిరావాలి

మాజీ మంత్రి వి.హన్మంతరావు

3

## లిక్కర్ కేసులో మరో పరిణామం

అప్రూవర్‌గా మారిన అరుణ్ రామచంద్రన్ పిళ్లై

10

నేడు ఢిల్లీలో హాజరు కావాలని కవితకు సమన్లు జారీ

## ఇడి నోటీసు కాదిది.. మోడీ నోటీసు



ఇడి వ్యవహారం టివి సీరియల్ లాగా సాగుతోంది

ఎమ్మెల్సీ కవిత

వివరాలు.. 7లో

# సనాతన ధర్మాన్ని విమర్శిస్తే ఊరుకోం

(మొదటిపేజీ తరువాయి)

బినాలో ఎన్నికల సభలో పాల్గొన్నారు. రూ.45వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. బినాలో రోడ్‌షో నిర్వహించారు మోడీ. విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు మోడీ.. భారతీయులకు ఎంతో పవిత్రమైన సనాతన ధర్మాన్ని అంతం చేయడానికే ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. ఇప్పటివరకు ఇండియా కూటమికి నేత లేదని విమర్శించారు. దేశ ప్రజలను విడగొట్టడమే లక్ష్యంగా విపక్ష నేతలు పని చేస్తున్నారని మండిపడ్డారు మోడీ. గురువారం మధ్యప్రదేశ్‌లోని బినాలో రిమోట్ బటన్‌ను నొక్కి రూ.50,700కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ఈ సందర్భంగా సనాతన ధర్మ వివాదంపై విపక్ష కూటమి భారత్‌పై ప్రధాని మోడీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సనాతన ధర్మాన్ని విచ్ఛిన్నం చేయాలని విపక్షాల ఇండియా కూటమి కోరుకుంటోందని అన్నారు. అవినీతిని అరికట్టడం, దేశ అభివృద్ధితో సహా భారతదేశంలో విజయవంతమైన జీ20 సదస్సును ప్రధాని మోడీ ప్రస్తావించారు. సనాతన ధర్మంపై ప్రధాని మోడీ గట్టిగా మాట్లాడారు. సనాతన.. ధర్మం స్ఫూర్తితో లోకమాన్య తిలక్ భారతదేశానికి స్వాతంత్ర్యం పోరాటం చేశారు.. దానితో గణేష్ ఆరాధనను ముడిపెట్టారని ప్రధాని మోడీ గుర్తు చేశారు. నేడు అదే సనాతన వ్యవస్థను ఇండియా కూటమి నాశనం చేయాలనుకుంటోందని విమర్శించారు. భారతమాత ఒడిలో తమ తదుపరి జన్మను ఇస్తానని ఉరిశిక్ష పడిన వీరులు చెప్పే సనాతన శక్తి ఇదే. సనాతన్ సంస్కృతికి సెయింట్ రవిదాస్ గుర్తింపు. శబరి తల్లి గుర్తింపు ఏది. ఈ వ్యక్తులు ఇప్పుడు కలిసి ఆ సనాతనాన్ని ముక్కలు చేయాలనుకుంటున్నారు. దేశంలోని ప్రతి మూలలో ఉన్న ప్రతి సనాతనీ, ఈ దేశాన్ని ప్రేమించే వారు, ఈ దేశంలోని కోట్లాది మంది ప్రజలను ప్రేమించే వారు, అందరూ అప్రమత్తంగా ఉండాలని



ప్రధాని మోడీ అన్నారు. సనాతన వ్యవస్థను నాశనం చేయడం ద్వారా.. వారు దేశాన్ని 1000 సంవత్సరాలు బానిసత్వంలోకి నెట్టాలనుకుంటున్నారు. అయితే మనం కలిసి అలాంటి శక్తులను ఆపాలని ప్రధాని మోడీ సూచించారు. జీ20 విజయవంతంగా నిర్వహించడం గురించి ప్రధాని మోడీ ప్రజలను ఆకట్టుకున్నారా లేదా అని.. జీ20 విజయానికి క్రెడిట్ ఎవరికి దక్కుతుందని ఆయన ప్రజలను ప్రశ్నించారు. ఇది ఎవరు చేసారు. ఈ పని ఎవరు చేసారు ఇది మోడీ కాదు, మీరంతా చేస్తున్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల విజయం. ఇంతకు ముందు ఎక్కడా ఇలాంటి సంఘటన చూడలేదని అతిథులు చెప్పారు. అభివృద్ధి కోసం అవినీతిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ప్రధాని అన్నారు. పేదల కలలను నెరవేర్చాలి. మధ్యప్రదేశ్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటుంది. అవినీతిని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యప్రదేశ్‌ను భయం నుంచి విముక్తి చేశాం.. మధ్యప్రదేశ్‌ను ఏళ్ల తరబడి పాలించిన వారు రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదు. నేడు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నూతన భారతదేశం వేగంగా మారుతోందని.. ప్రతి గ్రామంలో పిల్లల పెదవులపై జీ20 ప్రస్తావన వచ్చిందన్నారు. ఒకవైపు ఇండియా కూటమిని దుర హంకార కూటమి అని అంటూనే.. మరోవైపు ప్రపంచాన్ని కలిపే సత్తా చాటుతోంది నేటి భారతదేశం. నేటి భారతదేశం ప్రపంచ మిత్రదేశంగా వెలుగొందుతోంది. మరోవైపు దేశంలో సమాజాన్ని చీల్చేందుకు కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఇండియా కూటమిని అహంకార కూటమి అంటూ విమర్శించారు. తమ నాయకుడు ఖరారు కాకపోవడంతో నాయ కత్వంపై కూడా గందరగోళం నెలకొంది. విపక్ష కూటమి సమావేశాలకు సంబంధించి, ముంబై సమావేశంలో.. దాని నాయకులు దురహంకార కూటమి ఎలా పని చేస్తుందో వ్యూహం చూడవచ్చన్నరు. దాని విధానం, వ్యూహాన్ని రూపొందించారని.. వారి రహస్య ఎజెండాను కూడా నిర్ణయించుకున్నారన్నారు. విపక్ష కూటమి భారతదేశ సంస్కృతిపై దాడి చేస్తోందని.. భారతీయుల విశ్వాసంపై దాడి చేయడమే వారి విధానమని ప్రధాని ఆరోపించారు. వేలాది సంవత్సరాలుగా భారతదేశాన్ని ఏకం చేసిన ఆలోచనలు, విలువలు, సంప్రదాయాలను నాశనం చేయడమే ఈ దురహంకార కూటమి ఉద్దేశం. ప్రధాని మాట్లాడుతూ.. సనాతన్ స్ఫూర్తితో, అమ్మ అహల్యా బాయి హోల్కర్ ప్రతి మూలను సష్టించారు. దేశం.. పని జరిగింది. మహిళల అభ్యున్నతి కోసం పని జరిగింది. ఈ అహంకార కూటమి ఆ శాశ్వతమైన విలువలను అంతం చేయాలనే సంకల్పంతో వచ్చింది. ఝాన్సీ రాణి తన ఝాన్సీని వదులుకోనని చెప్పి బ్రిటీష్ వారిని ఎదిరించడం సనాతన శక్తి. గాంధీజీ తన జీవితాంతం విశ్వసించిన సనాతన సంస్థ అని ప్రధాని అన్నారు. స్వామీ వివేకానంద స్ఫూర్తితో సమాజంలోని వివిధ దురాచారాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన సనాతన్ సంప్రదాయాన్ని భారత కూటమిలోని అహంకారపూరిత ప్రజలు అంతం చేయాలనుకుంటున్నారు.

## కేరళలో నిఫా కలకలం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. దీంతో ప్రస్తుతం కేరళలో నిపా వైరస్ కేసుల సంఖ్య ఐదుకు చేరుకుంది. అలాగే ఈ వైరస్‌తో ఇప్పటికే ఇద్దరు చనిపోయిన సంగతి తెలిసిందే. కేరళలో ఆరోగ్యశాఖ నివేదిక ప్రకారం ప్రస్తుతం 706మంది కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్నారు. 77మంది హైరిస్క్ కేటగిరీలో ఉన్నారు. హైరిస్క్ కేటగిరీలో ఉన్నవారికి ఇప్పటివరకు ఎలాంటి లక్షణాలు కనిపించలేదు. హైరిస్క్ కేటగిరీలో ఉన్నవారు ఇళ్లలోనే ఉండాలని కేరళ ప్రభుత్వం సూచించింది. 13 మంది ఆసుపత్రిలో వైద్యుల పరిశీలనలో ఉన్నారు. వారికి తలనొప్పి వంటి తేలికపాటి లక్షణాలున్నాయి. నిపా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో అన్ని చర్యలను సమన్వయం చేసేందుకు కేరళ ప్రభుత్వం 19కోర్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఐసోలేషన్‌లో ఉన్న వారికి నిత్యావసరాలను అందించేందుకు వాలంటీర్ బృందాలను కూడా ఏర్పాటు చేసింది. మరోవైపు నిపా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం పినరయి విజయన్ ఆదేశాల మేరకు వైరస్ వెలుగుచూసిన కోజికోడ్ జిల్లాలో కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. 7 గ్రామ పంచాయతీలను కంటెన్మెంట్ జోన్లుగా ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి ఆంక్షలు విధిస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని బడులు, ప్రభుత్వ కార్యాలయాలను అధికారులు మూసివేయించారు. ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ మాట్లాడుతూ.. వ్యాధి గురించి ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ వైరస్ గబ్బిలాలు, పందుల ద్వారా మనుషులకు సోకుతుందని.. వ్యాధి వ్యాప్తి తక్కువగానే ఉన్నా మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. పుణెలోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ(ఎన్‌ఐవీ) బృందాలు కేరళకు చేరుకుని, వైరస్‌పై టెస్టులు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. అందుకు అనుగుణంగా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. అవసరమైన వస్తువులు, మందులు అమ్మే షాపులు మాత్రమే ఓపెన్ చేయడానికి పర్మిషన్ ఉంటుందని వివరించారు. నిత్యావసరాలు అమ్మే దుకాణాలు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తెరిచి ఉంటాయి. కంటెన్మెంట్ ప్రాంతాల్లో పబ్లిక్ మాస్కులు ధరించాలని, శానిటైజర్లు వాడాలని గీత సూచించారు. ప్రభుత్వ సంస్థలు. విద్యాల యాలు, అంగన్‌వాడీలు మూసేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం సూచిస్తున్న ఆరోగ్య నిబంధనల్ని ప్రజలు తప్పక పాటించాలని స్పష్టం చేశారు.

## పుతిన్‌కు ఉత్తర కొరియా అండ

మాస్కో (రష్యా), సెప్టెంబర్ 14 : ప్రపంచ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ప్రధాన మలుపుగా.. రష్యాకు ఉత్తర కొరియా పూర్తి మద్దతు ప్రకటించింది. తమ జాతీయ భద్రత కోసం రష్యా చేస్తున్న పోరాటంలో ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు బేషరతుగా పూర్తిస్థాయి మద్దతు ఇస్తున్నట్టు ఉత్తరకొరియా పాలకుడు కిమ్ జోంగ్ ఉన్ వెల్లడించారు. అంతేకాదు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని 'పవిత్ర పోరాటం'గా అభివర్ణించారు. సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను ఎదుర్కొనేందుకు తమ దేశం ఎల్లప్పుడూ రష్యాకు మద్దతుగా నిలబడుతుందని తెలిపారు. ఉక్రెయిన్‌పై దాదాపు ఏడాదిన్నర కింద రష్యా యుద్ధం ప్రారంభించిన విషయం తెలిసిందే. యూరప్ దేశాలు, అమెరికా ఆయుధాలు సాయం చేయడంతో ఈ యుద్ధంలో ఉక్రెయిన్ సమర్థవంతంగా రష్యాకు ఎదురొడ్డి నిలిచింది. ఇన్నాళ్లుగా నిరంతర దాడులతో రష్యాకు ఆయుధాల కొరత తలెత్తింది. ఈ క్రమంలో ఉత్తర కొరియా నియంత కిమ్‌తో పుతిన్ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యాతూర్పు కొసన సైబీరియా ప్రాంతంలో ఉన్న వోస్తోక్నీ అంతరిక్ష ప్రయోగ కేంద్రంలో బుధవారం పుతిన్‌తో కిమ్ భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అంశాన్ని కిమ్ పరోక్షంగా ప్రస్తావిస్తూ.. రష్యాకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఇక, రష్యా స్వయం సమృద్ధ దేశమని, అయితే కొన్ని అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉందని.. వాటిపై కిమ్‌తో చర్చించానని పుతిన్ వెల్లడించారు. కిమ్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉత్తర కొరియా ఉపగ్రహాలు అభివృద్ధి చేసేందుకు రష్యా సహకరిస్తుందా? అని మీడియా ప్రశ్నించగా.. అందుకేగా మేం ఇక్కడికి (భేటీ కోసం) వచ్చింది. రాకెట్ టెక్నాలజీపై ఉత్తర కొరియా నేత చాలా ఆసక్తి కనబరుస్తున్నారు. ఉత్తర కొరియా నుంచి ఆయుధాల కొనుగోలు, మిలటరీ సాయం, ఆంక్షల విషయంలో మాట్లాడేందుకు ఇంకా చాలా సమయం ఉందని పేర్కొన్నారు. రష్యా, ఉత్తరకొరియా మధ్య రవాణా, వ్యవసాయం వంటి పరస్పర ప్రయోజనాలున్న ప్రాజెక్టులు ఎన్నో ఉన్నాయని చెప్పారు. పొరుగు దేశమైన ఉత్తర కొరియాకు మానవతా సాయం అందిస్తున్నామన్నారు. రష్యాలోని మరో రెండు నగరాల్లో కిమ్ పర్యటిస్తారని, యుద్ధ విమానాల ప్లాంట్లను, రష్యా పసిఫిక్ నౌకాదళ కేంద్రాన్ని సందర్శిస్తారని వెల్లడించారు.

## వరదలు సృష్టించిన బీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

మందికిపైగా ప్రజల ఆచూకీ తెలియడం లేదు. వర్షాల కారణంగా రెండు ఆనకట్టలు కూలిపోయాయి. తూర్పు ప్రాంతంలోని డెర్నా నగరం నీట మునిగింది. అల్‌మర్జ్, సుసాహ్, షాహత్, అల్ బేడా నగరాలలో కూడా భారీగా ప్రాణనష్టం జరిగింది. ఇరవై వేల మందికి పైగా ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. సుమారు 90 వేల జనాభా కలిగిన డెర్నా నగరానికి దారి తీసే రహదారులన్నీ వరదల కారణంగా దెబ్బతినడంతో సహాయ బృందాలు చేరుకోవడం కష్టమవుతోంది. రాజకీయ విభజనల కారణంగా 2014లో లిబియా రెండుగా చీలిపోయింది. అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వం ట్రిపోలీలో ఉండగా, డెర్నా సహా తూర్పు ప్రాంతం మరో అధికార వ్యవస్థ అధీనంలో ఉంది. దీంతో ఆ ప్రాంతంలో మౌలిక వసతులు సరిగా లేవు. ఆర్థిక అసమానతలు, పర్యావరణ అసమతుల్యతతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్లుగా లిబియాలో నెలకొన్న పాలనాపరమైన సంక్షోభంతో మౌలిక సదుపాయాల కల్పనను గాలికొదిలేయడం.. ఈ ఉత్పాతానికి దారితీసినట్లు తెలుస్తోంది. గడాఫీ ప్రభుత్వం కూలిన తర్వాత అతివాద గ్రూపుల ఆధిపత్యంతో పాలన అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం రెండు ప్రభుత్వాల పాలనలో ఉన్న ఈ దేశం అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతోంది. అధికారం చలాయిస్తున్నవారు మౌలిక సదుపాయాల నిర్మాణంపై దృష్టిపెట్టడం లేదు.

## ఆన్‌లైన్‌లో సుప్రీం కేసుల డేటా

(మొదటిపేజీ తరువాయి)

న్యాయవ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని సీజేఐ అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఇప్పటివరకు కింది స్థాయి కోర్టుల నుంచి హైకోర్టు డేటాను పొందుపరిచే ఎన్.జేడీజీ పోర్టల్‌లో త్వరలో సుప్రీంకోర్టుల కేసుల వివరాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఇది చరిత్రాత్మకమైన రోజు. సుప్రీంకోర్టులో పెండింగ్, పరిష్కారమైన కేసుల వివరాలు త్వరలో ఎన్ జేడీజీ పోర్టల్‌లో చూసుకోవచ్చు. సంవత్సరాలవారీగా పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి తెలుసుకోవచ్చు. ఎన్‌జేడీజీలో సుప్రీంకోర్టు డేటాను అప్‌లోడ్ చేయడం వల్ల న్యాయవ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు.

# కరువు నేలకు కృష్ణమ్మ



హైదరాబాద్, సెప్టెంబర్ 14 (మనం న్యూస్): కరువు నేలలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కే గడియ రానే వచ్చింది. 2015లోనే పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు అంకురార్పణ జరగ్గా, దాదాపు ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత ఆ కల సాకారం కానుంది. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంబోత్సవానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నార్లాపూర్ పంపుహౌస్, కృష్ణాతీరంలోని హెడ్రెగ్యులేటరీ ఇన్టేక్ వద్ద, కొల్లాపూర్ చుట్టుపక్కల పరిసరాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం మధ్యాహ్నం సీఎం కేసీఆర్ కొల్లాపూర్‌కు రోడ్డు మార్గంలో వస్తారు. మొదటగా నార్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రాజెక్టు పంప్హౌస్లోని కంట్రోల్ రూం వద్ద పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరిస్తారు. పంపుహౌస్‌లోని నాలుగో అంతస్తులో మొదటి మోటారు స్విచ్ ఆన్చేసి నీటి ఎత్తిపోతలను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి 1.7 కి.మీ దూరంలో ఉన్న హెడ్ రెగ్యులేటరీ వద్దకు చేరుకొని కృష్ణమ్మకు పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం కొల్లాపూర్ పట్టణ శివారులోని సింగోటం చౌరస్తా సమీపంలో నిర్వహించనున్న భారీ బహిరంగసభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

### సభా స్థలాన్ని పరిశీలించిన మంత్రులు

కొల్లాపూర్‌లో సీఎం సభ కోసం జరుగుతున్న ఏర్పాట్లను మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి వేర్వేరుగా పర్యవేక్షించారు. అధికార యంత్రాంగం అందుబాటులో ఉండాలని, శుక్రవారం రాత్రి వరకు ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. మంత్రి నిరంజన్‌రెడ్డి పాలమూరు ప్రాజెక్టు పంప్‌హౌస్‌ను పరిశీలించారు. స్విచ్ బోర్డుల పనితీరు గురించి నీటి పారుదల శాఖ సలహాదారు పెంటారెడ్డి మంత్రికి వివరించారు.

### మహా బాహుబలి మోటార్లు

పాలమూరు ఎత్తిపోతల్లో మొత్తం 34 మోటార్లు వినియోగిస్తున్నారు. ఒక్కొక్కటి 145 మెగావాట్ల సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఇంత సామర్థ్యం గల మోటార్లు ఏర్పాటు చేయడం ప్రపంచంలోనే ప్రథమం. ఈ మోటార్లను మహా బాహుబలి పంప్లుగా పిలుస్తున్నారు.

ఏదుల పంప్హౌస్ వద్ద ఆసియాలోనే అతిపెద్ద భూగర్భ సర్జిపూల్ను భూ ఉపరితలం నుంచి 145 మీటర్ల లోతులో నిర్మించారు. 90 మీటర్ల ఎత్తు, 357 మీటర్ల పొడవు, 31 మీటర్ల వెడల్పుతో దీని డిజైన్ రూపొందించారు.

పాలమూరు ఎత్తిపోతల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లను భూ ఉపరితలంపైనే నిర్మించారు. పంపులు, విద్యుత్ వ్యవస్థతోపాటు అన్నింటా మానవ రహిత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్కాడా (సాంకేతిక వ్యవస్థ) వినియోగిస్తున్నారు. 550 టన్నుల బరువు ఉండే పంప్ నడుస్తున్నప్పుడు అధిక వేడి ఉత్పత్తి అవుతుంది. ఈ మేరకు చల్లబరిచేందుకు కూలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి మోటారుకు 20 భారీ ఏసీలు అమర్చారు.

## నేడు 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 14 (మనం న్యూస్): రాష్ట్రంలో ఈ ఏడాది నుంచే కొత్తగా తొమ్మిది ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వస్తున్నాయి. శుక్రవారం సీఎం కేసీఆర్ ఈ కాలేజీలను ప్రారంభించనున్నారు. ఇందులో కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగామ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. రాష్ట్ర సొంత నిధులతో ఇలా పెద్ద సంఖ్యలో మెడికల్ కాలేజీలను ప్రారంభించడం దేశంలో ఇదే ప్రథమమని వైద్యారోగ్యశాఖ వర్గాలు చెప్తున్నాయి. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండగా.. సీఎం కేసీఆర్ గత తొమ్మిదేళ్లలోనే కొత్త 21 కాలేజీలను ఏర్పాటు చేశారని అంటున్నాయి. వచ్చే ఏడాది మరో 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించనున్నారని.. వాటితో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు లక్ష్యం పూర్తవుతుందని అధికారులు చెప్తున్నారు.

## నేడు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

### ఎంపీలకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 14 (మనం న్యూస్): ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రగతిభవన్లో నిర్వహించే సమావేశానికి ఎంపీలందరూ హాజరు కావాలని పార్టీ ఇప్పటికే సమాచారం ఇచ్చింది. పార్టీ పార్లమెంటరీ నేత కే కేశవరావు, లోక్సభా పక్షనేత నామా నాగేశ్వరావుసహా ఎంపీలందరూ పాల్గొనే ఈ సమావేశంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, విభజన చట్టంలో ఇచ్చిన హామీలు, కేంద్రం తెచ్చే బిల్లులు తదితర అంశాలపై పార్టీ వైఖరి, అనుసరించాల్సిన వ్యూహంపై అధినేత కేసీఆర్ ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్నారు.

# వాయుగుండంగా మారనున్న అల్పపీడనం

అమరావతి/హైదరాబాద్, సెప్టెంబర్ 14 (మనం న్యూస్): తెలుగురాష్ట్రాల్లో విస్తతంగా వానలు పడనున్నాయి. ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. దీంతో ఏపీతో పాటు తెలంగాణలో పెద్ద ఎత్తున వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే అల్పపీడనం ప్రభావంతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. వర్షానికి వాగులు ఉధతంగా ప్రవహిస్తుండడంతో కొన్ని గ్రామాల్లో రాకపోకలు అంతరాయం ఏర్పడింది. పంట పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. భారీ వర్షం కురవడంతో పాడేరు ఏజెన్సీలో జనజీవనం ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఏపీలోని ఉమ్మడి జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, ఉభయ గోదావరి, కష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరులో భారీ వర్షాలు కురుస్తాయని చెబుతోంది విశాఖ వాతావరణ శాఖ. మిగతా చోట్ల ఓ మోస్తరు వర్షాలకు అవకాశమున్నట్లు తెలిపింది. ఇటు రాయలసీమ జిల్లాల్లో ఒకటి రెండు చోట్లు మినహా వాతావరణం పొడిగానే ఉంటుందని వాతావరణశాఖ సూచించింది. ఇటు తెలంగాణకు కూడా భారీ వర్షసూచన ఉందని ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రానున్న 3 రోజుల పాటు భారీగా వానలు పడతాయంది. ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇక హైదరాబాద్ సిటీలో వర్షం దంచి కొడుతుంది. జూబ్లిహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్ పేట్, ఎస్సార్ నగర్, ఫిల్మ్ నగర్, మాదాపూర్ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. దీంతో ఆఫీసులు ముగించుకుని ఇళ్లకు బయల్దేరినవారు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ సిటీలో చిన్న వర్షం పడినా, నాలాలు, మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. అలాంటిది అల్పపీడనం ఎఫెక్ట్‌తో గురువారం



నుంచి నగరంలో భారీ వర్షాలు కురుస్తు న్నాయి. నాలాలు, మ్యాన్‌హోల్స్ ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉంది. దీంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల జరిగిన ఘటనల నేపథ్యంలో జీహెచ్ఎంసీ సైతం కీలక చర్యలు తీసుకోవాలి. వర్షపునీరు పోవడానికి మ్యాన్‌హోల్స్ ఓపెన్ చేసే అధికారులు, హెచ్చరికల బోర్డులు పెట్టడం మానేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు వినడంలేదని స్థానికులు వాపోతున్నారు. హైదరాబాద్ ప్రజలకు హైఅలర్ట్ ప్రకటించింది వాతావరణశాఖ. అప్పుడప్పుడూ ఆగినా, మళ్లీ సడన్‌గా వర్షం దంచికొడుతుందని హెచ్చరించింది. మళ్లీ ఈ రాత్రికి, తెల్లవారు జామున కుండపోత ఖాయమంటోంది వాతావ రణశాఖ. ప్రస్తుతం హైదరాబాద్‌కి ఆరెంజ్ వార్నింగ్ కొనసాగుతోంది. దాంతో, అత్యవసరమైతే తప్ప ఇళ్లనుంచి బయటికి రావొద్దని జీహెచ్ఎంసీ హెచ్చరిస్తోంది.




## ఘనంగా మమత మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

ఖమ్మం, సెప్టెంబర్ 14 (మనం బ్యూరో) : మమత మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు, మాజీ ఎంఎల్‌ఏ, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తొలుత మమత కాలేజీ నూతన భవనాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి హరీష్‌రావు, రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కమార్ ప్రారంభించారు. అనంతరం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను హరీష్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 85వ జన్మదిన వేడుకల సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు చిన్న ఆసుపత్రిగా ప్రారంభమైన వైద్య కళాశాల నేడు శాఖోపశాఖలుగా విస్తరించిందని, ఇందుకు ప్రజల మన్ననుల పొందడమే కారణమన్నారు. ఈ సందర్భంగా తమతో కలిసి వచ్చిన వారికి, మధ్యలోనే వెళ్లిపోయిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మమత ఛైర్మన్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీని నిలబెట్టుకోవడానికి అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. ఈ సందర్భంగా తమకు సాయం చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. తమ కళాశాలను విచ్ఛిన్నం చేయడానికి చాలా మంది ప్రయత్నించారని, తమ పట్టుదల, ఆకుంటిత దీక్ష తమ విజయానికి కారణమన్నారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు జన్మదిన వేడుకలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత విద్యాసంస్థల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ పాల్గొన్నారు.






## 45 మంది విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్

### మన్ననూరు బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘటన

మన్ననూర్, సెప్టెంబర్ 14 (మనం న్యూస్): బాలికల గిరిజన ఆశ్రమపాఠశాలలో 45 మంది విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన గురువారంరాత్రి నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో చోటుచేసుకున్నది. మన్ననూర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 400మంది వరకు విద్యార్థినులు ఉన్నారు. గురువారంరాత్రి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. కొద్దిసేపటికే 10మంది బాలికలు తీవ్ర అస్వస్థతకు గురై ఊపిరి ఆడకపోవడం, కడుపులో తీవ్రమైన నొప్పి వస్తోందని అల్లాడిపోయారు. దీంతో సమీపంలోని పీహెచ్‌సీకి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స అందించిన తర్వాత అచ్చంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఇదే సమయంలో వసతిగృహంలో ఒకరి తర్వాత మరొకరు అస్వస్థతకు గురవుతుండటంతో 4 అంబులెన్స్లలో సుమారు 45 మందిని అచ్చంపేటకు తరలించారు. ఆ తర్వాత లారీ తీసుకువచ్చి సుమారు వంద మంది విద్యార్థినులను అచ్చంపేటకు తీసుకెళ్లారు. ఇందులో ఇద్దరు బాలికల పరిస్థితి విషమంగా ఉండటంతో నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి తరలించారు.

## రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలన

- కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం
- బీజేపి మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు కిషన్



దౌల్తాబాద్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అణిచివేత ధోరణితో నిరంకుశ పాలన సాగిస్తున్నారని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు కిషన్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ బీజేపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి 24 గంటల దీక్షను చేస్తుంటే దీక్షను భగ్నం చేసి అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని, ఇలాంటి పరిపాలన ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగులు, ప్రజలు కేసీఆర్‌కు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొల్లం స్వామి, బీజేపి సీనియర్ నాయకులు భూపాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రాజిరెడ్డి, సత్యనారాయణ గౌడ్, రమేష్, సుచిత్ గౌడ్, శ్రీనివాస్, బోరింగ్ శ్రీను, ఆంజనేయులు, రమేష్, శ్రీకాంత్, సతీష్, రాజు, గణేష్, మరకంటి నర్సింలు, నరేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె



దౌల్తాబాద్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సరైన వేతనం చెల్లించాలని సిఐటియు యూనియన్ అంగన్‌వాడి అధ్యక్షురాలు లక్ష్మి కోరారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నాలుగవ రోజు అంగన్‌వాడీల నిరవధిక సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి కార్యకర్తలు చేపడుతున్న నిరవధ సమ్మె నాలుగవ రోజుకు చేరిందని, అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఐసిడిఎస్‌లో పని చేస్తున్న కార్యకర్తలు, ఆయాలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లు కార్యకర్తకు రూ. 10 లక్షలు, ఆయాలకు రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానా, ప్రతిభ, రామ గిరిజ, ఏసుమణి, కవిత, అరుణ, శ్యామల, ఇంద్ర, మంజుల, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్‌లో సెల్ఫ్ సెంటర్

- అనుమతినిచ్చిన జేఎన్‌టియు వైస్ ఛాన్సలర్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు స్థానికంగా పరీక్ష రాయడానికి సెల్ఫ్ సెంటర్‌కు జేఎన్‌టియు అనుమతినిచ్చిటన్లు కళాశాల ప్రిన్సిపల్ డా. వి.పి. రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పరీక్ష రాయడానికి ఇతర కేంద్రాలకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో కళాశాలకు చెందిన ముగ్గురు బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు మృతి చెందిన సంఘటనను విసికి వివరించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్థానికంగానే సెల్ఫ్ సెంటర్ ఉంటే బాగుంటుందని ఇందూర్ కళాశాల మేనేజ్‌మెంట్ ఛైర్మన్ ప్రదీప్‌రెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపల్ డా. వి.పి. రాజులు జేఎన్‌టియు వైస్ ఛాన్సలర్ డా. కట్టా నరసింహారెడ్డిని కలిసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి ఇకపై యూనివర్సిటీ పరీక్షలన్నీ ఇందూర్ కళాశాలల్లోనే జరిగే విధంగా అనుమతులు ఇచ్చారని తెలిపారు.

## అంగన్‌వాడీల సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్ర

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు చట్టబద్ధంగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ అన్నారు. గురువారం అంగన్‌వాడీల సమ్మెకు వారు సంఘీభావం ప్రకటించి సిడిపిఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె చేయనున్నామని పదిహేను రోజుల ముందుగానే అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చినప్పటికీ చర్చలు జరపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే సమ్మెకు వెళ్తే బెదిరింపులకు గురి చేస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ, యూనియన్ నాయకులు లక్ష్మి, భాగ్య, తిరుమల, అనిత, అంజమ్మ, శంకరమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది కాంగ్రెస్ రాజ్యమే

- టికెట్ ఎవరికిచ్చినా గెలిపించుకోవాలి
- రూ.15 లక్షలు..2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి
- దళిత సీఎం ఉత్తమాటేనా
- బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలు
- తుక్కుగూడ సభకు తరలిరావాలి
- మాజీ మంత్రి వి.హన్మంతరావు





హుస్నాబాద్, సెప్టెంబర్ 14, (మనం న్యూస్) : రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ రాజ్యమేనని, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తప్పక పరిష్కారం ఉంటుందని మాజీ మంత్రి వి. హన్మంతరావు భరోసానిచ్చారు. తిరగబడదాం. తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లేచెట్టు చౌరస్తా వరకు చేపట్టిన ర్యాలీలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలతో కలిసి మాజీ మంత్రి వి.హన్మంతరావు పాల్గొన్నారు. ఆనంతరం రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి. హన్మంతరావు మాట్లాడుతూ తెలంగాణ ఇస్తే సోనియాగాంధీ కాళ్లు కడిగి నెత్తిన నీళ్లు పోసుకుంటాను అన్న కేసీఆర్ మోసం చేసారని ఆయన మండిపడ్డారు. బీజేపీ ఇతర పార్టీలు కాంగ్రెస్‌ది కుటుంబ పాలన అంటుంటే బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని మల్లిఖార్జున ఖార్గెను ఏఐసిసి అధ్యక్షుడిగా నియమించిన ఘనత కాంగ్రెస్‌ది అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నిధులు, నియామకాల కోసం సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే కేసీఆర్ ఆ లక్ష్యానికి తూట్లు పొడిచాడన్నారు. గాంధీ అంటూ వెటకారం చేస్తున్న బీజేపీ గాంధీ లేకపోతే స్వాతంత్ర్యం వచ్చేదా అంటూ ఆయన ప్రశ్నించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మోతీలాల్, గాంధీ, మరెందరో త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం సాధ్యమయ్యిందన్నారు. మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. మోడీ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. పేదల బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షల నగదు జమ చేస్తామని చెప్పిన మాట ఏమైందని, ఆ డబ్బు ఎందుకు వేయడం లేదన్నారు. యువతకు ఉపాధి కల్పన ఏమయ్యింది అన్నారు. ఏడాదికి రెండు కోట్ల మందికి ఉద్యోగం కల్పిస్తామని చెప్పలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. ఇతర దేశాల్లో దాచిన నల్లధనాన్ని వెలికితీస్తానాని చెప్పిన మాటలు ఏమైపోయాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా బీజేపీ అమలుపరచలేదన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ఆదానీకి అమ్ముతున్నాడంటూ ఆయన విమర్శించారు. అల్లుడు వస్తే ఎక్కడ పండుకోవాలని అన్న కేసీఆర్ పేదలకు ఎందుకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదన్నారు. తుక్కుగూడ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. 1200 మంది త్యాగధనుల బలిదానం బాధను చూడలేకనే సోనియాగాంధీ వెంటనే తెలంగాణను ఇస్తున్నట్లు ప్రకటించి తెలంగాణ ఇచ్చిందన్నారు. పార్లమెంట్‌లో ఆంధ్రా నాయకుడు లగడపాటి రాజగోపాల్ మన తెలంగాణ ఎంపీలు పొన్నం ప్రభాకర్ గౌడ్, మధుయాష్కి, బలరాంనాయక్, రాజయ్యలు పెప్పర్ స్ప్రేకు గురైన కూడా తెలంగాణ కోసం పోరాడరాని ఆయన గుర్తు చేసారు. మోడీ, అమిత్ షా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఇందిరా గాంధీ ఇచ్చిన భూములను కేసీఆర్ అమ్మేస్తున్నాడని ఆయన ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకోవడానికి కేసీఆర్ ఉన్నాడని ఆయన ఫైర్ అయ్యారు. హోంగార్డులకు ఆరు నెలలు నుండి జీతాలు రాక ఆగమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కేసీఆర్ ఇన్ని రోజులు చెప్పింది అబద్ధం అని తుక్కుగూడలో జరిగే సభలో సోనియా గాంధీ అసలు నిజం చెప్పబోతుందన్నారు. తెలంగాణ ఇస్తాను అన్నది తప్ప ఎలాంటి కండీషన్‌లు లేకుండానే స్వరాష్ట్ర కలను నిజం చేసిన మహనీయురాలు సోనియాగాంధీ అని ఆయన కొనియాడారు. రెండు సార్లు ప్రధాన మంత్రి అయ్యే అవకాశం సోనియాగాంధీకి ఉన్నప్పటికి కాకుండా డా. మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రి చేసిందన్నారు. ప్రతి బూత్ నుండి 20 మంది రావాలని ఆయన తెలిపారు. తుక్కుగూడ సభకు కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ భూక్య సరోజన, వల్లపు రాజు, నాయకులు వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు. టికెట్ ఎవరికచ్చిన గెలిపించాలి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఇద్దరిలో ఏవరికి టికెట్ వచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. టికెట్ విషయం మల్లిఖార్జున్ కార్గె, సోనియా గాంధీలు డిసైడ్ చేస్తారని ఆయన తెలిపారు. టికెట్ ఎవరికి ఇచ్చిన ఒకరికి ఒకరు సపోర్టు హస్తం జెండాను ఎగరవేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో వచ్చేది మన రాజ్యమే అన్నారు. మన రాజ్యం వస్తే ఎన్నో పదవులు వస్తాయన్నారు.

## సంఘం కోసం పాటుపడే వ్యక్తి సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు

- బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాపగిరి విజయ్‌కుమార్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : పదవులు లేకపోయినా సంఘం కోసం పాటుపడే వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు అని బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాపగిరి విజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్షులు సింగోజు మురళీ కృష్ణ ఆచార్యులకు రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్‌కుమార్ ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల నుండి సంఘం అభివృద్ధి కోసం నిరంతరం మురళీకృష్ణ ఆచార్యులు పని చేస్తున్నారని, నేటి వరకు వారి సేవలను ప్రత్యక్షంగా, పరోక్షంగా చూస్తూనే ఉన్నామన్నారు. తాను సమాజంలో జర్నలిస్టుగా సేవలందిస్తూనే యో, కుల సంఘంలో, బిసి సంఘాల్లో కూడా సేవలందిస్తూ తనదైన పాత్ర పోషిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా తనను తాను నిరూపించుకుంటూనే ఉన్నారన్నారు. మురళీకృష్ణ ఆచార్యుల నిస్వార్ధ సేవను గుర్తించి ఆయనను ఈ సంవత్సరం ప్రథమార్ధంలో బిసి బహుజన సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా నియమించామన్నారు. ఇలాంటి నిస్వార్ధపరుడికి వివిధ అవార్డులు, పురస్కారాలు రావడం అభినందనీయమన్నారు. దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్గా నియమితులైన మురళీకృష్ణ ఆచార్యులకు నేడు ఆత్మీయ సత్కారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సామలేటి లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్, రజక,నారోజు వెంకటాచారి, విశ్వకర్మ , చెల్లాపు,ం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను చిన్నప్పటి నుండే సన్మార్గంలో నడిపించాలి

- ఈనెల 17న మాతృమూర్తులతో వర్క్‌షాప్
- సరస్వతి విద్యాపీఠం మాతృమండలి సభ్యులు



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : సమాజంలో అసాంఘిక కార్యక్రమాలు అధిగమించడానికి పిల్లలను చిన్నప్పటి నుండే సన్మార్గంలో పెంచడం ఎంతో ముఖ్యమని సరస్వతి విద్యాపీఠం మాతృమండలి సభ్యులు అనిత అన్నారు. గురువారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సమకాలీన పరిస్థితుల్లో పిల్లలు చెప్పిన మాట వినకపోవడం పరిపాటిగా మారిందని, ఎంతో మంది మాతృమూర్తులు కలత చెందుతున్నారన్నారు. తల్లి, ఒడి, దేవుని గుడి, చదువుల బడి ఈ మూడు భారతీయుల శ్రద్ధా క్షేత్రాలని, విదేశీ దాడుల వల్ల ఈ మూడు ధ్వంసం కావడంతో సమాజంలో అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి మాతృమండలి ఆధ్వర్యంలో సిద్దిపేటలో మాతృమూర్తులతో ఈనెల 17న ఉదయం 10 గంటలకు కొండాభూదేవి గార్డెన్‌లో వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్‌రెడ్డి పాల్గొని మాతృమూర్తులకు పిల్లలను పెంచడంలోని మెలకువలు నేర్పిస్తారన్నారు. ఈ వర్క్‌షాప్‌లో సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల మాతృమూర్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రెవెన్యూ డివిజన్ సాధనలో కలిసిరాకపోతే ప్రాంత ద్రోహులే

- జేఏసి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బాలరాజు



చేర్యాల, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి రాకపోతే వారు చేర్యాల ప్రాంత ద్రోహులుగా మిగిలిపోతారని జేఏసి నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామడుగు బాలరాజు, కాంగ్రెస్ మద్దూరు మండల సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనక చంద్రంలు అన్నారు. రవెన్యూ డివిజన్ సాధనకై జేఏసి చేస్తున్న దీక్షలు గురువారం నాల్గవ రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన చేర్యాల ప్రాంతానికి తీరని నష్టం జరుగుతున్నా స్థానిక అధికార పార్టీ నేతలు రెవెన్యూ డివిజన్ అంశాన్ని నిర్లోం చేస్తూ చేర్యాల ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారన్నారు. రెవన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మంత్రి హరీష్‌రావు, సీఎం కేసీఆర్‌లను ఒప్పించి డివిజన్ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మిలిటెంట్ ఉద్యమాలు చేపట్టడానికి వెనుకాడబోమన్నారు. అంతకుముందు దీక్షలో కూర్చున్న వారికి జేఏసి చైర్మన్ డా. పరమేశ్వర్, జేఏసి కో ఛైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, నియోజకవర్గ నాయకులు అందె అశోక్, తడక లింగం, బిజ్జ రాము జేఏసి కండువా కప్పి దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలో మద్దూరు మండల కాంగ్రెస్ బిసి సెల్ మండల అధ్యక్షులు సుందరగిరి సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బియ్య రమేష్, దండ్ల కనకయ్య, ఎండి. ఖాజాతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేపట్టి చట్ట భద్రత కల్పించాలి



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 14. మనం న్యూస్: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని 23వ వార్డు కౌన్సిలర్ సౌమ్య అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పిఎస్ నాయకులు చింత వినయ్‌బాబు అధ్యక్షతన చేపట్టిన రిలే నిరాహర దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వర్గీకరణ మాదిగల హక్కు అని అన్నారు. బిజెపి ఇచ్చిన హామిని ఇప్పటికైన నిలబెట్టుకోవాలని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపడతామని చెప్పి ఇప్పటికి చేయలేదని, దీంతో ప్రభుత్వ పథకాలలో మాదిగలకు తీవ్రంగా నష్టపోతున్నారని, పార్లమెంట్‌లో త్వరలో జరిగే సమావేశంలో ఎస్సీ ఉపకులాల్లోని అసమానతలను తొలగించేందుకు వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పుట్టల మల్లేష్, దాసరి వెంకన్న, బొజ్జ వెంకన్న, నవీన్, అర్జున్, మహేష్, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు. పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు జరుగబోయే పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ గురువారం ఎమ్మార్పిఎస్ నాయకులు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పుట్టల మల్లేష్, బోడ శ్రీరాములు, నాగార్జున, కీరిటీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరించిన బీఆర్ఎస్ సర్కార్

- పథకాల పేరుతో మోసం
- డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి రాంచంద్రునాయక్



మరిపెడ, సెప్టెంబరు 14. (మనం న్యూస్) : బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని, ఎన్నికల తరుణంలో కొత్త కొత్త పథకాల పేరుతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేయాలని చూస్తోందని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి రాంచంద్రునాయక్ ఆరోపించారు. గురువారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ఉద్యమకారులకు జరుగుతున్న అన్యాయంపై పోస్టు కార్డు ద్వారా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతో కుమ్మక్కయ్యి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి, వేల కోట్లు అక్రమంగా కూడబెట్టుకున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, సోంలా తండా సర్పంచ్ కృష్ణా, నాయకులు అప్సర్, గంగయ్య, ఐలమల్లు, పాల్గొన్నారు.

## ఉత్తమ జీపీల సర్పంచులకు సన్మానం



మరిపెడ, సెప్టెంబరు 14. (మనం న్యూస్) : స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 అవార్డులలో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నుంచి ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డుకు ఎంపికైన బీచ్ రాజు పల్లి (2 వేల వరకు జనాభా క్యాటగిరిలో) తండా ధర్మారం (2 వేల నుండి 5 వేల వరకు జనాభా క్యాటగిరిలో) ఎల్లంపేట(5 వేల పైన జనాభా కేటగిరిలో) అవార్డులు పొందాయి. ఈ సందర్భంగా గురువారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్‌లు తాళ్లపల్లి శ్రీను ఎల్లంపేట గుగులోతు లక్ష్మి లక్పతి తండా ధర్మారం నాతి కృష్ణ బీచ్ రాజు పల్లి లను ఎంపీడీవో కేలోతు ధన్సింగ్, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, సూపరిండెంట్ శేషశయనం, కార్యదర్శులు సురేష్,నరేష్ లను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన మండల స్థాయి స్కూల్ గేమ్స్



గార్ల, సెప్టెంబర్ 14. (మనం న్యూస్) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే హైస్కూల్ గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మండలస్థాయి ఆటల పోటీలను స్థానిక జడ్పీఎస్ఎస్ గార్ల పాఠశాల ఆవరణ యందు మండల పరిషత్ అద్యక్షులు మూడు శివాజీ చౌహాన్ ప్రారంభించారు. మండల స్థాయిలో ఆడి ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఆటగాళ్లను ఈనెల 17వ తారీఖున జరిగే జిల్లా స్థాయి ఆటల పోటీల్లో పాల్గొనవలసి ఉంటుందని పిడి శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కదీర్ బాబా, స్థానిక ఎంపీటీసీ రమేష్ ,ఉపాధ్యాయ సంఘ నాయకులు మాలోత్ శివ, రామచంద్రు, బొజ్య, కబ్బాకుల వెంకన్న, ఎస్ వెంకటేశ్వర్లు, పుష్పకుమారి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయుల మండల అధ్యక్షులు శ్రీను, హరి, బిచ్చ, విజయకుమార్, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్యంలో శరవేగంగా వ్యాప్తి చెందుతున్న విష జ్వరాలు

- మొరుమూరు గ్రామపంచాయతీలో డెంగ్యూతో ఇద్దరు మహిళలు మతి
- డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియాలతో మత్యు వాత పడుతున్న వైనం
- పనికిరాని ప్రభుత్వ వైద్యం
- ఆందోళనలో ఏజెన్సీ వాసులు




వాజేడు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : ములుగు జిల్లాలో ఏజెన్సీ మండలమైన వాజేడులో విష జ్వరాలు శరవేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్లతో మన్యం ప్రజలు మంచం పడుతూ కొంతమంది మతి ఒడిలోకి చేరుకుంటున్నారు. సాధారణ జ్వరంతో మొదలై టైఫాయిడ్ లేదా మలేరియాగా రూపాంతరం చెంది అనంతరం డెంగ్యూగా మారి మత్యువు ఒడికి చేర్చుతు న్నాయి. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల కు అందుబాటులో పెద్ద ఆసుపత్రి గాని క్వా లిఫైడ్ వైద్యులు గాని లేకపోవడం తో మొదటి దశలో ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయించి అ నంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన అక్కడ కూడా అరకొర



సౌకర్యాలతో వైద్య సి బ్బంది కొరతతో సాధ్యమైనంతవరకు వైద్యం చేసి తర్వాత చేతులెత్తేసి జిల్లా కేంద్రాలలో గల దవాఖానకు పంపించేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. మండల కేంద్రంలో గల వైద్య బందం గ్రామాలలో నామమాత్రపు వైద్య శిబిరాలు నిర్వహించి చేతులు దులిపేసుకుంటున్నారనే చెప్పవచ్చు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఏజెన్సీ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సాధించి అధునాతనమైన వైద్య సౌకర్యాలను కల్పించి ప్రజల ప్రాణాలను కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. కాగా మండలలో గల మరుమూరు గ్రామపంచాయతీ పరిధిలో ఘనపురం గ్రామం లో గురువారం కుర్సం రజిని(35), మురుమూ రు కాలనీలో నక్క మనీష (27) అను ఇద్దరు మహిళలు డెంగ్యూ జ్వరంతో మృత్యువాత పడి నారు.

**ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యమే మృతికి కారణం అంటున్న రజిని భర్త .....**

రజనీకి జ్వరం వచ్చిన మొదటి రోజు అందుబాటులో ఉన్న ఆర్ఎం



పి వైద్యుని ఆశ్రయించి ఫలితం లేకపోగా రెండవ రోజు ఏటూర్నాగారం మండల కేంద్రంలో గల ఏరియా ఆసుపత్రికి తరలించానని అక్కడ వైద్యులు మూడు రోజులు వైద్యం చేసిన ఫలితం లేదని, అక్కడ డాక్టర్లకు ఎంత మొరపెట్టుకున్నా ఏమి కాదు అంటూనే చివరి దశలో జిల్లా కేంద్రం ములుగులో గల ఆసుపత్రికి పంపించారని, అక్కడ నమోదు చేసుకొని వైద్యం మొదలుపెట్టే సమయానికి నా భార్య చనిపోయిందని భర్త కుర్సం ఆంజనేయులు కన్నీరు మున్నీరయ్యారు. మతురాలికి ఇద్దరు పిలలు ఉన్నారు. మురుమూరు కాలనీలలో మృతురాలు నక్క అనసూయ ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా కేంద్రంలో అత్తవారింట్లో నివాసం ఉంటూ కొద్ది రోజుల క్రితమే జ్వరం లక్షణాలు ఉండడంతో మెరుగైన వైద్యం కోసం మురుమూరు కాలనీ తల్లిగారి ఇంటికి వచ్చి సమీపంలో ఉన్న ఆర్ఎంపి వైద్యునితో వైద్యం చేయించుకొనగా ఫలితం లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించి భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం, వరకు వెళ్లిన డెంగ్యూతో రక్త కణాలు క్షీణించి మతి చెందిందని బంధువులు తెలిపారు. మతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## మండలంలో ఇంటింటి జ్వర సర్వేలు



వెంకటాపురం, నుగూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : కలెక్టర్, డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు పిహెచ్సి ఏదిర సిబ్బంది అన్ని గ్రామాల్లో ఇంటింటికి జ్వరాల సర్వే నిర్వహించి, వెంకటాపురం, బో. దపురం, దానవాయిపేటలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి వరుసగా 34,65,47 మందికి పరీక్షలు నిర్వహించి అందించినట్లు ఏదిర వైద్యా. దికారి భవ్య ఒక ప్రకటనలో తెలిపారు. మలేరియా, డెంగ్యూ కోసం రక్త పరిశోధన పరీక్షలు, తదనుగుణంగా చికిత్స అన్ని సబ్సెంటర్ల లో, ఫీల్డ్లోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య విద్యను అందించినట్లు తెలిపారు. ఎంఎల్హెచ్పిఎస్లు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, సహాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో న్యాయవాది గూళ్ల అశోక్ కుమార్ మృతి

- నివాళులర్పించిన చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని
- సొసైటీ డైరెక్టర్ గూళ్ళ కవితకు పరామర్శ



చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : ప్రముఖ న్యాయవాది, నర్సంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ, చెన్నారావు పేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ గూళ్ల అశోక్ కుమార్ (52) అనారోగ్యంతో గురువారం ఉదయం మతి చెందాడు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి సొసైటీ డైరెక్టర్లతో కలిసి వెళ్లి అశోక్ కుమార్ మతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మతుడి భార్య చెన్నారావు పేట సొసైటీ డైరెక్టర్ గూళ్ళ కవిత, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, ఇస్లావత్ గోపి, ఎడ్ల మంజుల నారాయణరెడ్డి, జున్నుతుల కవిత మహేందర్ రెడ్డి, బానోతు ఫూల్ శంకర్, మహమ్మద్ బషీర్, కంచ కోమల, మంచాల సరిత వెంకటేశ్వర్లు, సొసైటీ సీఈవో చిట్టె రవి, సంఘ సిబ్బంది సాదు కట్టారెడ్డి, మంచాల శ్రీనివాస్, మహమ్మద్ సలీం, గొట్టె ప్రవీణ్, కొలగాని రాఘవులు, మాసాడి రమేష్, జంగిలిప్రదీప్, జాటోతు రాజ్కుమార్ పాల్గొన్నారు.

## మండలంలో ఆబ్కారీ దాడులు

- 2500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



వెంకటాపురం, నుగూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : భూపాలపల్లి ఎక్సైజ్ సూపరిడెంట్ వేముల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం ఎక్సైజ్ సీఐ ఫకీర అధ్వర్యంలో వీరభద్రవరం సమీప అటవీ ప్రాంతం లో గల గుడుంబా స్థావరాల పై దాడులు చేయడం జరిగింది. ఈ దాడులలో 40 డ్రమ్స్ లో నిలవ ఉంచిన సుమారు 2500 లీటర్ల బెల్లం పానకం ద్వంసం చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో సబ్ ఇన్సపెక్టర్ వెంకన్న చందు మరియు సిబ్బంది నవీన్, తిరుపతి, నాగరాజు వీరన్న పాల్గొన్నారు.

## అంగన్ వాడీల ర్యాలీ



వెంకటాపురం, నుగూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ నాలుగో రోజు సమ్మె చేయటం జరిగింది. వారి సమస్యలను పరిష్కరించాలని సమ్మె శిబిరం నుంచి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐసిడిఎస్ కార్యాలయం నందు ఇవ్వడం జరిగింది. మా సమస్యల్ని ఈ ప్రభుత్వం ధృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని లేనియెడల సమ్మెను ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల కార్యదర్శి కట్ల నరసింహ చారి, అంగన్వాడి, నాయకులు మీనా కుమారి, అరుణకుమారి, ప్రేమకుమారి, ఎస్ఎన్వి కుమారి, సడలమ్మ, భిక్షావతి, నంది వెంకటరమణ, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు బేజారు... బిఆర్ఎస్ జోరు

- ఎమ్మెల్యే చల్లా సమక్షంలో బిఆర్ఎస్లో చేరిన యువకులు



ఆత్మకూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్లోకి వచ్చిన వారికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ నేతత్వంలో యువతకు పెద్దపీట వేస్తామన్నారు. యువకులు ఉరిమే ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీకోసం ప్రతి యువ కార్తకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. పార్టీలో చేరిన వారు చిలుకల నాగరాజు, ఎల్లబోయిన రాజు, మంతుర్తి సాయి, చిలుకల చేరాలు, వడ్డేపల్లి విష్ణు, మారబోయిన నాగరాజు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 4వరోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

- సందర్శించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి



వెంకటాపురం, నుగూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అంగన్వాడీలు అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కషి చేశారని చిన్న పిల్లలకు విద్య అందించటం, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం, గ్రామాల్లో, ఓటరు లను చేర్పించి ఓటు హక్కు కల్పించడం ఇటు వంటి పనులు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు కనీస వేతనం

26,000 వేలు రూపాయలు నెలకు ఇవ్వాలని, ఉద్యోగం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దావూద్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వాసు, రఘుపతి, సిఐటియు మండల కార్యదర్శి కట్ల చారి, అంగన్వాడీ నాయకులు మీనా కుమారి, ప్రేమకుమారి, అరుణకుమారి, సడాలమ్మ, ఎస్ఎన్ కుమారి, నంది వెంకటరమణ, సమ్మక్క, భిక్షావతి పాల్గొన్నారు.

## 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలా..?

- బావుల కాడ మోటార్లకు మీటర్లు పెట్టాలంటున్న బిజెపి కావాలా..?
- 3 పంటలకు కరెంట్, నీళ్ళు, పంటపెట్టుబడి ఇస్తున్న బిఆర్ఎస్ కావాలా..?
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీ కావాలా ? మోటార్లను మీటర్లు పెట్టాలని చూస్తున్న బిజెపి పార్టీ కావాలా ? మూడు పంటలకు నీళ్ళిచ్చి, నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చి, పంట పెట్టుబడి అందించే బిఆర్ఎస్ కావాలా ప్రజలు ఆలోచించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలో రైతువేధికలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ ఏడాది మార్చిలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 870 మంది రైతులకు గాను రూ 65.50 లక్షల విలువ చేసే నష్టపరిహారం చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అనాడు వ్యవసాయం దండుగ అన్న కాంగ్రెస్ పార్టీ నేడు మళ్ళీ వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలని అంటున్నది, వ్యవసాయ బావులకాడ మోటార్లకు మీటర్లు పెట్టాలని బిజెపి పార్టీ చూస్తుంది దీన్ని బట్టి చూస్తేనే తెలుస్తుంది రైతులపై వారికున్న కపట ప్రేమ, వ్యవసాయం పై వారికిన్న అవగాహన నేడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయం ఒక పండుగల జరుగుతుంది. రైతులకు అందుబాటులో ఎరువులు, కల్తీ విత్తనాలకు స్వస్తి, పంట పెట్టుబడి, నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంటు అందిస్తూ, రైతు సమస్యల పరిష్కారానికి రైతువేధికలు, రైతుబంధు కమిటీలను ఏర్పాటుచేసి, రైతు ఏ కారణంతోనైన మరణిస్తే ఆ కుటుంబానికి ఖర్మ జరిగెలోగ రైతు భీమాతో 5లక్షలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతును రాజును చేయడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై, సిఎం కేసీఆర్పై ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఎవరు తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని అర్హులందరికీ గహలక్ష్మి పథకం వర్తింప చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ మండలం శివునిపెల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక గెస్ట్ హౌస్ వద్ద చేపట్టారు. గురువారం స్థానిక శివునిపెల్లి గ్రామంలోని గెస్ట్ హౌస్ వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులే కాకుండా వ్యాపారస్తులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్శి కష్ణారావు మాట్లాడుతూ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద మొత్తంలో ఉన్నప్పటికీ అందులో 57 మంది సభ్యులు మాత్రమే ఒక కమిటీ వేసుకొని ప్రతి నెల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీనికి వారి కుటుంబంలో తల్లిదండ్రులు చనిపోయిన వారి పేరు మీద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అన్ని దానాలో కెల్లా అన్నదానం గొప్పదని మన పూర్వీకులు పెద్దలు చెబుతూ ఉంటారు అయితే ఎంతో సంపద కలిగిన వారు కూడా కొన్ని దానాలు చేయాలంటే వెనకడుతుంటారు కానీ స్టేషన్ ఘన్పూర్ మండలంలోని శివునిపెల్లి గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి ప్రతినెల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దాతల సహకారంతో ఈ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.

**అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన ....**

స్టేషన్ఘన్పూర్ పట్టణ ప్రజలే కాకుండా జఫర్గడ్, పాలకుర్తి, వర్ధన్నపేట, చిల్పూర్, ఘన్పూర్ ప్రజలు ఇక్కడికి వచ్చిన వారు తమ వ్యాపార పనులను ముగించుకొని మధ్యాహ్నం 12 గంటలకు భోజనం చేసి వెళతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైశ్య సంఘ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

- వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్

హసన్పర్తి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ అన్నారు. గురువారం హసన్పర్తి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష 85 వేల రూపాయలు విలువగల మూడు లక్షల 22 వేల ఉచిత చేప పిల్లలను పెద్ద చెరువులో కలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీకి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో మత్స్యకారుల కష్టాలు తీరాయని తెలిపారు 100 శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నమని తెలిపారు. మత్స్యకారుల కోసం సొసైటీలు ఏర్పాటు చేసి హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని తెలిపారు. చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారుల కార్మికుల జీవితంలో ఆనందం నిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కార్పొరేటర్ గురు



మూర్తి శివకుమార్, మత్స్యశాఖ ఏడిఈ విజయభారతి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శీలం పథ్వీరాజ్, మాజీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి, నరసింహ రాములు, 66 డివిజన్ ప్రెసిడెంట్ పావుసెట్ శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విసం సురేందర్ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు, చంద్రమోహన్, ముదిరాజ్ సంఘం సభ్యులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం న్యూ సైన్స్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

హనుమకొండ సుబేదారి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : న్యూ సైన్స్ డిగ్రీ, పిజీ కాలేజ్ హంటర్ రోడ్ వారి అధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సహకారంతో కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ పాలకవర్గం సభ్యులు పుల్లూరి వేణుగోపాల్ మాట్లాడుతూ తల సేమియా పేషెంట్లకు అనునిత్యం చాలా రక్తం అవసరమని వారికోసం విద్యార్థులు



రక్తదాన చేయడం అభినందనీయం అని పేర్కొంటూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించి రెడ్ క్రాస్ సొసైటీ పక్షాన వారికి సర్టిఫికేట్ లను అందచేసి కళాశాల మేనేజిమెంట్ కు పాలకవర్గం తరుపున కత్తతలు తెలియచేసినారు. ఈ రక్తదాన శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్ కమలాకర్, వైస్ ప్రిన్సిపాల్ మధుకర్లతో పాటు విద్యార్థులు, రెడ్ క్రాస్ డాక్టర్ టి మదన్ మోహన్ రావు, బ్లడ్ డోనార్ మోటివేటర్ జి శ్రీనివాస్, రెడ్ క్రాస్ సిబ్బంది రక్తదాతలు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్ప

- ఎర్రం పూర్ణ శాంతి



ఎల్బీనగర్, సెప్టెంబర్ 14. (మనం న్యూస్): అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదనీ శ్రీ సాయి శాంతి సాయి సేవా సమితి, స్త్రీ హస్తినా మహిళా మండలి ఫౌండర్ చైర్ పర్సన్ డాక్టర్ ఎర్రం పూర్ణ శాంతి గుప్తా అన్నారు . గురువారం పూర్ణ శాంతి గుప్తా ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా దుర్గా పోచమ్మ ఆలయంలో ప్రతినెలా కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా అఖిల భారత గో సేవా సంస్థ అధ్యక్షుడు బాలకృష్ణ స్వామి హాజరై అన్నదానం చేశారు. ఈ మధ్యనే వారు అరుణాచలం వరకు 80 మంది గో భక్తులతో గోవుతో కలిసి పాద యాత్ర నిర్వహించినారు అని గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు అని తెలిపారు.గోవును పూజించడం ఆరాధించడం ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండాలి అని కొరినారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీరాణి, జయ, శోభ, ఉమ, జ్యోతి, రమ, వనిత, దిలీప్, వేణు, శ్రీమాన్, ప్రవీణ్, మురళి, నాగేందర్, మురళి, ఆనంద్, సంస్థ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైన్లు వేయాలని జనరల్ మేనేజర్‌కు వినతి



ఎల్బీనగర్, సెప్టెంబర్ 14. (మనం న్యూస్): చైతన్యపురి డివిజన్ లోని వివిధ కాలనీలలోని డ్రైనేజీ, మంచినీటి లైన్స్ వేయాలని,లో ప్రెజర్ సమస్య, మ్యానువల్స్ లీకేజీలపై వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ బలరామరాజుకి గురువారం చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాయి నగర్ శిల్పి అపార్ట్మెంట్ నుండి శివాలయం లైన్ వరకు, శివాజీ చౌక్ నుండి సత్యనారాయణపురం మెయిన్ రోడ్డు వరకు, మారుతి నగర్ న్యూ మారుతి నగర్ లైన్స్, చైతన్యపురి బాబు కాంప్లెక్స్ నుండి రామాలయం రోడ్ వరకు, దుర్గా నగర్ రాజధాని సినిమా లైన్, వికాస్ నగర్ గాంధీ స్టాచు లైన్, వికాస్ నగర్ మీసేవ రోడ్ లైన్, ఫనిగిరి కాలనీ శివాజీ స్టాచ్యూ రోడ్డు టోటల్ లైన్ ,చైతన్యపురి రోడ్ నెంబర్ 10,17,19, ద్వారకాపురం రోడ్ నెంబర్ 4,5,6,7, విద్యుత్ నగర్ రోడ్ నెంబర్ 3, 4,భవాని నగర్ రోడ్ నెంబర్ 11లలో పనులును వెంటనే చేయవలసిందిగా ప్రపోసల్స్ ఇవ్వడం జరిగింది అని అన్నారు.

## ఆర్టీసీ ఆస్తులను ప్రభుత్వం కాపాడాలి

- ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు చట్ట ప్రకారమే.. బీజేపీకి సంబంధం లేదు: అందేలా శ్రీరాములు యాదవ్



ఎల్బీనగర్, సెప్టెంబర్ 14. మనం న్యూస్): ఆర్టీసీ ఆస్తులను ప్రభుత్వం కాపాడాలని, ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు చటప్రకారమే వచ్చాయని బిజెపికి ఎలాంటి సంబంధం లేదని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం ఆర్కేపురం డివిజన్‌లో కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు సమస్యలను తెలుసుకున్నాడు. మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 10 కోట్ల మందికిపైగా గ్యాస్ కనెక్షన్లు మోడీ ఇస్తుంటే కనీసం రేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో తెలంగాణలో బీఆర్ఎస్ సర్కార్ లేదని విమర్శించారు. 2014 నుంచి సీఎం కేసీఆర్ ఎన్ని రేషన్ కార్డుల ఇచ్చారో చెప్పాలని అందెల డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల లక్షల గ్యాస్ కనెక్షన్లు ఫ్రీగా పొందాల్సిన పేదలు పొందలేకపోవటం బాధాకరమన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని గవర్నర్ ఫైల్‌పై సంతకం చేశారనీ, ఆర్టీసీ విలువైన భూములను కాపాడుకోవాలని ఉద్యోగులకు సూచించారు. కిషన్ రెడ్డి దీక్ష ను భగ్నం చేసినందుకు నిరసనగా ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, జిల్లా నాయకులు పిట్ట ఉపేందర్ రెడ్డి, ఆర్కేపురం, సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులు ముంతారాములు,సిద్ధూ, మహిళా మోర్చా నాయకురాళ్లుపాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఫిట్‌నెస్ ఎంతో ముఖ్యం

- డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 14. (మనం న్యూస్): క్రీడాకారులకు ఫిట్నెస్ ఎంతో ముఖ్యమని, ఫిట్నెస్ గా ఉంటేనే క్రీడల్లో రాణించవచ్చని డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారము మలక్పేట యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో సరూర్నగర్ స్టేడియంలో క్రీడాకారులకు, ట్రైనిస్‌కి, చిన్నవారి నుండి పెద్దవారి వరకు ఫిజికల్ ఫిట్నెస్ ఎంత ముఖ్యమని తెలియజేయడం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గాయాలు అయినప్పుడు ఎలాంటి వైద్యుల సలహాలు తీసుకోవాలో, గాయాలు కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేయడం జరిగిందన్నారు. దాదాపు 180 మంది క్రీడాకారులకు పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వారికి తెలియజేయడం జరిగింది అన్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే నాడు జరిగిన క్రీడల్లో విజేతలకు సన్మానంతో పాటు బహుమానాలు అందజేయడం జరిగిందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని అన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023 కింద 12 పంచాయతీలకు జిల్లా స్థాయి అవార్డులు

వికారాబాద్, సెప్టెంబర్ 14, మనం ప్రతినిధి : గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనము బాగున్నట్లేననీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా జిల్లాలోని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన సర్పంచులు, పాలకవర్గానికి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023 కింద జిల్లా స్థాయి అవార్డుల సన్మాన కార్యక్రమానికి






జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి పని చేసినట్లయితే ప్రజలనుండి గుర్తింపుతో పాటు గౌరవం పెరుగుతుందన్నారు. మంచి పనులు చేస్తున్నప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి ప్రజలకు మంచి సదుపాయాలు కల్పించే విధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల అభివృద్ధి సమగ్రమైనదిగా ఉండాలని ఆ దిశగా వేగాన్ని తగ్గించకుండా ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు అయినప్పటికీ వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకునేలా అలాగే వాటిని వాడుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై మురుగునీరు చేరడం వల్ల దోమల వ్యాప్తితో అంటు వ్యాధులు సోకకుండా, దుర్వాసన వెదజల్లకుండా ఉండేందుకు వీలుగా వ్యక్తిగత ఇంకుడు గుంతలు తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని అ



దేవిధంగా అవసరాలను బట్టి సామూహిక ఇంకుడు గుంతలను ఏర్పాటుచేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టిక్‌ను నిషేధించే దిశగా గ్రామపంచాయతీలు పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని 12 గ్రామపంచాయతీలు జిల్లాస్థాయి, పరిగి మండలం రాఘవాపూర్ రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కింద ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎన్నికైన సర్పంచులకు, పాలకవర్గాలకు కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కింద ఎంపికైన గ్రామపంచాయతీలు వికారాబాద్ మండలం పులిమద్ది, పులమిడి, ద్యాచారంలు, మోమిన్ పేట్ - ఎన్కేతల, చీమలదరి లు, కొడంగల్ - రుద్రారం, బంట్వారం - తొర్మామిడి, కుల్కచర్ల - బండి వెనకచర్ల, నవాబ్ పేట్ - ఎల్లకొండ, దోమ - దాదాపూర్, పూడూరు - మిర్జాపూర్ గ్రామపంచాయతీలు జిల్లాస్థాయి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కింద ఎంపిక కాగా పరిగి మండలం రాఘవపూర్ గ్రామపంచాయతీ రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో డిపిఓ తరుణ్ కుమార్, డిఆర్డిఓ కృష్ణన్, జెడ్పి ఇన్చార్జ్ సీఈవో సుభాషిని, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెడికల్ కాలేజ్ ప్రారంభం

- ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి మహేందర్రెడ్డి
- ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్, సెప్టెంబర్ 14. మనం ప్రతినిధి : ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన 9 మెడికల్ కళాశాలల అంశమై వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమం గురించి గురు వారం తన నివాసంలో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ మాలినిలతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ నారాయణ ఏర్పాట్ల మీద రెడ్డితో టెలిఫోన్‌లో మంత్రి చర్చించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో ర్యాలీ, సభ. ప్రారంభోత్సవం అనంతరం కొత్తగా మెడికల్ సీట్లు పొందిన విద్యార్థులతో మంత్రి, ఎంఎల్ఏ తదితరుల ముఖాముఖి చర్చించారు.ఆస్పత్రి, విద్యార్థులు, రోగులకు సదుపాయాల కల్పన తదితర అంశాలను చర్చించిన మంత్రి మహేందర్ రెడ్డి సమీక్షించారు. ఈఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈనెల 15న జిల్లాకు మంజూరైన వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించ నున్నందున, శుక్రవారం ఉదయం 9:00 గంటలకు ఆలంపల్లి ఎక్కు రోడ్డు నుండి ఎన్టీఆర్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వ



హించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ, ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించాలని ఇందులో మెడికల్ విద్యార్థులు, మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, కళాశాల విద్యార్థులు, మెప్మా సిబ్బంది అందరూ పాల్గొనాలని సూచించారు. అలాగే కళాశాల పరిసర పరిసరాలను, సమావేశం నిర్వహించే ప్రాంతాలను వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా వేదిక ఏర్పాటుతోపాటు ఫర్నిచర్, త్రాగునీరు సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల పరిసర ప్రాంతాల్లో వీధిలైట్లు వీధి దీపాలను అమర్చాలని సూచించారు. కళాశాలకు మిషన్ భగీరథ నీటిని అందించేలా అలాగే నీటి సౌకర్యానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఉండే వసతి గృహాల్లో విద్యుత్తు, బాత్రూంలు, టాయిలెట్స్, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల తాగునీరు అవసరాల కోసం ఆర్ఓ ప్లాంటేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్‌తో పాటు వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మమాలిని, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్, డీఎస్డీవో మల్లేశం, టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలపతిరావు, డిఇ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బంధు అర్హులైన వారికి ఇవ్వాలి



పరిగి, ఆగస్టు 14. మనం న్యూస్ : దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి ఎం వెంకటేష్ టి నరేష్ ఈ రోజు పరిగి మండలం తాసిల్దార్ మేమరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకము అర్హులైన దళితులకు దళిత బంధు పథకం ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులకు కార్యకర్తలకు లీడర్లకు మాత్రమే ఇస్తున్నారని వారు అన్నారు ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి గ్రామ సభలో నిరుపేదలైన అర్హులైన వారినీ ఎంపిక చేసుకునివారికి దళిత బంధు అమలు చేయాలి ఇలా ఏ ఒక్క గ్రామంలో కూడా జరగడం లేదు దళితులు భూమి లేని వారు ఇల్లులేని వాళ్ళు కూడుగుడ్డ లేని వాళ్ళు ఎంతో మంది ఉన్నారు అలాంటి వారిని ఎంపిక చేసి దళిత బందును అమలు చేయాలన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



కొడంగల్, సెప్టెంబర్ 14. మనం న్యూస్; కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండల విద్యావనరుల కేంద్రంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని నాందార్ పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కేశవులు, రామయ్య, రేగడిమైలారం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సారాభాను, బొంరాస్ పేట్ సిపిఎస్ పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న అనురాధలను ఎంఈఓ రాంరెడ్డి సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారికి శాలువా పూలదండలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, శ్రీహరి రెడ్డి, విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, గౌరారం గోపాల్, బాకారం చంద్రశేఖర్, అనిల్ కుమార్, అనిత ఠాకూర్,శ్రీప్రియ, లక్ష్మీ, శశిధర్, అలీముద్దీన్, అంజురాథోడ్ పాల్గొన్నారు.

# నేటి టెట్ పరీక్ష ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

వికారాబాద్, సెప్టెంబర్ 14. మనం ప్రతినిధి : ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షకు నియమించబడిన డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ అధికారులతో పరీక్షల ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. వికారాబాద్ జిల్లాలో ఈ నెల 15 న నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఏలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవద్దని, ఇందుకుగాను విధులకు నియమించబడిన ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతతో పని చేయాల్సిందిగా కోరారు. డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్లు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రానికి వెళ్లి అక్కడ ఏర్పాట్లను పరిశీలించు కోవాలన్నారు. ముఖ్యంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్ తదితర ప్రాథమిక సౌకర్యాలను ఆదేశించారు. పరీక్ష నిర్వహించనున్న ఈ నెల 15 న నిర్దేశించిన సమయానికి ముందే అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్లు అందరూ విధులకు రిపోర్ట్ చేయాలని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురాకూడదని, వారికి సంబంధించిన సామాన్లను భద్రపరచుకునేందుకు పరీక్ష కేంద్రం ముందు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రూట్ అధికారులు వారి రూట్లకు సంబంధించి వారికి కేటాయించబడిన పరీక్ష కేంద్రాలు వారికి ఇవ్వవలసిన పరీక్ష సామాగ్రి తదితరాలన్ని ముందే అంచనా వేసుకొని ఒక ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష సందర్భంగా పరీక్షలను నిర్వహిస్తున్న విద్యాసంస్థలకు ఈనెల 15వ తేదీన సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు క



లెక్టర్ వెల్లడించారు. పరీక్ష నిర్వహించే రోజు ఆయా విద్యా సంస్థల సిబ్బంది తప్ప ఇతరులు ఎవరు పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన సూచనలనుతూ. చాతప్పకుండా పాటించాలని, అన్ని విషయాల పట్ల రూట్ అధికారులు, డిపార్ట్మెంటల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షకు జిల్లాలో 25 కేంద్రాలు ఏర్పాతటు చేయగా, పేపర్ -1 కు 5765 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, మధ్యాహ్నం నిర్వహించనున్న పేపర్ 2 - పరీక్షకు 3846 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. మొత్తం 9611 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు.

# నాణ్యమైన మందులను అందించాలి

- హయాత్ కేర్ ఫార్మసీ ఆదర్శంగా నిలవాలి
- మెడికల్ షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు, సెప్టెంబర్ 14. మనం న్యూస్ : రోగులకు, బాధితులకు వారి అవసరాల కోసం ఉచితంగా మందులు డెలివరీ చేసే ఆలోచన హయాత్ కేర్ ఫార్మసీ నిర్వాహకులకు రావడం అభినందనీయమని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేరొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని ఇందిరా చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హయాత్ కేర్ ఫార్మసీ మెడికల్ షాపును ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హయాత్ కేర్ ఫార్మసీ మెడికల్ షాపు ద్వారా వినియోగదారులకు, రోగులకు, బాధితులకు నాణ్యమైన మందులను అందించాలన్నారు. రోగుల కోసం షాపు నిర్వహకులు హోం డెలివరీ సేవలను అందించడం అభినందనీయమన్నారు. తాండూరులో కేర్ ఫార్మసీ సేవలు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా షాపు నిర్వహకులు రహమతుల్లా మాట్లా



డుతూ కేర్ ఫార్మసీ నుంచి వినియోగదారులకు హోం డెలివరీతో పాటు తగ్గింపు ధరలు, ఇతర సదుపాయాల సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ (నయూం), కాంగ్రెస్ నాయకురాలు కల్వ సుజాత, ఎంఐఎం అధ్యక్షులు హాది, మైనార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి పేదలకు వరం

ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



కోటపల్లి, సెప్టెంబర్ 14. (మనం న్యూస్) : కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ప్రేమించి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం తాండూర్ ఎమ్మెల్యే నివాసంలో కోటపల్లి మండలానికి సంబంధించిన 11 చెక్కులను లబ్ధిదారులకు కోటపల్లి మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. చిన్న ఫోటోస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే బాధపడే రోజులు పోయి ఆడపిల్ల ఇబ్బంది కాదు ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అని ప్రతి ఆడబిడ్డ గర్వపడేలా వివాహ సమయంలో కల్యాణలక్ష్మి పథకంతో 1 లక్ష 1116 రూపాయలను అందించి ఆడపిల్లల కుటుంబాల్లో వెలుగులు నింపిన మహానాయకుడు కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పతంగిపండు, ఉప్పరి మహేందర్, ఎంపిటిసి మహేష్ గౌడ్, యువ నాయకుడు దినేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇంటెలిజెన్స్ అప్రమత్తంగా వ్యవహరించాలి

సూర్యాపేట, సెప్టెంబర్ 14, మనం ప్రతినిధి: త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా ఇంటల్‌జేన్సీ కమిటీ జవాబుదారీతనంగా పని చేయాలని ఎన్నికల కమిటీ జిల్లా అధికారి కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో విడియో కన్సిరేన్స్ హాలులో జరిగిన నిఘా విభాగం కమిటీ సమావేశంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎన్నికల్లో మ ధ్యం, మందు, నగదు విలువైన వస్తువుల పంపిణిని అడ్డుకుని నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా నగదు లావాదేవిలపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. అసాధారణ లావాదేవిలపై నిఘా పెట్టాలని, బ్యాంక్‌ల్లో రూ. 10 లక్షలకు పైగా జరిగే లావాదేవిలను ఐటి శాఖకు ప్రతిరోజు అందజేయాలని, ఒక ఖాతనుండి ఎక్కువ మొత్తంలో లావాదేవిలు జరిగితే ఐడిఎం బాపూజీని ఆదేశిస్తు వివరాలను అందించాలని తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న తరలిస్తున్న నగదును పసిగట్టేందుకు అన్ని చెక్ పోస్టుల్లో నిఘా ఉంచాలని, బస్టాండ్, ఇతర ప్రాంతాలలో తనిఖీలు చేపట్టాలని, గత సంవత్సరం మధ్యం విక్రయాల సేకరణను చేపట్టి నివేదికను అందించాలని పేర్కోన్నారు. జిల్లాలోని వ్యాపారుస్తులు నిలువ చేసుకునే గృహోపరికరాల గోదాంలపై నిఘాను పెంచి స్టాక్ అందించాలని ఆధాయ పన్ను శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో జిఎస్టీ బృంధాలు విస్పృతంగా తనిఖీ చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ దినేష్‌కూమార్, ఎఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీలు నాగభూషణం, రవి, ప్రకాశ్, ఐటి అధికారి ప్రకాశ్‌శర్మ, ఎల్‌డిఎం బాపూజీ, సీటిఓ యాదగిరి, నోడల్ అధికారులు తదితరులు పాల్గోన్నారు.



## తొలి పోరాటం రైతాంగ సాయుధ పోరాటమే

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు యల్లావుల రాములు



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: దేశంలో నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా జరిగిన తొలి సాయుధ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. గురువారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా పోరాట యోధులకు, అమరవీరుల స్తూపం పై పూలమాలలు వేసి నివాళుల్పించి కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నైజాం, దొరల దురాగతాలను ఎదురొడ్డి పోరాడింది కమ్యూనిస్టులేనన్నారు. కమ్యూనిస్టులు అనాడే సమసమాజ స్థాపన కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా స్వాధీనం చేసుకున్న భూములను పేదలకు పంపిణీ చేయడం, అన్యాయాలకు అక్రమాలకు గురవుతున్న గ్రామప్రజలను విముక్తుల్ని చేయడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో స్పూర్తినింపిన రైతాంగ సాయుధ పోరాటం మన ప్రాంతంలో జరగడం ప్రజలు మద్దతు కమ్యూనిస్టులకు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. అమరుల స్పూర్తితో దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న నియంతృత్వ పాలనలకు వ్యతిరేఖిస్తూ ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుసంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, నాయకులు కొప్పొజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, గుండా రమేష్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, సోమగాని కృష్ణ, పశ్య వెంకట్‌రెడ్డి, చెన్నగాని సైదులు, జక్కుల రమేష్, గుండెబోయిన వెంకన్న, మామిడి నర్సయ్య, చింతకుంట్ల విజయ, చైతన్య, మోహన్ రావులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

- ఎమార్పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ ఆంజనేయులు



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: ఈనెల 18-22వరకు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ అన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడుతూ. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజుల లోనే మాదిగ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ పెట్టి ఆమోదిస్తామని అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు దాటిన నేటికి అమలు చేయలేదన్నారు. ఇప్పటికైన 18న జరగనున్న సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆమోదం తెలుపుతూ తీర్మాణం కాపీను పార్లమెంట్‌కు అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు మాదాసు గోపి, అమరవరపు సంజయ్, రాకేష్, అన్వేష్, సాయిచరణ్, వంశీ, అరుణ్, సతీష్, అశోక్, నవీన్, ఆకాష్, రాజేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్డీఆర్ జన్మదిన వేడుకలు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఘనంగా భారీ కేక్ కట్ చేసి బాణసంచాలు కాల్చి శుభకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో శెనగాని రాంబాబుగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్తి కేశవులు, భూక్య శివనాయక్, భూక్య శ్రీను, కత్తి రవీందర్, ఒగ్గు రవి, నజీర్, భూక్య కోటియా, కేషగాని లక్ష్మణ్‌బాబు, భూక్య రవీందర్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం దోచుకుంటుంది



తిరుమలగిరి, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటుందని బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ అంటేనే ముక్క సుక్క రుక్క పాలసీ అని విమర్శించారు. కేసీఆర్ పాలనను పారదోలడానికి బూత్‌లెవల్ ప్రతి కార్యకర్త బార్డర్‌లో ఉన్న సైనికులు లాగా పని చేయాలని చెప్పారు. అప్పుడే రాష్ట అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎన్నికల ఛైర్మన్ ఈటల రాజేందర్ నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో ప్రతి ఇంటి ఇంటికి తెలియజేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి అవినీతికి గోల్డ్ మెడల్ ఇవ్వవచ్చని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలలో ఎటు జెడ్ వరకు అన్ని స్కాం లేనని చెప్పారు. కేసీఆర్ కాంగ్రెస్ ఒక్కటేనని చెప్పారు. కేసీఆర్‌కు ఓవైసీకి రాష్ట్రంలో దోస్తికి ఉందన్నారు. బీజేపీ కేసీఆర్ కలిసే ప్రసక్తి లేదని తెలిపారు. దేశంలో జరిగిన జి 20సభలో మోడి పాలనలో భారతదేశాన్ని ప్రపంచ దేశాల స్థాయిలో నిలబెట్టడాని అన్ని దేశాల ప్రజలు మోడి. మోడి అని పేరును ఉచ్చరించారని చెప్పారు.

**బీజేపీని గెలిపిస్తే అరాచకం అంతమవుతుంది... ఈటేల రాజేందర్**

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అరాచక పాలన అంతం అవుతుందని బీజేపీ ఎన్నికల ఛైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని మరిచారని చెప్పారు. మహిళా సంఘాలకు మూడు నెలలకు ఒకసారి చెల్లించే పావుల వడ్డి 4వేల కోట్ల రూపాయాలు నాలుగున్నర సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే పది లక్షల వరకు మహిళలకు వడ్డి లేని రుణం అందిస్తుందని చెప్పారు. అలాగే రెండు రకాల బీమా ప్రభుత్వ ఖర్చులతో మహిళలకు చెల్లిస్తుందని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ నియోజకవర్గం ఇంఛార్జి కపిల్‌వాయి దిలీప్‌కుమార్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సుష్మిత, బీజేపీ రాష్ట ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా, పేరాల పూలమ్మ, పాల్వాయి రజిని, వై. దీనదయాల్, ఎం. యాదగిరి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మళ్ళీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ది చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్టంలో అధికారం బీఆర్ఎస్ పార్టీదే నని ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని నాయకులు, కార్యకర్తలు సైనికులా పనిచేయాలని ప్రతికార్యకర్త 100ఓట్లను చాలెంజ్‌గా తీసుకుని ప్రతిఓటు బీఆర్ఎస్ కారు గుర్తుకు పడేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఒరుగంటి నాగేశ్వర్‌రావు, యరగాని గుర్వయ్య, గుండా ఫణికుమారి, ముఖ్యనాయకులు సోమగాని ప్రదీప్, బెల్లంకొండ అమర్, పండ్ల హుస్సేన్, మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులను రెగ్యులర్ చేయాలి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాలు దిగిపోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. 34రోజులుగా జీపీ కార్మికులు సమ్మెలో భాగంగా గ్రామీణ అభివృద్ది శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమ్మె విరమించండి మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో వారి మాట గౌరవించి సమ్మెను తాత్కాలికంగా సమ్మెను విరమింప జేయడం జరిగింది. 15రోజుల్లో మీ సమస్య చెప్పిన ప్రభుత్వం నేటికి నెల రోజులైనా వారి యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించలేదని సమస్యలు పరిష్కారించపోవడంతో జీపీ కార్మికులు సమ్మెకు సిద్దంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్, జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు షేక్. అస్నానిమా, వెంకట్‌రెడ్డి, రత్నం, చంటి, రామకృష్ణ, నాగరాజు, సురబి వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ, సరిత, శ్రావణి, మరియమ్మ, సైదులు, పున్నయ్య, రంగారెడ్డి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కట్ల నాగమ్మ మృతికి సంతాపం తెలిపిన మంత్రి జగదీష్‌రెడ్డి



పెన్‌పహాడ్, సెప్టెంబర్14(మనం న్యూస్)ః మండల పరిధిలోని అనంతారం గ్రామ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కట్ల నాగార్జున భార్య కట్ల నాగమణి ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా గురువారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాడ సానుభూతి తెలిపారు. నాగమణి కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లవేళలా ఉండగా ఉంటుందని తెలిపారు. ఆనంతరం ఆదే గ్రామానినికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మామిడి గోపయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్, ఎంపీటీసీ మామిడి రేవతిపరందములు, సింగిల్ విండో ఛైర్మన్ నాతల జనకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దంతాల వెంకన్న, పొదిల నాగర్జున, బిట్టు నాగేశ్వర్‌రావు, ధనియాకుల సత్యానారాయణ, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నెమ్మది నగేష్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, షేక మస్తాన్, ప్రణయ్, నాగర్జున, నరేష్, జగన్, లింగయ్య, గోపి, వీరయ్య, నర్సయ్య, రాజు, అరవింద్, శ్రీను,సైదులు, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): అంగన్‌వాడీల సమస్య లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలని అంగన్‌వాడీల టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ బొల్లిశెట్టి బాస్కరమ్మ అన్నారు. గురు వారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన దీక్ష నాలుగో రోజు చేరుకోవడంతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించి నెలకు రూ. 26వేలు జీతం ఇచ్చి ఉద్యో గలని పర్మినెంట్ చేయాలని డి మాండ్ చేశారు. రాష్ట ప్రభుత్వం అంగన్‌వాడీ లకు కనీస వే తనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేపిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జయమ్మ, వసంత, మంజుల, నిర్మల, షేక్ జానీబేగం, లక్ష్మి, సుజాత, విజయ, మంగమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. గురువారం హరితహారంలో భాగంగా 45వ వార్డులో ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వం ఇస్తున్న ఆరు మొక్కలను ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద నాటుకుని రక్షించుకోవాలని పేర్కోన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో మరోసారి శాసన సభ్యులుగా మంత్రి జగదీష్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో కూడా ఈ పురోగతి సాగాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్‌సలీం, వెంపటి రాములు, సత్యనారాయణ, సతీష్, చంద్రశేఖర్, సాలయ్య, బిక్షం, సందీప్ తదితరులు పాల్గోన్నారు.

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



సూర్యాపేట, సెప్టెంబర్ 14, మనం ప్రతినిధి: రాబోయే వినాయక చవితి వేడుకలలో మట్టి గణపతులను పూజించాలని, తద్వారా పర్యారణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మట్టి విగ్రహాల కలిగే ప్రయోజనాల అవగాహన కల్పించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాటాడుతూ. ప్రకృతి హితమే పండగల పరమార్థం అన్నారు. భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకేఅధిక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉందన్నారు. నేల నీరు చెట్టు పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతోందని, ఈ సంస్కృతిలో భాగంగానే మట్టి విగ్రహాలను పూజించాలని, పర్యావరణహిత గణపతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, మన భక్తి మరోకరికి ఇబ్బంది కాకుడదని హితవు పలికారు. యువత ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకుని ఇబ్బందికలుగించని మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీ నాగభూషణం, తదితరులు పాల్గోన్నారు.

## వడ్ల లోడు లారీ బోల్తా



తిరుమలగిరి, సెప్టెంబర్ 14, మనం న్యూస్: పట్టణంలోని జనగాం, సూర్యాపేట రహదారి సమీపంలో అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద గురువారం ఉదయం వడ్ల లోడుతో వస్తున్న లారీ అధుపుతప్పి బోల్తా పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బచ్చన్న పేట నుండి నకిరేకల్‌కు వడ్లలోడుతో వెళుతున్న ఎపీ 27 టిఎక్స్ 4991 నెంబర్‌గల లారీ డ్రైవర్ ఎండి హుస్మానోద్దిన్ అతివేగంగా నడుపుతూ తిరుమలగిరి అంబేద్కర్‌నగర్‌వద్దకు రాగానే అదుపు తప్పి డివైడర్‌ను డీ కొడ్డటంతో బోల్తాపడింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని పేర్కోన్నారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కనులపండువగా కనకదుర్గమ్మ జాతర

- ముగిసిన ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్: పట్టణంలో ప్రతి శావణమాసంలో నిర్వహించే అతిపెద్ద ముత్యాలమ్మ జాతర పండుగ ఉత్సవాలు గురువారంతో ముగిసాయి. పట్టణంలోని 10వ వార్డులో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో అమ్మవారిని పట్టువస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని భక్తులు తెలవారు జామునుంచే పెద్ద ఎత్తున హజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రాంగణంలో దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అభివృద్ది కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం భక్తులు ప్రభబండ్లు కట్టి అమ్మవారి దేవాలయం చుట్టు ప్రదర్శనలు చేశారు. దీనితో మూడురోజుల పాటు నిర్వహించిన ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాధ్‌రెడ్డి, కౌన్సిలర్స్ గుండా ఫణికుమారి, చిలకబత్తిని సౌజన్య, వేముల వరలక్ష్మి, బొల్లెద్దు ధనమ్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కెవివి ప్రసాద్, బాచిమంచి కొండయ్య, గిరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు నరగిరినాధుని రంగాచార్యులు, నర్సింహచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు పెద్దపీట వేసిన కెసిఆర్ ప్రభుత్వం

- కుట్టు మిషన్ల పంపిణీలో ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 14 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని మైనారిలకు సోదరీమణులకు మానకొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి కుట్టు మిషన్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సుడా చైర్మన్ జి.వి రామకృష్ణా రావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేసిందని, దీనిలో భాగంగానే మైనార్టీలకు షాదీ ముబారక్, రంజాన్ కానుక, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, మైనార్టీ విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువు కోవడానికి ఎడ్యుకేషన్ లోన్లు, మైనార్టీ కమ్యూనిటీ హాల్స్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలతోమైనార్టీల అభివృద్ధి కొరకు, మైనార్టీల ఆత్మగౌరవంతో ఉన్న తంగా ఉండాలనే ఉద్దేశంతో మైనార్టీల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించారని, మైనార్టీ వర్గాలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా విస్మరించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జి.వి రామకృష్ణారావు,రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీటీసీలు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సల్ల రవీందర్, జక్కని రవీందర్, పాశం అశోక్ రెడ్డి లతో పాటు పలువురు జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మైనార్టీ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొ న్నారు.



# క్రీడోత్సవాల ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న మంత్రి వేముల

- క్రీడోత్సవాల ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న మంత్రి వేముల

భీంగల్ సెప్టెంబర్ 14, (మనం న్యూస్): బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో అంతర పాఠశాల క్రీడోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆయా పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన పరేడ్ ను తిలకించి, వారి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులను సన్మానించారు.మంత్రి వేముల మాట్లాడుతూవిద్యార్థుల పరేడ్, గౌరవ వందనం ఇక్కడ ఉన్న వారిని మంత్ర ముగ్ధులను చేసిందని అన్నారు. తాను నిజామాబాద్‌లో జెండా పండుగకు పోలీస్ గౌరవ వంద నం స్వీకరించిన దాని కంటే ఇవాళ వి ద్యార్థుల గౌరవ వందనంతో రెట్టింపు సంతోషం కలిగిందన్నారు. ఉమ్మడి బాల్కొండ పాఠశాలల క్రీడా ప్రారంభో త్సవ వేడుకకు హాజరు అవ్వడం తా ను 10వ తరగతి చదివినప్పటి రోజు లు గుర్తు చేస్తున్నాయన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు మంత్రి ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థిని, విద్యార్థులకు తన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.



# కిషన్ రెడ్డి అరెస్టుకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



బోధన్, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తలపెట్టిన 24 గంటల ఉపవాస దీక్షను భగ్నం చేసినందుకు నిరసనగా బిజెపి నాయకులు గురువారం బోధన్ నియోజక వర్గ వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు .ఉద్యోగాలు భర్తీ చేసే విషయంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందంటు, ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఉపవాస దీక్షకు దిగిన కిషన్ రెడ్డి దీక్షను పోలీసులు భగ్నం చేసి అరెస్ట్ చేయడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. నియోజవర్గంలోని బోధన్ పట్టణం, బోధన్ రూరల్,ఎడపల్లి, నవీపేట్, రెంజల్, మండల కేంద్రాలలో బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బోధన్ పట్టణ అధ్యక్షుడు కొలిపా బాల్ రాజ్,మనోహర్ నవీపేట్ మండల అధ్యక్షుడు సరిన్, బీజేపీ సీనియర్ నాయకులు ,వివిధ మోర్చాలా అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు పోలీస్ పర్మిషన్ తప్పనిసరి

వాజేడు, సెప్టెంబర్ 14, మనం న్యూస్: ములుగు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, ఆదేశాలనుసారం రాబోవు వినాయక చవితి పండగ ఉత్సవాలను జరుపుకునే వారు స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతులు కచ్చితంగా పొంది ఉండాలని వాజేడు మండల స్థానిక ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వినాయక విగ్రహాలు మండపాలలో పెట్టి ఉత్సవాలు జరపాలనుకునేవారు 5 అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి ఆ కమిటీ సభ్యుల వివరాలను క్రింద తెలిపిన (హెచ్‌టిటిపిఎస్: //పోలీస్‌ఈపోర్టల్. టిఎస్‌పోలీస్. జిఓవి. ఇన్/ఇండెక్స్. హెచ్‌టిఎం) లింకు ద్వారా సభ్యుల వివరాలు ఆన్లైన్లో పొందపరచి సదరు పోలీస్ స్టేషన్ కు వచ్చి అనుమతి పొందవలసి ఉంటుందని తెలియజేశారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకొనబడుతుందని హెచ్చరించారు. ఉత్సవాలు జరపాలనుకునేవారు పోలీసువారి నియమాలను విధిగా పాటించాలని తెలిపారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకొనవలెను. రాత్రి సమయాలలో పందిళ్ళు, మండపాలలో డబ్బులు, బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదు. గణేష్ నిమజ్జనానికి చిన్నపిల్లలను తీసుకెళ్లరాదు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుంది. పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ నిబంధనలను పొందపరిచామని తెలిపారు. పూర్తి బాధ్యత కమిటీ సభ్యులే తీసుకొని పర్యవేక్షిస్తూ అవసరమైనచో పోలీస్ వారి సహాయము అర్థించవచ్చని తెలిపారు.



# అంగన్‌వాడీల నాలుగో రోజు సమ్మెకు బీఎస్పీ మద్దతు



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు భీమదేవరపల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు వారికి మద్దతుగా, బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు బస్సమల్ల రాజు ఆధ్వర్యంలో గురువారం నాలుగో రోజు సమ్మెలో బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జ్ ఎనగందుల శంకర్, సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పులి నీరజ, హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నడిగోటి నరేష్ హాజరై వారి సమస్యలు డిమాండ్లు తెలుసుకొని వారికి మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు. గత 48 సంవత్సరాల నుండి అంగన్వాడి సెంటర్ల లలో పని చేస్తున్న టీచర్లను, ఆయాలను గత ప్రభుత్వాలు కాంగ్రెస్, తెలుగుదేశం, పార్టీలు మోసం చేసినట్టే, నేటి బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించకుండా మోసం చేస్తుంది, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో ధర్నాలు చేసే అవసరమే ఉండదు అని చెప్పి ధర్నా చౌక్ లను ఎత్తివేసినారు, నీళ్లు, నిధులు, నియామకాలు మన ప్రాంత స్థానికులకే వస్తాయనే నినాదంతో అధికారం చేజిక్కించుకొని నేడు ఆ నినాదాన్ని తుంగలోతొక్కి అంగన్వాడీ టీచర్, హెల్పర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సెక్రటరీలు, పారిశుద్ధ కార్మికులతో అదనపు బాధ్యతలు అప్పగిస్తూ వెట్టి చాకిరి చేపిస్తూ ఉద్యోగ హక్కులు, భద్రతలు కల్పించకుండా అన్యాయానికి గురి చేస్తున్నారు వెంటనే వారి వారి డిమాండ్లను పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## కారును ఢీ కొట్టిన బొలెరో వాహనం

- ఒకరు మృతి

తాడ్వాయి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : ములుగు జిల్లా తాడ్వాయి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు ను బొలెరో వాహనం ఢీ కొట్టడంతో రాంకుమార్ అనే వ్యక్తి అక్కడికక్కడే మతి చెందాడు, ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని ములుగు ఆసుపత్రికి తరలించారు. మతుడు ఖమ్మం నివాసి, హైద్రాబాద్ నుండి ఏటూరునాగారం వస్తుండగా తాడ్వాయి సమీపంలో ప్రమాదం చోటు చేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలి



వీణవంక, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు ,పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని, వారు వ్యక్తం చేసిన అభ్యంతరాలను పరిష్కరించాలని, పదోన్నతులు వద్దనుకునేవారి నుండి అంగీకారం తీసుకొని తరువాత వారికి పదోన్నతులు కల్పించాలని అన్నారు. మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, రాష్ట్రప్రభుత్వం వెంటనే పేరివిజన్ కమీషన్ వేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలు సత్యనారాయణ, రవికిరణ్, పోలాడి సత్యనారాయణరావు, ఓదెల శివకుమార్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- గ్రామీణాభి వృద్ధి అధికారి బి.శేషాద్రి



మంచిర్యాల, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): మంచిర్యాల జిల్లాలో ఈ నెల 20,25,29 తేదీల్లో జిలా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి బి.శేషాద్రి తెలిపారు. దివ్యాంగ ధృవీకరణ పత్రం పొడడానికి అర్హులైన వారు మీసేవ-కేంద్రం ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న వారు నిర్ణీత తేదీలలో శిబిరానికి హాజరు కావాలని, ధృవీకరణ పత్రం కాలపరిమితి ముగిసి పునరుద్ధరణతో పాటు నూతన ధృవీకరణ పత్రం కోసం అభ్యర్థులు హారుకావాలని కోరారు. ఈ నెల 20 నాడు శారీరక వికలాంగులు, అర్తో 50మందికి, అదేవిధంగా 25న కంటి చూపు 30 మందికి, 29న మూగ చెవుడు 50 మందికి, మానసిక వికలాంగులు 50 మంది అభ్యర్థులు సకాలంలో శిబిరాలకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వసంత్ వ్యాలీలో ఘనంగా హిందీ దివస్



కరీంనగర్, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): నగరంలోని వసంత్ వ్యాలీ పాఠశాలలో గురువారం ఘనంగా జాతీయ హిందీ దివస్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏ, స్వరూప బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మన జాతీయ భాష హిందీని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని జాతీయత నిలబెట్టేది హిందీ అని హిందీ వల్ల అనుబంధాలు పెంచుతాయని, హిందీ నేర్చుకోవడం వలన దేశంలో ఎక్కడికైనా వెళ్లి మాట్లాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

- ఎస్ఐ రవికుమార్



నస్పూర్ ,సెప్టెంబర్ 14, (మనం న్యూస్): ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాల్ని జరుపుకోవాలని సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. గురువారం నస్పూర్ పోలీస్ స్టేషన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటి సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాల్ని జరుపుకోవాలని, వినాయక విగ్రహాలు పెట్టదలచిన వారు ఆన్లైన్లో తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా తప్పనిసరిగా అప్లై చేసుకోని ఎలక్ట్రిసిటీ, మైక్ పర్మిషన్, మండపం దగ్గర భద్రత చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండపం వద్ద 24 గంటలు, ఎల్లవేళలా ఇద్దరుమండప నిర్వాహకులు ఉండాలని పలు సూచనలు చేశారు. నిమజ్జనం రోజు డీజే పెట్టొద్దని, మండపం వద్ద రాత్రి వేళలో మద్యం, పేకాట లాంటి అసాంఘిక చర్యలు చేస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసరమైతే 100 కి ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వినయక మండపాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యోగానందచార్యులు

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్‌లో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు కలిసి పుష్పగుచ్ఛ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల్లో దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.

## రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ

- కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్



భీంగల్, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్‌తెలిపారు. భీంగల్ మండలం జాగిర్యాల్, సుదర్శన్ తాండా, సంతోష్ నగర్ తాండలలో పల్లె పల్లెకు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో బాగంగా కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టికి అండగా ఉండి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని వారు చేస్తున్న మాఫీ వడ్డీకి కూడా సరిపోవడం లేదన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,15000 రైతు పెట్టుబడి సాయం,భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12వేలు, ప్రభుత్వం వచ్చిన తొలి యాడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని తెలిపారు.ఈసారి కాంగ్రెస్ పార్టికి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ చూపిన పోస్ట్ మాస్టర్‌కు సన్మానం



భీంగల్, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): తెలంగాణ సర్కిల్‌లో తపాలా శాఖ ద్వారా ఖాతాల ఓపెనింగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారత దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎస్కె. అప్సర్ ను శాలువా తో సన్మానించారు. భీంగల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ తపాలా శాఖ ద్వారా తెలంగాణ సర్కిల్ లో నుండి దేశంలోనే ఎక్కువ మొత్తం లో పొదుపు ఖాతాలను ఓపెన్ చేయించారు. ఈ మేరకు గురువారం భీంగల్ పోస్టల్ కార్యాలయంలో అప్సర్ ను సన్మానం చేశారు. పూల మాల, శాలువా తో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీపీఎమ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణ లో భాగంగా పోస్టల్ డెలివరీ, నగదు బదిలీ, కొత్త ఖాతాల ఓపెనింగ్, ఇన్సూరెన్స్‌తో పాటు తపాలా శాఖ ద్వారా అందజేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎమ్

## ఇడి నోటీసు కాదిది.. మోడీ నోటీసు

- ఇడి వ్యవహారం టివి సీరియల్ లాగా సాగుతోంది
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 14(మనం న్యూస్): ఇడి నోటీసుల వ్యవహారం విషయంలో కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియాతో ఆమె మాట్లాడుతూ తనకు పంపినవి ఇడి నోటీసులు కావని, అవి మోడీ నోటీసులని పేర్కొన్నారు. ఎన్నికల సమీపిస్తోన్న నేపథ్యంలో ఇలాంటి బెదిరింపులు సర్వసాధారణమని, నోటీసుల విషయంలో తమ లీగల్ టీమ్ సలహా మేరకు ముందుకు వెళ్తామన్నారు. ఇడి వ్యవహారం ఒక టివి సీరియల్ లాగా సాగుతోందని కవిత వ్యాఖ్యానించారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా తాను భయపడేది లేదని, వారు పంపిన నోటీసులకు సరైన సమాధానాలిస్తామన్నారు.

# గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, సెప్టెంబర్ 14, (మనం ప్రతినిధి): గణేష్ ఉత్సవాలు నిమజ్జనం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక తో చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాలు నిమజ్జనం కార్యక్రమాలపై ఎస్పీ చంద్రశేఖర్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ ఉత్సవాల నిర్వహణ కోసం విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీస్ విద్యుత్ శాఖల ముందస్తు అనుమతులు పొందాలన్నారు. నవరాత్రులు కొనసాగే ఉత్సవాలలో ఎటువంటి అవాంతరాలు వాటిల్లకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత వహించాలని వాలంటీర్లను నియమించుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు కాలువలు వద్ద పరిరక్షణకు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు. చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను ముందస్తుగా తొలగింప చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనంలో గజ ఈతగాళ్లను మాత్రమే నియమించాలని మత్స్య శాఖ అధికారిణిని ఆదేశించారు. పోలీస్ శాఖ క్రేన్‌తోనే విగ్రహాలను నిమజ్జనం చేయించాలన్నారు. కేసముద్రం, దంతాలపల్లి మండలాలపై దృష్టి పెట్టాలని డి.పి.ఓ.ను ఆదేశించారు.నెల్లికుదురు, కేసముద్రం,గూడూరు మండలాలలో తప్పకుండా క్రేన్ ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వైద్య శాఖ అధికారులు శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

**జాతీయ సమైక్యత దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి...**



జాతీయ సమైక్యత దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ సమైక్యత దినోత్సవ ఏర్పాట్లపై ఎస్పీ చంద్రశేఖర్ తో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ నెల 17 వ తేదీన జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఐ.డి.ఓ.సి.లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొంటారని తెలిపారు. ఉదయం 9 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటున్నందున పోలీస్ శాఖ గౌరవ వందనం ఇస్తారని, సి.పి.ఓ. స్పీచ్ ఏర్పాట్లు చేయాలని, విద్యా శాఖ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరా కు, ఉద్యాన శాఖ అధికారి అలంకరణకు, విద్యుత్ దీపాలు అలంకరణ, స్టేజి ఏర్పాట్లు ఆర్.అండ్.బి అధికారులు చూడాలన్నారు.అనంతరం అల్పాహారం కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జడ్పి సి.ఈ.ఓ. రమాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**మాను కోటను సుందరంగా తీర్చిదిద్దుతాం: కలెక్టర్ శశాంక**



మానుకోటను సుందరంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపల్ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు స్థానిక శాసనసభ్యులు బాణోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ సందర్శించి పనులను పర్యవేక్షించారు. తొలుత మహబూబాబాద్ పట్టణం లోని నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక రహదారి విస్తరణ పనులు పరిశీలిస్తూ ప్రజాప్రతినిధులు, వర్తకులు సహకరించాలని కోరారు. వివేకానంద విగ్రహం నుండి ఈదుల పూస పల్లి వెళ్లే రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదనంతరం ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి పనులు పరిశీలిస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. చేపట్టే పనులు ఉపయోగకరంగా ఉండాలన్నారు. ఐడిఓసి వద్ద కురవి రోడ్డులో నిర్మిస్తున్న నూకల రామచంద్రారెడ్డి విగ్రహ స్థాపన పరిశీలించారు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారుకలెక్టర్ వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ వెంకన్న , 34 వార్డ్ కౌన్సిలర్ గుండా స్వప్న పోతురాజు, మున్సిపల్ డి ఈ ఉపేందర్ జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ కుమార్ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



గూడూరు, సెప్టెంబర్ 14, (మనం న్యూస్) : గూడూరు మండలంలోని కొల్లాపురం, బొద్దుగొండ గ్రామపంచాయతీ పరిధిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలను, అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. కొల్లాపూరం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ గ్రామ అధ్యక్షుడుగా కారం లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడుగా పొడుగు వీరభద్రం, ప్రధాన కార్యదర్శిగా నాగబెల్లి సోమయ్య ఎన్నికయ్యారు. బొద్దుగొండ గ్రామ అధ్యక్షుడుగా బండ కృష్ణ, ఉపాధ్యక్షుడుగా గుగులోత్ ఈర్య, ప్రధాన కార్యదర్శిగా ఆగబోయిన వీరాస్వామి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ ప్రెసిడెంట్ రసూల్, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, బీసీ సెల్ మండల అధ్యక్షుడు యాకయ్య, మండల నాయకులు, గూడూరు వార్డు సభ్యులు రాసమళ్ల యాకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం జాతీయ మహాసభల ప్రతినిధిగా మాలోత్ కిషన్ నాయక్



కురవి, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): గిరిజన సంఘం జాతీయ 4వ మహాసభలకు ప్రతినిధిగా కురవి మండలం బలపాల శివారు లింగ్యా తండా కు చెందిన తెలంగాణ గిరిజన సంఘం (టి జి ఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోత్ కిషన్ నాయక్ ఎంపికయ్యారు. జిల్లాలోని గిరిజనుల, హాస్టల్ విద్యార్థుల సమస్యల పై జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని నిరంతరం పోరాటం చేస్తున్న కిషన్ నాయక్ ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీ తాళాలు పగల గొట్టారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



దంతాలపల్లి, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్‌లను పరుష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తుండగా బీరిశెట్టిగూడెం గ్రామంలో గురువారం అంగన్వాడీ సెంటర్-2 తాళాలు గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారని అంగన్వాడీ టీచర్ దాసరోజు శ్రీమతమ్మ,హెల్పర్ మిడతపల్లి నర్మద, అంగన్వాడీల సంఘము నాయకులు దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ తారచంద్, హెడ్ కానిస్టేబుల్ శివరాత్రి వెంకటయ్య లకు పిర్యాదు చేశారు. తమ అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు ఇవ్వాల్సిన ఫీడింగ్, కోడిగుడ్లు, పాలు, పప్పు నూనె, బియ్యం, వంట గ్యాస్ తదితర వస్తువులు ఉన్నాయని తెలియజేసారు. తాము లేని సమయం చూసి తాళాలు పగల గొట్టిన వ్యక్తుల పై విచారణ జరిపీ చట్టపరమైన చర్య తీసుకోవాలని వారు పిర్యాదులో పేర్కొన్నారు. అంగన్వాడీ సంఘం మండల అధ్యక్షురాలు అనుమాండ్ల రమాదేవి, విజయలక్ష్మి, మంగమ్మ,పంతం వెంకటలక్ష్మి, శిల్ప, పద్మ,పూలమ్మ, సునీత, కవిత, శాంత, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు భారీ షాక్!

- గులాబీ గూటికి తొర్రూరు మండల అధ్యక్షుడు
- మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక



తొర్రూరు, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ తొర్రూరు మండల శాఖ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గులాబీ గూటికి చేరాడు. హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. గురువారం సాయంత్రం రాం రెడ్డికి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్న హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, లక్ష్యాలకు భిన్నంగా పని చేస్తున్నారని, రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఉంటుందని చెబుతూ తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. కష్ట కాలంలో పార్టీని నిలబెడుతూ పని చేస్తున్న నాయకులను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తన వెంట ఉన్న ఇద్దరు ముగ్గురు తొత్తులతో అవమానాల పాలు చేస్తున్నారని, అమె తమ స్వార్థానికి పని చేస్తూ, మిగతా వాళ్ళని బలితీసుకుంటున్నారని విమర్శించారు. ఆమె వ్యవహార శైలి ఆ పార్టీకి తీరని నష్టం చేసే విధంగా ఉందని, అందుకే తాను ఆమె నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ, ఆ పార్టీని వీడుతున్నానని తెలిపారు. బిఆర్ ఎస్ పార్టీ విధి విధానాలు, రాష్ట్రంలో సీఎం కెసిఆర్, పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు ప్రజల అభివృద్ధి, సంక్షేమాలకు చేస్తున్న కృషికి ఆకర్షితుడినై బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సంఘీభావం తెలిపిన పెద్ద వంగర మండల ఉపాధ్యాయ సంఘ నాయకులు




పెద్దవంగర, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): జిల్లా కేంద్రంలో 14 రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పెద్దవంగర మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలపారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి ,చిక్కాల సతీష్, ఎర్ర వెంకన్న, మధుసూదన్ రెడ్డి చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడే ముందు ఉద్యమ కాలంలో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెప్పినటువంటి కెసిఆర్ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 రోజులుగా 22,000 మంది సమగ్ర శిక్ష కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు నిరవధిక దీక్ష చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నదని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ స్కీం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని అన్నారు, కేజీబీవీ పాఠశాల తో పాటు వివిధ విభాగాలలో పనిచేస్తున్న వారిని ఇప్పటివరకు రెగ్యులరైజ్ చేయక ప్రభుత్వం దాటేస్తుందని అన్నారు, కాబట్టి తక్షణమే ఎలక్షన్ నోటిఫికేషన్ ముందే వారిని రెగ్యులర్ చేయాలని అన్నారు, అదేవిధంగా మహిళ ఉద్యోగులకు 180 రోజులపాటు ప్రసూతి కాలంలో సెలవులు ఇవ్వాలని అన్నారు, అదేవిధంగా ఉద్యోగ భద్రత కింద ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తులందరికీ సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు చెందిన ప్రయోజనాలు వీరికి కూడా చెందేలా కేసీఆర్ ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుర్రం శేఖర్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రంగన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# 4వరోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

- సీడీపీవో కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు



మరిపెడ, సెప్టెంబరు 14, (మనం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి రావాలని అంగన్వాడీలు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలో అంగన్వాడీల నిరవధి సమ్మెలో భాగంగా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కార్గిల్ సెంటర్ నుండి మహబూబాబాద్ క్రాస్ రోడ్, సిడిపిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీడీపీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు సృష్టించిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జీవో ఇచెంతవరకు సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి లక్ష్మి ,కోశాధికారి నీల, చిన్నగుడూరు అధ్యక్షురాలు సులోచన, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి వెంకటరత్నం, దంతాలపల్లి అధ్యక్షురాలు రామ, కార్యదర్శి మంగమ్మ, కోశాధికారి మంజుల, నర్సింహులపేట మండల అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి సరిత, కోశాధికారి కవిత, సిఐటియు నాయకులు నందిపాటి వెంకన్న, పుష్ప, ఉమా, రేణుక, రాములమ్మ తదితరులు ఉన్నారు.

# ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా బిజెపి నాయకులు



దంతాలపల్లి, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): మానుకోట జిల్లా ఎస్పీ చంద్రమోహన్ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు ఆధ్వర్యంలో బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, వల్లభు వెంకటేశ్వర్లు, డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మహిళా మోర్చా దంతాలపల్లి మండల అధ్యక్షురాలు సరెడ్డి రాణి రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాల రమేష్ తదితరులు కలిశారు. ఎస్పికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.

## రేషన్ షాపులో 12 రకాల నిత్యవసర సరుకులందించాలి



గార్ల, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): రేషన్ షాపుల్లో 12 రకాల నిత్యావసర సరుకులను ప్రజలకు అందేలా అమలు చేయాలని గార్ల మండల బిఎస్పి పార్టీ అధ్యక్షులు అజ్మీర వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారంనాడు గార్ల మండల కేంద్రంలో వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రేషన్ షాపులలో నెలల వారీగా ప్రజలకు అందుబాటులో ఉండేటట్టుగా 12 రకాల నిత్యవసర సరుకులు అందివ్వాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం జనాల పట్ల అవగాహన లేనివిధంగా ప్రవర్తిస్తుండడం చాలా సిగ్గుచేటన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేటట్టుగా సన్న బియ్యం దానితోపాటు పప్పు గోధుమ చక్కెర లాంటి నిత్యవసర సరుకులు అందించాలన్నారు. రేషన్ డీలర్లకు నెలకు కనీస వేతనం, ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.

## అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి



తొర్రూరు, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సీఐటీయూ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తొర్రూరు, పెద్ద వంగర, మండల అంగన్వాడి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ధర్నాకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదని, వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను 80% పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, అచ్చిరెడ్డి, సుంచు సంతోష్, బిక్షం గౌడ్, రాయిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభల ప్రతినిధిగా భూక్యా హరి నాయక్



గార్ల, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో జరగనున్న నాలుగో జాతీయ మహాసభలకు ప్రతినిధిగా తెలంగాణ గిరిజన సంఘం గార్ల మండల కార్యదర్శి భూక్య హరినాయక్ ఎంపికైనట్లు జాతీయ కమిటీ గురువారం ప్రకటించింది. తమిళనాడు రాష్ట్రంలోని నమ్మక్కల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు జరిగే గిరిజన జాతీయ మహాసభలకు హరినాయక్ ను జాతీయ మహాసభల ప్రతినిధిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హరినాయక్ మాట్లాడుతూ గిరిజన తెగల ఐక్యత, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన పోరాటాలపై ఈ మహాసభలో చర్చిస్తనని ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన తొర్రూరు రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్



తొర్రూరు, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో పేరున్న రియల్టర్, యాదవ సామాజిక వర్గంలో మంచి పట్టున్న నాయకుడు బొమ్మన బోయిన రాజేందర్ బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావుల సమక్షంలో, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, కాకిరాల హరి ప్రసాద్ల ఆధ్వర్యంలో ఆయన గురువారం గులాబీ గూటికి చేరారు. ఆయనకు గులాబీ కండువాను కప్పి మంత్రులు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, తొర్రూరు అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రి ఎర్రబెల్లి కృషి చేశారన్నారు. సీఎం కెసిఆర్ రూ. 25లక్షలు, మంత్రి కెటిఆర్ లు రూ.25 లక్షలు ప్రత్యేకంగా ఇచ్చారన్నారు. అలాగే మున్సిపాలిటీగా, డివిజన్ కేంద్రంగా తొర్రూరు అప్రతిహతంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. రాష్ట్రంలో సీఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడై, ఇప్పటి వరకు తటస్థంగా ఉన్న తాను బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేస్తామని చెప్పారు. అనంతరం మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లిలు రాజేందర్ ను అభినందించారు. రాజేందర్ కు పార్టీలో మంచి గుర్తింపును ఇస్తామన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



చర్ల, సెప్టెంబర్ 14, (మనం న్యూస్): చర్ల తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఎంఎల్‌ఏ పొదెం వీరయ్య గురువారం లబ్దిదారులకు అందచేశారు. మొత్తం 54 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ త్వరితగతిన ఫైలు ప్రాసెసింగ్ చేయాలని, వీలైనంత ఎక్కువమంది లబ్ధిదారులను పథకం ద్వారా లబ్ధి చేకూరే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అమాయక గిరిజనులను సర్టిఫికెట్ల విషయంలో కానీ పథకాల విషయంలో గాని ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు.

## మంత్రి కేటీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన రేగా కాంతారావు



మణుగూరు, సెప్టెంబర్ 14, (మనం న్యూస్) : హైదరాబాద్ ప్రగతిభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల విదేశీ పర్యటన పూర్తిచేసుకుని హైదరాబాద్ వచ్చిన కేటిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించినందుకు కేటీఆర్‌కు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు రుణమాఫీని పరిశీలించిన డీఏవో



కారేపల్లి, సెప్టెంబర్ 14, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేసిన రుణమాఫీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సరిత గురువారం పరిశీలించారు. కారేపల్లి లోని ఎస్బిఐ బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడి రుణమాఫీ కార్యక్రమం సజావుగా జరుగుతుందా లేదా, రైతుల రుణాలు రెన్యువల్ అవుతున్నాయా అనే అంశాలను పరిశీలించారు. రెన్యువల్ అయినా పంట రుణాలను తిరిగి రైతులకు అందజేస్తున్నారా, లేదా అనే విషయాన్ని విచారించారు. రెన్యువల్ అయిన రైతుల పంట రుణాలు నగదును చెల్లించాలని ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని మాదారం పేరుపల్లి గ్రామాలలో పలు రైతుల ఇళ్లకు వెళ్లి రైతు రుణమాఫీ గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రెడ్డి ఉమామహేశ్వర రెడ్డి, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

- తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు
- 23వ డివిజన్‌లో గడప గడపకూ కాంగ్రెస్



ఖమ్మం, సెప్టెంబర్ 14, (మనం న్యూస్) : తెలంగాణలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ఇదే మనందరి లక్ష్యమని ఆ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు నాయ కులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. గడప గడపకూ కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని 23వ డివిజన్ ముస్తఫా నగర్‌లో పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి గురువారం నిర్వహించారు. తెలంగాణలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా మువ్వా పేర్కొన్నారు. ప్రజలు ఆశీస్సులతో రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరు స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మలీదు జగన్, మియా భాయ్, ఇమామ్ భాయ్, దుంపల రవి కుమార్, వాలూరి ఝాన్సీ, మందడపు తిరుమలరావు, బాణాల లక్ష్మణ్, చింతమళ్ళ గురుమూర్తి, శ్రీకళా రెడ్డి, కాంపాటి వెంకన్న, ప్రతిభ, చల్లా రామ కృష్ణ రెడ్డి, చల్లా రామకృష్ణ, తోట ప్రసాద్, హరీష్, స్వరూప, ప్రసాద్, రాము, తిరుపతమ్మ, నరసింహారావు, సుజాత, అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో నోబెల్స్‌కు గ్లోబల్స్‌కు పోటీ

- పనోళ్లు కావాలో, పగోళ్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలి
- ఆర్‌టిసి బిల్లు ఆమోదం పొందడం శుభపరిణామం
- అన్ని రంగాల్లోనూ తెలంగాణ నెంబర్‌వన్
- త్వరలో సీతారామా ప్రాజెక్టు పనులు పూర్తి



ఖమ్మం, సెప్టెంబర్ 14, (మనం బ్యూరో) : రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో నోబెల్స్‌కు, గ్లోబల్స్‌కు మధ్య పోటీ ఉంటుందని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యానించారు. పని చేసే నోబెల్స్ లాంటి బిఆర్ఎస్ కావాలో, గ్లోబల్ ప్రచారం చేసే కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఖమ్మంలోని మంత్రి పువ్వాడ స్వగృహంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. ఆర్టీసిని ప్రభుత్వం లో విలీనం చేసే బిల్లును గవర్నర్ ఆమోదిస్తూ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని, కార్మికులకు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఇది కేసీఆర్ ఇచ్చిన బహుమతి అని, మీ చిరకాల వాంఛ నెరవేర్చారని పేర్కొన్నారు. ఇక నుండి ఆర్టీసీ కార్మికులు కాదు వాళ్ళు ప్రభుత్వ ఉద్యోగులని పేర్కొన్నారు. ఇన్ని రోజులు పెండింగ్ లో పెట్టినప్పటి కి ఇవాళ ఆమోదం తెలపడం ధర్మం గెలుస్తుంది అనడానికి నిదర్శనమని అన్నారు. నాటి పాలకులు ఆర్టీసిని అడ్రస్ లేకుండా చేయాలని కుట్రలు పన్నారని, నేటి తమ ప్రభుత్వం ఆర్టీసీని కార్మికులకు పట్టం కట్టిందని, ప్రభుత్వ ఉద్యోగులను చేసిందని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రాజెక్ట్ ప్రారంభిస్తామని సిఎం చెబుతుంటే ప్రతి పక్షాలు శకుని పాత్ర పోషిస్తున్నాయని విమర్శించారు. ఈ ప్రాజెక్టును ప్రజలు పండగ లా భావిస్తే, వారు దండగ అంటున్నారని పేర్కొన్నారు. పాలమూరు ప్రజల కరువు తీర్చే అతి పెద్ద ప్రాజెక్టు అని, కాళేశ్వరం కంటే పెద్దదని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు అడ్డుకోవడానికి అనేక విధాలుగా ప్రయత్నించారు. ఇప్పుడు మళ్లీ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. కాంగ్రెసోళ్లు పాలమూరు ప్రజలపై పగ సాధిస్తున్నారు. కేసీఆర్‌ను ఇంటి మనిషి అని ప్రజలు భావిస్తున్నారు. మనకు పనోల్లు కావాలా, పగోల్లు కావాలా అని ప్రజలు ఆలోచించాలన్నారు. బిఆర్ఎస్ మరోసారి గెలుస్తుందని, కౌరవుల లాగా వంద అబద్ధాలు ఆడినా మీ పక్కన జన బలం లేదని కాంగ్రెస్‌ను దెప్పిపొడిచారు. లక్ష జనాభాకు 22 ఎంబిబిఎస్ సీట్లతో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఆటో డ్రైవర్ కొడుకు, హమాలీ కూలి కొడుకు ఎంబిబిఎస్ చదవటం సంతోషంగా ఉందన్నారు. ఎల్‌కెజి చదువుకి అధిక ఖర్చవుతోందని, ఎంబిబిఎస్ ఫీజు కేవలం 10 వేలు మాత్రమేనని అన్నారు. ధాన్యం ఉత్పత్తిలో, డాక్టర్ ఉత్పత్తిలో నంబర్‌వన్ తెలంగాణ అన్నారు. ఇంకా ఐటీ ఉత్పత్తిలో, ఫార్మా రంగంలో, విద్య, వైద్యం, పంట, పాడి ఏ రంగం చూసినా తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. 50 ఏళ్లలో కాంగ్రెస్ ఎందుకు ప్రాజెక్టులు కట్టలేదు, ఎందుకు నీళ్ళు ఇవ్వలేదు, కరెంట్ ఇవ్వలేదు. మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఆకలి అయితే నాడు అన్నం పెట్టలేదు కానీ నేడు గోరుముద్దలు తినిపిస్తం అంటున్న కాంగ్రెస్ నాయకులు ఛత్తీస్ గడ్, కర్ణాటక, రాజస్థాన్ లో మాత్రం ఆ పని చేయరు. ఇక్కడ ఎలా చేస్తారని ప్రశ్నించారు. గతంలో ఎరువుల కోసం ప్రజలు తన్నులు తినేవారు. తన్నుల పరిస్థితి కాంగ్రెస్ పార్టీ అయితే బిఆర్ఎస్ హయాంలో టన్నుల (పంట ఉత్పత్తి) సంస్కృతి ఉందన్నారు. సీట్ల కోసం, పదవుల కోసం ఏమి జరగక ముందే ఖమ్మంలో కాంగ్రెస్ కొట్లాడుకుంటోందని, మత కలహాలు సృష్టించి ఎంతకైనా దిగజార్చే పరిస్థితి ఆ పార్టీదని విమర్శించారు. కాంగ్రెస్ హైకమాండ్ ఢిల్లీలో ఉండే, ఇప్పుడు బెంగళూరు అయ్యింది. మాకు హైకమాండ్ ప్రజలేనన్నారు. ఖమ్మం ప్రజల కరుణ కేసీఆర్, బిఆర్ఎస్‌పై ఉండాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు పనులు చివరి దశలో ఉన్నాయని, ఇక్కడి ప్రాంతం సస్య శమ లం కావాలంటే కేసీఆర్‌ను దీవించాలన్నారు. సీతారామ పూర్తి అయితే కరువు అనే పదం ఖమ్మం డిక్షనరీలో ఉండదన్నారు. వచ్చే వానాకాలం నాటికి కృష్ణాలో నీళ్ళు ఉన్నా లేకున్నా గోదావరి జలాలు వస్తాయని అన్నారు. సీఎంకి ఖమ్మం పై ప్రత్యేక ప్రేమ ఉందని, నాడు ఉద్యమ సమయంలో ప్రజలు గుండెకు హత్తుకున్నారని, అందుకే ఖమ్మం కరువు తొలగించాలని సీఎం కోరిక అని హరీష్‌రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, ఎంఎల్‌సి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతా మధు, ఎంఎల్‌ఏలు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- కేంద్రం తాళం వేసి ఉండడపై ఆగ్రహం



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 14, (మనం ప్రతినిధి) : జిల్లాలోని అన్ని మండలాల్లో అంగన్వాడీ కేంద్రాలు నడుస్తుంటే మీ దగ్గర ఎందుకు నడవడం లేదని, ఓపెన్ చేయండని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మహిళా శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. గురువారం కొత్తగూడెం మున్సిపాల్టీ పరిధిలోని పాత కొత్తగూడెంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రానికి తాళం వేసి ఉండటంపై సిడిపిఓ వచ్చేంత వరకు వేచి ఉన్నారు. మండలాల్లో కేంద్రాలు పని చేస్తుంటే మీ దగ్గరే ఎందుకు పనిచేయడం లేదని సిడిపిఓ లెనీనాను ప్రశ్నించారు. కేంద్రాలు ఓపెన్ చేయకుండా జోక్స్ చేస్తున్నారా ? ఎవరు ఓపెన్ చేయడం లేదు? తీయండి ఇపుడే ఓపెన్ చేయండని ఆదేశించారు. చిన్నారులకు, గర్భిణిలకు, బాలింతలకు ఇబ్బంది రాకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్తగూడెం ప్రాజెక్టు పరిధిలో 240 కేంద్రాలుండగా 36 మాత్రమే నడుస్తున్నాయని, మిగిలినవి ఎందుకు నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాళం ఎందుకు తీయలేదని ప్రశ్నించగా తాళాలు లేవని సిడిపిఓ చెప్పిన సమాధానంపై కలెక్టర్ ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. తాళాలు తీయకపోతే మీరేం చేస్తున్నారని, తాళాలు ఎందుకు తీపించలేదని అడిగితే ఏవేవో సమాధానాలు చెప్పన్నారు, పొంతన లేని సమాధానాలు ఎందుకు చెప్తున్నారని తాళాలు తీసుకోవాల్సిన బాధ్యత మీదే కదా అని అన్నారు. కేంద్రాలు ఓపెన్ చేయకపోవడం వల్ల గర్భిణిలు, బాలింతలు, చిన్నారులకు టైం ప్రకారం ఇవ్వాల్సిన పోషకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించి కేంద్రాలను ఓపెన్ చేయని సిడిపిఓలు, సూపర్వైజర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణిలకు, బాలింతలకు, చిన్నారులకు పోషకాహారం అందించుటలో ఎలాంటి ఇబ్బంది రాకుండా నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టంగా చెప్తుంటే ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు ద్వారా సేవలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా పకడ్బందిగా నిర్వహించాలని నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైతే అంగన్వాడీ కేంద్రాలు ఓపెన్ చేయరో ఆ ప్రాజెక్టుల సిడిపిఓలకు, సూపర్వైజర్లుకు వేతనాలు నిలుపుదల చేస్తానని హెచ్చరించారు. కొత్తగూడెంలో ఎన్ని కేంద్రాలు నడుస్తున్నాయో తనకు నివేదిక ఇవ్వాలని సంక్షేమ అధికారికి సూచించారు. ఈ కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారు, ఎంతమందికి రేషన్ ఇచ్చారు, స్టాకు వివరాలు ఏంటని సిడిపిఓను అడిగి తెలుసుకున్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో మహిళా సంక్షేమ అధికారి విజేత, తహసిల్దార్ పుల్లయ్య పాల్గొన్నారు.

## వీర తెలంగాణ వారసత్వాన్ని కొనసాగిద్దాం

- అమరవీరుల స్తూపాలకు నివాళులర్పిస్తూ సాగిన మోటార్ సైకిల్ ర్యాలీ
- 16 న భక్త రామదాసు కళాక్షేత్రంలో సభ : నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, సెప్టెంబర్ 14, (మనం బ్యూరో) : తెలంగాణ ప్రాంతంలో నైజాం రజాకార్లకు జాగీర్దారులుగా ఉంటూ ప్రజలను దోచుకున్న చిత్రహిం సలకు గురి చేసిన దొరలు, పటేల్, పట్వారిలకు వ్యతిరేకంగా సాగిన మహోన్నతమైన పోరాటమే వీర తెలంగాణ సాయుధ పోరాటమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం నాడు ఖమ్మం నగరంలోని నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు బోడేపుడి వెంకటేశ్వరరావు, వట్టి కొండ కాంతయ్య, క్యామ ముత్యాలు, యర్రా అప్పారావు స్తూపాలకు మోటార్ సైకిల్ ర్యాలీ ద్వారా వెళ్లి నివాళులర్పించారు. అదే విధంగా విద్యుత్ ఉద్యమ పోరాటయోధుడు సత్తెనపల్లి రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబోయిన లింగయ్య స్థూపాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అమరవీరు స్థూపాలకు నివాళులర్పిస్తూ నగరం పలు వీధులు గుండా మోటార్ సైకిల్ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమాల్లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. మహత్తరమైన పోరాటాన్ని వక్రీకరించే విధంగా నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ఈ పోరాటానికి మతతత్వాన్ని రుద్ది హిందూ ముస్లింల గొడవగా సృష్టించే పని చేస్తుందని బిజెపి వక్రబుద్దికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, దొరల జాగిర్దారుల పటేల్ పట్వార్ల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఎర్రజెండా నాయకత్వంలో జరిగిందన్నారు. నేడు ఆ పోరాటాన్ని కించపరుస్తూ బిజెపి తమ మతోన్మాద భావజాలంలో భాగంగా హిందూ ముస్లింల గొడవగా సృష్టించే ప్రయత్నాలు చేస్తుందని దీన్ని వెంటనే మానుకోవాలని హెచ్చరిక చేశారు. ఈ నెల 16వ తేదీన భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభను నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, ఎం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్‌కెవి ఏ మీరా సాహెబ్, త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీను టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ అర్బన్ మండల కార్యదర్శి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజల జిల్లా.. దొరల జిల్లా కాదు

- ఇది కేసీఆర్ జాగీర్ కానే కాదు
- సిద్దిపేట కాదు...రాజకీయ చైతన్యం కలిగిన జిల్లా
- మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలపై సిఎల్‌పి నేత భట్టి ఫైర్



ఖమ్మం, సెప్టెంబర్ 14, (మనం బ్యూరో) : ఇది ఖమ్మం జిల్లా. ప్రజల జిల్లా. దొరల జిల్లా కాదు. హరీష్‌రావు, కేసీఆర్ జాగీర్ కానే కాదని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మంలో హరీష్‌రావు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. దీనికి భట్టి విక్రమాక్క కౌంటర్ ఇచ్చారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురంలో గురువారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇక్కడ ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య రాష్ట్రం. ఇక్కడ ప్రజలను ఉద్దేశించి మిగతా రాజకీయ పార్టీల గురించి మాట్లాడటం సరైనది కాదు. ప్రతిసారి మాట్లాడితే 90 సీట్లు మావే అంటారు, తెలంగాణ ప్రజలు రేపు తీర్పు చెప్పబోతున్నారు. హరీష్ రావు ఇది సిద్దిపేట కాదు, ఖమ్మం రాజకీయంగా చైతన్యం కలిగిన జిల్లా అని వ్యాఖ్యానించారు. నువ్వు ప్రారంభోత్సవానికో, శంకుస్థాపనలకో వచ్చి పోతావ్, నీకేం తెలుసు ఇక్కడ రాజకీయం. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చెయ్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీకు ఇచ్చిన ఉద్యోగాన్ని సరిగ్గా చెయ్.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడకు ఖమ్మం రాజకీయం గురించి నీకెందుకు ఇక్కడ ఒక సీటు లేదు నీతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, బుల్లెట్ బాబు, ముదిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై మంత్రులు తలోమాట

- ఖండించిన మంత్రి పువ్వాడ
- ఏపీలో రెండు పార్టీల మధ్య గొడవ జరుగుతోంది
- మంత్రి హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు

ఖమ్మం, సెప్టెంబర్ 14, (మనం బ్యూరో) : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్‌పై రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ తలో మాట మాట్లాడారు. ఖమ్మంలో ఇద్దరు మంత్రులు పర్యటన జరిగింది. మమత మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో మంత్రి పువ్వాడ ప్రసంగిస్తూ చంద్రబాబు అరెస్ట్‌ను పువ్వాడ ఖండించారు. ఇది బాధాకరమన్నారు. గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ప్రజా అవసరాల కోసం ముఖ్యమంత్రులు అనేక నిర్ణయాలు తీసుకుంటారని, రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు మంచిది కాదని పువ్వాడ వ్యాఖ్యానించారు. వైద్య ఆరోగ్య శాఖా మంత్రి హరీశ్ రావు మాత్రం ఓ న్యూస్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు అరెస్ట్ ఏపీలో రెండు రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న గొడవ అని అన్నారు. దీంతో బీఆర్ఎస్‌కు సంబంధం లేదని చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం

- 100 సీట్లతో నేటి నుండి తరగతులు ఆరంభం



ఖమ్మం, సెప్టెంబర్ 14(మనం బ్యూరో) : ఖమ్మం నగరంలోని పాత కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు. 100 సీట్లతో శుక్రవారం నుండి తరగతులు ప్రారంభం కానున్నట్లు వారు తెలిపారు. రూ. 8.5 కోట్లతో పాత కలెక్టరేట్, పౌరసరఫరాలు, గిరిజనాభివృద్ధి అధికారి, రోడ్లు భవనాల శాఖల కార్యాలయాలను వైద్య కళాశాల, హాస్టళ్లకు అనుగుణంగా రెనోవేషన్ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య కళాశాలలో సమకూర్చిన ల్యాబ్ లు, విద్యార్థులకు హాస్టల్, మౌలిక సదుపాయాలను మంత్రులు పరిశీలించారు. జిల్లాకో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణ ప్రాంత పిల్లలకు వైద్య సీట్లు ఎక్కువగా పొంది, మన ప్రాంతం నుండి వైద్యులు ఎక్కువగా తయారవ్వాలనేది ప్రభుత్వ నిర్ణయమని మంత్రులు తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలతో వైద్య, ఆరోగ్య రంగాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. బిడ్డ కడుపులో పడగానే, న్యూట్రిషన్ కిట్, ప్రసవం కాగానే కేసీఆర్ కిట్‌ను ప్రభుత్వం అందిస్తున్నదని మంత్రి అన్నారు. ఈ పథకాలతో గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30 శాతం జరిగే ప్రసవాలు, నేడు 76.8 శాతానికి చేరుకున్నాయన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రం సమకూర్చాలని రవాణా శాఖ మంత్రి కోరగా, త్వరలో అందజేయనున్నట్లు హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల సేవలందజేస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, లోకసభ సభ్యులు నామా నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర రెడ్డి, తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, వనమా నాగేశ్వరరావు, మెచ్చా నాగేశ్వర రావు, హరిప్రియ, జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ది సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి. మాలతి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జమిలీ కాకపోతే.. కరీంనగర్ అసెంబ్లీ బరిలో దిగుతా..



(మొదటిపేజీ తరువాయి)

ధర్మం కోసం నిరంతరం ప్రజా సమస్యలపై కొట్లాడే వ్యక్తినే తప్ప కుమ్మక్కు రాజకీయాలు తనకు తెలియవని స్పష్టం చేశారు. తనపై దుష్ప్రచారం చేసే మూర్ఖులకు దమ్ముంటే తనతో నేరుగా కొట్లాడాలని సూచించారు. తాను పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావడం, అమెరికా పర్యటనలో ఉండటంవల్లే కోర్టుకు హాజరుకాలేకపోయానని చెప్పారు. బుధవారం కరీంనగర్‌లో ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ నోటికొచ్చిన రీతిలో వ్యాఖ్యలు చేసే వారి గురించి తాను పట్టించుకోనన్నారు. నిరుద్యోగులకు కెసిఆర్ సర్కార్ చేసిన మోసాల బండారం బయటపడుతుందనే భయంతోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చేపట్టిన దీక్షను భగ్నం చేశారన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచిన కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల పొట్టకొడుతోందని వ్యాఖ్యానించారు. ఉద్యోగులు రిటైర్డ్ అయితే బెన్‌ఫిట్స్ ఇవ్వడానికి కూడా సొమ్ము లేకపోవడంతోనే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచుతున్నారన్నారు. తెలంగాణను ఐదున్నర లక్షల కోట్ల అప్పుల పాలుచేసిన కెసిఆర్ ప్రభుత్వం, భూములమ్మితేనే ఉద్యోగులకు జీతాలిచ్చే దుస్థితిలో ఉందన్నారు. కెసిఆర్ చెల్లని రూపాయిలా మారారని, మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే అప్పులెలా తీరుస్తారో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. కెసిఆర్‌కు బిజెపి అంటేనే భయం వేస్తోందని, అందుకే కాంగ్రెస్‌ను జాకీ పెట్టి లేపే కుట్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎలాగూ అధికారంలోకి రాదని, అందుకే అడ్డగోలు హామీలతో ఆకట్టుకోవాలనుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కౌలు రైతుల గురించి ఎందుకు ఏ పార్టీ పట్టించుకోవడం లేదని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఎందుకు ఆదుకోవడం లేదని, కేసీఆర్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు.. కేంద్రాన్ని బదనాం చేయడం, మోసపూరిత హామీలివ్వడం, కాంగ్రెస్ ఇమేజ్ పెంచడమే కేసీఆర్ పనిగా పెట్టుకున్నాడే తప్ప ప్రజల గురించి పట్టించుకోవడం లేదని బండి పేర్కొన్నారు. ఒవైసీ చెబితేనే ఈనెల 17న జాతీయ సమైక్యతా దినోత్సవంగా కేసీఆర్ ప్రకటించారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సీఎం కాగానే నిజాం రాజు అరాచకాలన్నీ మర్చిపోయి ఆయన సమాధి వద్ద మోకరిల్లారని, నిజాం ఆస్తులపై ఆయన దృష్టి పడిందని, అందుకే ఆయనను గొప్పోడిగా చిత్రీకరిస్తూ తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను విస్మరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరిపి తీరాల్సిందేనని, కేసీఆర్‌కు చేతగాకపోవడంవల్లే కేంద్రమే అధికారికంగా విమోచన దినోత్సవాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. జమిలి ఎన్నికలంటే బీఆర్ఎస్ నేతలకు భయమెందుకని సంజయ్ ప్రశ్నించారు. జమిలీ ఎన్నికలొస్తే బిఆర్ఎస్ నేతలకు డిపాజిట్లు కూడా రావన్నారు.

### కరీంనగర్ పోలీసుల తీరు సరిగా లేదు..

కరీంనగర్‌లో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు హేయనీయమని బండి వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లో గంజాయి ఏరులై పారిస్తూ యువతను చిత్తు చేస్తున్నా పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలే గంజాయిని ఏరులై పారిస్తూ అడ్డగోలుగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు గంజాయిని కంట్రోల్ చేస్తారా? లేదా?.. లేనిపక్షంలో తామే యువకులతో దళాలను ఏర్పాటు చేసి గంజాయి అమ్మేటోళ్లను తరిమించమంటారా..? అని సవాల్ విసిరారు. తనతో సహా బీజేపీ నేతలంతా దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తామని, గంజాయి అమ్మకాల్లో ఏ పార్టీ నాయకులున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. అధికార పార్టీ నేతలు పైసలతో నాయకులను, ఓట్లను కొంటున్నారని, పైసలకు తాత్కాలికంగా అమ్ముడు పోయిన వాళ్లంతా త్వరలోనే వాస్తవాలు తెలుసుకుని, తిరిగి తమతోనే రావడం ఖాయమని జోస్యం చెప్పారు.

### చంద్రబాబు అరెస్టు సరికాదు..

చంద్రబాబు నాయుడు తప్పు చేస్తే ఆయనపై చర్యలు తీసుకుంటే ఎవరికీ అభ్యంతరం లేదని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని బండి వ్యాఖ్యానించారు. అయితే ఎఫ్ఐఆర్‌లో పేరు లేకపోయినప్పటికీ ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని, ప్రతిపక్ష నేతగా ఉన్న నాయకుడిని అర్ధరాత్రి అరెస్ట్ చేయడం సరికాదని, కక్ష పూరితంగా అరెస్ట్ చేశారనే విషయం స్పష్టంగా కన్పిస్తోందన్నారు. చంద్రబాబును ఆదరాబాదరాగా అరెస్ట్ చేయడంతో టీడీపీ ఇమేజ్ పెరిగిందని, పార్టీలతో సంబంధం లేని ప్రజలు కూడా చంద్రబాబు అరెస్ట్‌ను తప్పు పడుతున్నారన్నారు. వాస్తవాలు మాట్లాడితే తమను చంద్రబాబు ఏజెంట్ గానో, పవన్ ఏజెంట్ గానో ప్రచారం చేయడం వైఎస్సార్సీపీ నేతలకు అలవాటైందని, ఇది సరైంది కాదన్నారు. వైఎస్సార్సీపీ నేతలు ఇకనైనా తమ తప్పులను సరిదిద్దుకుంటే ఆ పార్టీ గ్రాఫ్ ప్రజల్లో పెరుగుతుందని హితవు పలికారు. యావత్ ప్రపంచం జీ 20 సదస్సు గురించి చర్చిస్తుంటే అదే రోజు చంద్రబాబు అరెస్ట్ చేయడంవల్ల మీడియాను డైవర్ట్ చేసే కుట్రలు పన్ని తెలుగు ప్రజలు జీ 20 సదస్సును చూడకుండా చేశారన్నారు.

# రైట్... రైట్

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించింది. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన ఆర్టీసీ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉంటే.. జూలై 31న సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే అంశానికి సంబంధించి ఆమోద ముద్ర వేయడం, ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని నిర్ణయించిన విషయం విదితమే. అయితే ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడానికి ముందు గవర్నర్ అనుమతి తప్పనిసరి కావడంతో, గవర్నర్ బిల్లు ను పరిశీలించి పలు అనుమానాలు వ్యక్తం చేయడం, మొదట సంస్థ ఆస్తులు, కేంద్ర గ్రాంట్లు, వాటా, విభజన చట్టంలో 9వ షె డ్యూల్, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూస్తారా.? వారి సీనియారిటీ, పారిశ్రామిక వివాదాల చట్టం వర్తిస్తుందా..? ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పెన్షన్ వర్తిస్తుందా..?అన్ని ప్రయోజనాలు కల్పి స్తారా..? ప్రభుత్వ ఉద్యోగాల్లో కండక్టర్, కంట్రోలర్ వంటి పోస్టులు లేవు మరి వారిని ఏ విధంగా సర్దుబాటు చేస్తారు.? కేంద్రం నుంచి అనుమతి తీసుకున్నారా.? డిపోల్లో కేటగిరి వారీగా ఉన్న ఉద్యోగుల సంఖ్య ఎంత.. కాంట్రాక్టు, క్యాజువ ల్ కార్మికుల పరిస్థితి ఏమిటీ..? ఆర్టీసీ ప్రస్తుత స్వరూపంతోనే పనిచేస్తుందా..? ఆస్తులను ప్రభుత్వం విలీనం చేసు కుంటుందా.? బస్సుల నిర్వహణ, ఆజమాయిషీ ఎవరిది లాంటి అనేక ప్రశ్నలు గవర్నర్ లేవనెత్తడం.. వాటిన్నింటికి ప్రభుత్వం సమాధానం ఇవ్వడంతోపాటు, బిల్లులో పొందుపరిచి అసెంబ్లీలో పాస్ చేసిన సంగతి విదితమే. బిల్లు వచ్చిన తర్వాత మళ్లీ న్యాయశాఖ పరిశీలనకు పంపించిన గవర్నర్.. ఈనెల 3వ తేదీన న్యాయశాఖ నుంచి బిల్లు తిరిగి వచ్చిన తర్వాత దాదాపు పదిరోజుల పరిశీలన అనంతరం బిల్లుకు ఆమోదం తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లుకు నెల రోజుల తర్వాత గవర్నర్ ఆమోదం తెలిపారు. తాను చేసిన 10 సిఫారసుల విషయంలో ప్రభుత్వ స్పందనపై సంతృప్తి చెందినట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఆరు దశాబ్దాలకు పైగా కార్పొరేషన్‌గా కొనసాగిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంతో 43 వేల 373 మంది ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో కేసీఆర్ వెలుగులు నింపారు. నెల రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టీసీ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టి, ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలుపడంతో.. ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఆర్టీసీ కార్మికుల ఆకాంక్ష ఫలించింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఆర్టీసీ నష్టాలను పూడ్చుకుంటూ క్రమంగా లాభాల్లోకి తెచ్చే క్రమంలో కరోనా వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా కేసీఆర్ వెనుకడుగు వేయలేదు. వేలాదిమంది ఉద్యోగుల జీవితాలతో ముడి పడి ఉన్నందున ఆర్టీసీని ఆదుకోవాలని కేసీఆర్ నిర్ణయించారు. లక్షలాదిమంది ప్రజలను వారి గమ్యస్థానాలకు చేరుస్తూ జనం హృదయాల్లో ఆత్మీయ చిరునామాగా నిలిచిన ఆర్టీసీకి అండదండలు అందించారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉద్యమ చరిత్రలో మైలురాయిగా నిలిచిన సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. జీతాలు లేక వారి కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు పడినా ఉద్యమానికి ఊపిరు లూదారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని విధంగా ఆర్టీసీ ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి వేతనాలు పెంచారు. ఇతరత్రా సదుపాయాలు కల్పించారు. ఆర్టీసీ మనుగడకు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి భరోసా కల్పించారు.

### సీఎంకు ధన్యవాదాలు : బాజిరెడ్డి గోవర్ధన్

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావుకు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో ఆర్టీసీ ఉద్యోగులంతా రుణపడి ఉంటారని పేర్కొన్నారు. తాను సంస్థ చైర్మన్‌గా ఉన్న సమయంలో వారంతా ప్రభుత్వ ఉద్యోగులుగా మారడం ఆనందంగా ఉందన్నారు.

# నేడు 'టెట్' పరీక్ష..

## పరీక్ష నిర్వహణకు సర్వం సిద్ధం

హైదరాబాద్,సెప్టెంబర్ 14 (మనం న్యూస్): రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష.. టెట్ పరీక్షకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఉదయం పేపర్ వన్.. మధ్యాహ్నం పేపర్ టూ పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 78 వేల 55 మంది అభ్యర్థుల కోసం 2 వేల 52 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్ష జరగనున్న విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 78 వేల 55 మంది అభ్యర్థుల కోసం 2 వేల 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ రాధారాణి తెలిపారు. పేపర్ వన్ కు 2 లక్షల 69 వేల 557 మంది దరఖాస్తు చేయగా.. 1139 కేంద్రాలు ఏర్పాటు చేశామని.. పేపర్ టూ 2 లక్షల 8 వేల 498 రాయనుండగా.. 913 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. టెట్ జరగనున్న విద్యా సంస్థలకు ప్రభుత్వం గురువారం మధ్యాహ్నం, శుక్రవారం పూర్తిగా సెలవు ప్రకటించింది. పరీక్ష కోసం 2 వేల 52 చీఫ్ సూపరింటెండెంట్లు, 22 వేల 572 మంది ఇన్విజిలేటర్లు, 10 వేల 260 మంది హాల్ సూపరింటెండెట్లను నియమించినట్లు కన్వీనర్ తెలిపారు. సీసీ కెమెరాలు, ఫర్నీచర్, నిరంతర విద్యుత్ సరఫరా, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆర్టీసీ బస్సు సదుపాయం, బందోబస్తు తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను, ఆర్టీసీ, పోలీసులను కోరినట్లు పేర్కొన్నారు. పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రాల నుంచి అభ్యర్థులు బయటకు వెళ్లేందుకు అనుమతించబోమని టెట్ కన్వీనర్ రాధారాణి స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని చెప్పారు. బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో ఓఎంఆర్ పత్రాల్లో సర్కిళ్లను దిద్దాలని సూచించారు. ఈనెల 27వ తేదీన టెట్ ఫలితాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులంతా గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి నిబంధనల ప్రకారం, విద్యా హక్కు చట్టం ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు బోధించాలంటే తప్పనిసరిగా టెట్ లో అర్హత సాధించాలి. రాష్ట్రంలో ఇప్పటివరకు అన్ని టెట్ లు కలిపి పేపర్ 1లో లక్షన్నర.. పేపర్ 2లో రెండున్నర లక్షల మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలో చివరగా గతేడాది జూన్ 12న విద్యాశాఖ టెట్ నిర్వహించింది. టెట్ అర్హత కాలపరిమితి జీవితకాలం ఉంటుంది. పేపర్-1 లో ఉత్తీర్ణులైన వారు ఒకటి నుంచి అయిదు తరగతులకు బోధించే ఎస్జీటీ పోస్టులకు.. పేపర్-2లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఆరు నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హులు. గతేడాది జూన్ 12న జరిగిన టెట్ పేపర్-1 లో లక్ష 4 వేల 78 మంది.. పేపర్-2 లో లక్ష 24 వేల 535 మంది అర్హత సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2011 జూన్.. 2012 జనవరి, జూన్, 2014 మార్చిలో టెట్ నిర్వహించగా.. తెలంగాణ రాష్ట్రావిర్భావం తర్వాత 2016 మే, 2017 జులై, గతేడాది జూన్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష జరిగింది. ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పటికే జారీ అయింది. నవంబరు 20 నుంచి 30 వరకు ఉపాధ్యాయ నియామక పరీక్ష... టీఆర్టీ జరగనుంది. ఈనెల 20 నుంచి అక్టోబరు 21 వరకు డీఎస్సీ దరఖాస్తులను స్వీకరించనున్నారు.

# లిక్కర్ కేసులో మరో పరిణామం

ఢిల్లీ, సెప్టెంబర్ 14 : ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. కవితకు సమన్లు జారీ చేయడంతో ఇంతకాలం సైలెంట్‌గా ఉన్న ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరోసారి కదలిక వచ్చినట్లైంది. శుక్రవారం ఢిల్లీలో హాజరు కావాలని ఈడీ ఆదేశించింది. గత మార్చిలో మూడు సార్లు ఈడీ ముందు కవిత హాజరయ్యారు. ఆ తరువాత ఈడీ కేసు స్తబ్దుగా మారింది. ఇటీవల అరుణ్ రామచంద్రన్ పిళ్లై అప్రూవర్‌గా మారిన విషయం తెలిసిందే. 164 కింద ఈడీ అధికారులకు పిళ్లై వాంగ్మూలం ఇచ్చారు. పిళ్లై దగ్గర నుంచి ఈడీ అధికారులు కీలక సమాచారం రాబట్టినట్టు తెలుస్తోంది. కవిత బినామీగా అరుణ్ రామచంద్రన్ పిళ్లైపై దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. ఇప్పటికే ఈ కేసులో పలువురు సౌత్ గ్రూపులోని సభ్యులు అప్రూవర్‌గా మారింది. అప్రూవర్‌గా మారిన అరుణ్ రామచంద్రన్ పిళ్లై, మాగుంట శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు రాఘవరెడ్డి శరత్ చంద్రారెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా లిక్కర్ కేసులో కొత్త అంశాలు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. రానున్న కొద్ది రోజుల్లో ఢిల్లీ లిక్కర్ కేసులో మరికొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.

# బీజేపీ పోరాటాలను అణిచివేసేందుకు కేసీఆర్ ప్రయత్నం

- కేసీఆర్ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారు
- శాంతియుతంగా నిరసన చేస్తుంటే బీజేపీ కార్యకర్తలపై దాడులు
- సోనియా, కేసీఆర్ కుటుంబాలు అత్యంత సన్నిహితమైన కుటుంబాలే
- కాంగ్రెస్ హయాంలో పోలీసుల కాల్పులు ప్రజలు మరువకూడదు



హైదరాబాద్, సెప్టెంబర్ 14 (మనం న్యూస్): బీజేపీ పోరాటాలను అణిచివేసేందుకు కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం బీజేపీ కార్యాలయంలో 24 గంటల ఉపవాస దీక్షను విరమించిన అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్క వర్గానికి నిరసన తెలియజేసే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. బయట ఉద్యమాలు చేయవద్దు, అసెంబ్లీలో మాట్లాడవద్దు అన్నట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తుంటే బీజేపీ కార్యకర్తలపై విపరీతంగా దాడులు చేశారని.. ఈ దాడులలో అనేక మంది కార్యకర్తలకు గాయాలయ్యాయన్నారు. 'నీవు తెలంగాణ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కోరాం. తెలంగాణ వేస్తే నా తమ్ముళ్లకు, అన్నలకు, అక్కలకు, చెల్లెళ్లకు ఉద్యోగాలు వస్తాయని లేఖలు రాసి ఆత్మహత్య చేసుకున్నారు. కారుకూతలు కూసే కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు హామీలను నెరవేర్చలేదు. నాకు ఉద్యోగం రాదన్న బాధతో మరోమారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు యువత. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఒక్క టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయని దుర్మార్గపు ప్రభుత్వం ఇది. నియామక పరీక్షలు నిర్వహించే టీఎస్పీఎస్సీలో కూడా ఖాళీలు ఉన్నాయి. ప్రతి నెలా ఎలాంటి లోటూ పాట్లు లేకుండా కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో నియామకాలు చేస్తున్నాం. పేపర్ లీకేజ్ అయితే పరీక్షలకు సిద్ధమైన యువకులు కుటుంబం ఎంత బాధపడుతుందో ఆలోచన చేశావా కేసీఆర్. ఆ నాడు 369మంది యువకులు పోలీసు తూటాలకు బలైంది ఈ నియామకాల కోసమే. తెలంగాణ ఉద్యమంలో కూడా ఈ స్థాయిలో అప్పటి ప్రభుత్వం ఇంత దుర్మార్గంగా వ్యవహరించలేదు. నేడు పోలీసులు వ్యవహరించిన తీరుగా ఉద్యమంలో పోలీసులు వ్యవహరించి ఉంటే నీ కొడుకు, కూతురు అమెరికా పారిపోయే వారు.కేసీఆర్ ఏనాడూ సకల జనుల సమ్మె, సాగర హారంలో పాల్గొన లేదు. ఉద్యమ పోరాటం నుంచి పారిపోయిన వ్యక్తి మీ అయ్య కేటీఆర్. మీ సర్టిఫికెట్ మాకు అవసరం లేదు. ప్రజల ఆశీస్సులు మాపై ఉన్నాయి. తెలంగాణ రాకముందు మనను కాంగ్రెస్ పార్టీ దోచుకుంది.. ఉద్యమకారులను కాల్చి చంపింది. కాంగ్రెస్ హయాంలో పోలీసులు కాల్పులు తెలంగాణ ప్రజలు మరువకూడదు. తెలంగాణ సమాజంపై కాంగ్రెస్ పార్టీ దుర్మార్గంగా వ్యవహరించిందో ప్రజలు గుర్తుంచుకోవాలి. ఎన్నికల్లో చిన్న పొరపాటు జరిగినా ప్రజాస్వామ్యం మరచిపోవాలి.. నిజాం పాలన ఎదురు చూడాల్సి వస్తుందంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

## కుల వృత్తులకు ఇతోధికంగా ప్రోత్సాహం

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నిజామాబాద్, సెప్టెంబర్ 14 (మనం ప్రతినిధి): కుల వృత్తులను ప్రోత్సహిస్తూ, పేదల అభ్యున్నతికి పాటుపడడమే ధ్యేయంగా కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ముందుకెళ్తోందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో రెండు కోట్లతో, డిచ్పల్లి మండలం నడిపల్లిలో యాభై లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న చేపల మార్కెట్ల నిర్మాణ పనులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా మోపాల్ మండలం న్యాల్కల్ గ్రామంలోని మాసాని చెరువులో చేప పిల్లలను విడుదల చేసి, మత్స్యకారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘాల సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మత్స్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆధర్ సిన్హా, కమిషనర్ లచ్చిరాం నాయక్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగర మేయర్ నీతూకిరణ్ తదితరులు మంత్రితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన మత్స్య కార్మికులను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తుతం అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని అన్నారు. నీటి వనరులు ఉన్న ప్రతి చోటా వంద శాతం సబ్సిడీపై చేపలు, రొయ్యల పెంపకానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం వల్ల చేపల సంపద గణనీయంగా వృద్ధి చెందిందన్నారు. ఈ నేపథ్యంలో మంచి మార్కెటింగ్ వసతితో మత్స్యకార కుటుంబాలకు మరింత ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం అవకాశం ఉన్న ప్రతి చోట జిల్లా, మండల స్థాయిలలో హోల్ సెల్, రిటైల్ మార్కెట్లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా 75 శాతం సబ్సిడీపై ఫోర్ వీలర్ వాహనాలు, మోపెడ్‌లు, లగేజీ ఆటో రిక్షాలు సమకూరుస్తోందన్నారు. ప్రభుత్వ తోడ్పాటుతో రాష్ట్రంలో చేపల ఉత్పత్తి రెట్టింపు అయ్యిందని, మార్కెట్లోనూ చేపలకు మంచి డిమాండ్ పలుకుతుండడంతో మత్స్యకారులు అధిక ఆదాయం ఆర్జిస్తున్నారని హర్షం వెలిబుచ్చారు. ఈ దిశగా మహిళలకు కూడా ఆదాయ వనరులు సమకూరేలా ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి మత్స్య కార్మిక సంఘాల్లో సభ్యత్వం కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఇదివరకు గ్రామ పంచాయతీల ద్వారా సర్పంచ్‌లు లైసెన్స్‌లు జారీ చేసే విధానాన్ని తొలగించి, కేవలం మత్స్యకారులకు మాత్రమే మత్స్య శాఖ ద్వారా లైసెన్స్ లు ఇచ్చేలా ప్రభుత్వం జీ.ఓ జారీ చేసిందని వివరించారు. దళారుల వ్యవస్థను పూర్తిగా రూపుమాపి, చెరువులు, జలాశయాల్లో చేపల సంపదపై పూర్తిగా మత్స్యకార్మికులకే హక్కులు కల్పించామన్నారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని మంత్రి హితవు పలికారు. ముఖ్యంగా చెరువులు, ప్రాజెక్టులలో విడుదల చేస్తున్న చేప పిల్లల నాణ్యతను నిశితంగా పరిశీలించాలని, నిబంధనలకు అనుగుణంగా ఫిష్ సీడ్ ఉందా లేదా అన్నది గమనించాలని సూచించారు. అప్పుడే మత్స్య సంపద గణనీయంగా వృద్ధి చెంది ఆర్థికాభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని, తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. మత్స్య కార్మికులకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల మందికి గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 2016లో మొదటగా 3900 చెరువుల్లో చేప పిల్లల పెంపకానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, ప్రస్తుతం 24వేల పైచిలుకు చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేస్తూ రాష్ట్రంలో చేపల సంపదను రెట్టింపు చేసి మత్స్యకార కుటుంబాలలో వెలుగులు నింపుతోందన్నారు. పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రజలు వెన్నుదన్నుగా నిలువాలని మంత్రి కోరారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో దుర్భర స్థితిలో కొట్టుమిట్టాడిన మత్స్యకార కుటుంబాలు, స్వరాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు చెరువులన్నీ కబ్జాలకు గురయ్యాయని, మత్స్య కార్మికులు చేపలు పట్టుకుందామంటే చెరువులలో నీటి జాడ ఉండేది కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూరదృష్టితో మిషన్ కాకతీయ కింద చెరువులను మరమ్మత్తులు చేసిన ఫలితంగా ప్రతి చోటా చెరువులు జలకళతో తొణికిసలాడుతున్నాయని, 100 శాతం సబ్సిడీపై చేప పిల్లలను ప్రభుత్వం అందిస్తూ, వాటి సంపదను పూర్తిగా మత్స్య కార్మికులకే అందిస్తోందన్నారు. చేపల విక్రయాలకు అన్ని సదుపాయాలతో కూడిన మంచి వాతావరణం ఉండాలనే ఉద్దేశ్యంతో చేపల మార్కెట్లను విరివిగా నిర్మిస్తున్నారని అన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని మోపాల్, సిరికొండ తదితర ప్రాంతాల్లోనూ ఫిష్ మార్కెట్లు మంజూరు చేయాలని కోరగా, మంత్రి తలసాని సానుకూలంగా స్పందించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, జిల్లాలో 1118 చెరువులలో చేప పిల్లలను విడుదల చేస్తూ, మత్స్య సంపదను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అదేవిధంగా ప్రధాన జలాశయమైన శ్రీరాంసాగర్ రిజర్వాయర్ లోనూ చేపలు, రొయ్యల పెంపకం జరుగుతోందన్నారు. గత సంవత్సరం 866 చెరువుల్లో చేప పిల్లల పెంపకం జరుగగా, ఈ ఏడాది 1118 చెరువుల్లో 470 లక్షల చేప పిల్లలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. మత్స్యకారులను ఆర్థిక పురోభివృద్ధి దిశగా ప్రోత్సహించేందుకు సుమారు రూ. 21 కోట్ల రూపాయల విలువ చేసే మోపెడ్‌లు, వాహనాలు, ఇతర సదుపాయాలను సమకూర్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా 20 ద్విచక్ర వాహనాలు, 75 శాతం రాయితీపై రూ. 11.55 లక్షల విలువ చేసే లగేజీ ఆటో రిక్షాను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. న్యాల్కల్ లోని మాసాని చెరువులో 2.74 లక్షల చేప పిల్లలు, 1.37 లక్షల రొయ్య పిల్లలు విడుదల చేశారు. ఈ కార్యక్రమాల్లో మత్స్య కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు టి.మల్లయ్య, ఐడీసీఎంఎస్ చైర్మన్ మోహన్, నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, జెడ్పీటిసి బాజిరెడ్డి జగన్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ మండలాలకు చెందిన జడ్పీటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, మత్స్యకార్మిక సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశం గర్వించదగ్గ మహా నేత ప్రధాన మంత్రి నరేంద్రమోడి

- వైసిపి, టిడిపి అవినీతి అక్రమాల్లో
- దొందు దొందే
- బిజెపి రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షులు కనిగిరి నీలకంఠ



మంత్రాలయం , సెప్టెంబర్ 14, మనం న్యూస్ : రాష్ట్రంలో వైసిపి టిడిపి అవినీతి అక్రమాల్లో దొందు దొందే అని బారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆదోని డివిజన్ ఇన్చార్జ్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది బి పురుషోత్తం రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కనిగిరి నీలకంఠ ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని కలుదేవకుంట బిజెపి కార్యాలయం ఆవరణంలో నా భూమి నా దేశం కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహా నేత ప్రధాన మంత్రి నరేంద్రమోడి అని కొనియాడారు. ప్లాట్ ఫాం పై టి అమ్మిన వ్యక్తి ప్రధాని కావడం వల్ల పేదల కష్టాలు తెలుసని అందుకే గ్రామాల అభివద్ధికి నిధులు కేటాయిస్తే వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు వినియోగించుకొని రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని విమర్శించారు. ఇక చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్ నిధుల దుర్వినియోగం లో అరెస్టు అయినా తెలుగు దేశం పార్టీ అక్రమ అరెస్ట్ అంటూ నిరసనలు చేయడం హాస్యాస్పదం అన్నారు. సిబిఐ ఆధారాలతో అరెస్టు చేసిందని పేర్కొన్నారు. ఒక నాడు అక్రమ ఆస్తుల కేసులో జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లారని నేడు చంద్రబాబు అన్నారు. నాడు టిడిపి చేసిన ధౌర్జన్యాలను నేడు వైసిపి చేస్తున్న రౌడీయిజాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదని పార్టీలకు వ్యక్తులకు వ్యతిరేకంగా నిలబడి పోరాటాలు చేసి తగిన న్యాయం చేస్తామని ఎవరికి అన్యాయం జరిగినా నన్ను సంప్రదించాలని పురుషోత్తం రెడ్డి కోరారు. అనంతరం నా భూమి, నాదేశం కార్యక్రమం ద్వారా మట్టిని సేకరించి కేంద్రానికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోండి

- మండల వ్యవసాయఅధికారి కిరణ్ కుమార్



బేతంచేర్ల, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : కొత్తగా భూమి పాస్ బుక్స్ వచ్చిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే రైతు భరోసా కోసం రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయఅధికారి కిరణ్ కుమార్ తెలిపారు ఈనెల సెప్టెంబర్ 30 వ తేదీలో పురైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలి అక్టోబరునెలలో రైతు భరోసా లబ్ది రైతుల ఖాతాలలో జమ చేస్తారు. వివరాల కోసం రైతు భరోసా కేంద్రంలో గానీ లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించవలసిందిగా తెలిపారు.

## కర్నూలు మండల స్థాయి బాలికల పోటీలకు అనూహ్య స్పందన



కర్నూలు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : ఎస్.జి.ఎఫ్. కర్నూలు మండల స్థాయి బాలికల టోర్నమెంట్ కం సెలెక్షన్స్ స్థానిక ఔట్డోర్ స్టేడియంలో జరిగిన పోటీలలో దాదాపు 550 మంది పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ శ్రీనివాసరావు, గౌరవ అతిధులుగా కర్నూల్ మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి విజయకుమారి, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ లాక్ష్మయ్య, కాంస్టిట్యూషన్ ఇంచార్జి విజయకుమార్, జిల్లా వ్యాయామ సంఘము ముఖ్య కార్యదర్శి మండల ఇంఛార్జి వెంకటేశ్వర్లు, డిడిపాడు ప్రధానోపాధ్యాయుడు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిధి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ పోటీలకు ఇంత స్పందన రావడం ఆనందించదగ్గ విషయమని, క్రిడాకారిణులు క్రీడలలో బాగా రాణించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో రాణించి కర్నూల్‌కు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. కర్నూల్ మండల విద్యాశాకాధికారి విజయకుమారి మాట్లాడుతూ ఈనాటి బాలికలే రేపటి తరానికి ఒలింపిక్స్‌లో పథకాలు సాధిస్తారన్నారు, క్రీడాకారులకు మద్యాహ్నం భోజనం సౌకర్యం కలిగించామని అన్నారు. ఎస్.జి.ఎఫ్. జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ మండలాల సెలెక్షన్స్ అయిపోయిన వెంటనే నియోజకవర్గ, జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తామని అన్నారు. తదుపరి కబడ్డీ పోటీలను చీఫ్ కోచ్, మరియు యం.ఈ.ఓ. రిబ్బిన్ కట్ చేసి ప్రారంభించారు.



# జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన





కర్నూలు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఓర్వకల్లు మండలంలోని శ్రీ జీవేశ్వర స్వామి కళ్యాణ మండపం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం-స్పందన'' కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య లతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా స్వీకరించిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంటును కార్యాలయల వద్దకు పిలిపించి ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని దీని వల్ల అర్జీదారులలో సంతప్తి స్థాయి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అర్జీదారుడు సంతప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో కొన్ని వినతులు.ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామ నివాసి మల్లేశ్వరి వ్రాసుకున్న విన్నపము ఏమనగా సర్వే నెంబర్ 428 లో 2 ఎకరాల 94 సెంట్లు భూమి కలదని, ఆన్లైన్ లో మాత్రం 1 ఎకరా 94 సెంట్లు భూమి మాత్రమే చూపిస్తున్నారని, మిగిలిన భూమిని కూడా ఆన్లైన్‌లోనే చూపించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామ నివాసి వి.మద్దయ్య వ్రాసుకున్న విన్నపము ఏమనగా సర్వే నెంబర్ 431/%దీ1 % లో 4 ఎకరాల 37 సెంట్లు భూమి కలదని, ఆన్లైన్‌లో వేరే వారు ఎక్కించుకున్నారని వాటిని పరిశీలించి తగిన న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ నివాసి ఎం సంజీవ కుమార్ వ్రాసుకున్న విన్నపము ఏమనగా సర్వే నెంబర్ 1368 లో 3 ఎకరాల భూమి కలదని ఆన్లైన్‌లో పొరపాటున నా పేరుకు బదులు వేరే వారి పేరును నమోదు చేసి ఉన్నారని అతని పేరు నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఓర్వకల్లు మండలం గుడుంబాయి తాండ గ్రామ నివాసి చిన్న శంకర్ నాయక్ వ్రాసుకున్న విన్నపము ఏమనగా సర్వే నెంబర్ 92 6-సి/2లో ఒక్క ఎకరా 74 సెంట్లు భూమి కలదని, అతని భూమిని చుక్కల భూముల జాబితాలో చేర్చియున్నారని, అతని భూమిని చుక్కల భూమి జాబితా నుండి తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

## నాయి బ్రాహ్మణ సంఘం క్రమశిక్షణతో ఉండాలి

- నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మూలింటి చంద్రశేఖర్



పత్తికొండ సెప్టెంబర్ 14, మనం న్యూస్: నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సభ్యులు క్రమశిక్షణతో ఉండాలని నాయి బ్రాహ్మ ణ సంఘం అధ్యక్షులు మూలింటి చంద్రశేఖర్ అన్నారు పత్తికొండ పట్టణంలో వెలిసిన పెద్ద ఆంజనేయ స్వామి ఆలయంలో గురు వారం నాయి బ్రాహ్మణ సంఘం నాయకుల తీర్మానాలతో అమావాస్య సమావేశం ముగి సింది ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు మూలింటి చంద్రశేఖర్ మాట్లాడుతూ పత్తి కొండ పట్టణంలో నాయి బ్రాహ్మణులకు ప్ర త్యేక గుర్తింపు ఉందని నాయి బ్రాహ్మణులు అనేక కార్యక్రమాలు ఎంతో దిగ్విజయంగా చేపడుతున్నారని గతంలో నాయి బ్రాహ్మ ణులు కాలనీ కోసం అప్పటి పెద్దలు సుబ్బన్న, పెద్ద ఆంజనేయులు, గోవిందరాజులు దూదేకొండ శీను, పోస్ట్ ఆంజనేయులు, కష్ణ మూర్తి, బళ్లారి కష్ణమూర్తి, వీరితోపాటు అ ప్పటి సంఘం యువ నాయకులు జయరా ముడు.లింగన్న.రవిచంద్ర.వెంకటేశ్వర్లు ఐక మత్యంతో పని చేయడం వల్లనే నాయి బ్రా హ్మణ కాలనీ ఏర్పడిందని ఇప్పుడు ఆ కాల నీఎంతో విలువైన కాలనీగా విరాజుల్లు తుం దని ఆ కాలనీలో నూతనంగా లక్షలతో ఆం జనేయస్వామి ఆలయాన్ని నిర్మించడానికి ఇప్పుడు ఉన్న,నాయి బ్రాహ్మణ సంఘం క మిటీతో పాటు పెద్దలు సహకారంతో ఆల యాన్ని పూర్తికావస్తుందని నాయి బ్రాహ్మ ణులకు ఏ కష్టం వచ్చినా నాయి బ్రాహ్మణ సంఘం ఉందని నాయి బ్రాహ్మణ సంఘాని కి ఒక కట్టుబాటు ఉంటుందని దాన్ని గౌర వించాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్క న్యాయ బ్రాహ్మణ సంఘీయుడిదని ఆయన తెలిపారు. అలాగే నాయి బ్రాహ్మణులు ఐకమత్యా న్ని వీడకూడదని ప్రతి సంఘంలో ప్రతి చోట స్వార్ధపరులు నిస్వార్ధపరులు ఉంటారని స్వార్ధపరుల మాటలకు బలహీనులై సంఘాన్ని బలహీనపరచవద్దని సంఘం బలంగా ఉంటే మన కుటుంబాలు కూడా బలంగా ఉంటాయని ఏ కష్టం వచ్చినా ఒకే సంఘంగా ఉండి ఏ పనైనా సాధించవచ్చని లేనిపక్షంలో ఏ పనులు జరిగే పరిస్థితులు లేవని దానికి నిదర్శనమే మన నాయి బ్రాహ్మణ సంఘం ఆ. ద్వర్యంలో జరిగిన శ్రావణ మాస ఉత్సవాలే అని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంఘం కార్యదర్శి నరసింహులు జిల్లా నాయకులు రవి చంద్ర కుమార్ నందా. రఘు. రాముడు. భగవంతు. వెంకటేష్. నాగ.రామంజి.తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను నిర్ణీత గడువులో పూర్తి చేయండి

- పిఎం కిసాన్ ఆధార్ ఈ-కెవైసిని త్వరితగతిన పూర్తి చేయండి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి



కర్నూలు, సెప్టెంబరు 14, మనం న్యూస్: ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు పిఎం కిసాన్ ఆధార్ ఈ-కెవైసిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం విజయవాడ నుండి ప్రభుత్వ ప్రాధాన్యత భవ



నాలు, వ్యవసాయం, హౌసింగ్, భూ సేకరణ తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిడా. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి సెప్టెంబరు 15వ తేది (ఇంజనీర్ల దినోత్సవం) నాటికి పూర్తి అయిన భవనాలను సంబంధిత శాఖలకి అందజేయడంతో పాటు పెండింగ్ ఉన్న భవన నిర్మాణాలను కూడా సెప్టెంబరు 30వ తేది నాటికి అందజేయాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న బిల్లులను కూడా త్వరితగతిన అప్లోడ్ చేయాలన్నారు.భూ సేకరణకు సంబంధించి నిర్దిష్టమైన లక్ష్యాలను రూపొందించుకొని పనులను పూర్తి చేయడంతో పాటు పరిహారం అందజేయాల్సిన వాటిపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు.బహుళ ప్రయోజనాల గోదాములకు సంబంధించి ఫేజ్-1 నందు పెండింగ్ ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి గాను ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి పనులను వేగవంతంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.రెవెన్యూకు సంబంధించి స్టోన్ ప్లాంటేషన్, భూహక్కు పత్రాలను కూడా త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్ భూములకు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.వ్యవసాయానికి సంబంధించి చిరుధాన్యాల పంట విస్తీర్ణాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. వరి పంట చేతికొచ్చే సమయం దగ్గర పడుతున్నందున గోనె సంచిలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పిఎం కిసాన్ ఆధార్ ఈ-కెవైసికి ఈ నెల 21వ తేది లోపు వ్యవసాయ అసిస్టెంట్లచే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిసిఆర్సి కార్డులు కలిగిన కౌలు రైతులకు వెబ్ ల్యాండ్ లింకేజ్ చేసిన వారికి బ్యాంకు ఋణాలు అందజేసేలా చూడాలన్నారు.హౌసింగ్‌కు సంబంధించి ఫేజ్-1 (ఐదు లక్షల) ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడం జరిగిందని, ఫేజ్-2 ఇళ్ల నిర్మాణాలకు గాను నిర్దిష్టమైన లక్ష్యాలను రూపొందించుకొని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబరు చివరి నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి దఫా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించనున్న నేపథ్యంలో పెండింగ్ ఉన్న పెయింటింగ్, నీరు, విద్యుత్, వెల్కమ్ అర్చులు, సోక్ పిట్స్, అంతర్గత రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలన్నారు. వెల్కమ్ అర్చులను పంచాయతీ రాజ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పూర్తి చేయాలన్నారు. పిఎంఎవై అవార్డ్స్ 2023 కు సంబంధించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన లబ్దిదారుల ఆడియో, వీడియో టెస్టిమోనియల్స్ తీసుకొని యాప్ నందు అప్లోడ్ చేసిన ఇంజనీర్లకు కేంద్ర ప్రభుత్వం తరపున అవార్డ్స్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలను కూడా వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఉన్న విజిలెన్స్ కేసులకు సంబంధించి స్పందన తరహాలో ఒక మెకానిజం ఏర్పాటు చేసుకొని పెండింగ్ ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అక్టోబరు 30 నుంచి నవంబరు 5తేది వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సదరు రోజుల్లో విజిలెన్స్ కమీషన్ కు సంబంధించిన జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు అవగాహన కార్యక్రమాల నిర్వహించాలన్నారు. అదే విధంగా జిల్లాస్థాయిలో విజిలెన్స్ కేసుల విచారణకు సంబంధించి అవసరమైన సదుపాయాలను కల్పించడంతో పాటు వసతి సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా.జి.సజన, డిఆర్ఓ మధుసూధన్ రావు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుపై సంతకాల సేకరణ

- టిజి భరత్

కర్నూలు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రజల నుండి సంతకాల సేకరణ చేపట్టినట్లు కర్నూల్ టిడిపి ఇంఛార్జీ టిజి భరత్ చెప్పారు. నగరంలోని 10వ వార్డు ఖడక్ పురలో ఆయన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిశారు. టీడీపీ సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించి చంద్రబాబు అక్రమ అరెస్టుపై చర్చించారు. ఎలాంటి ముందస్తు నోటీసులు, ఆధారాలు లేకుండా ఆయన్ను అరెస్ట్ చేసారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలందరితో సంతకాల సేకరణ చేపట్టి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి అందిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు సభలకు, లోకేష్ యువ గళం యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుండటంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని అరెస్ట్ చేసినట్లు ఉందన్నారు. ఆధారాలు లేకుండా కేవలం అనుమానంతో ఆయన్ను అరెస్ట్ చేసారని.. క్రిమినల్, మర్డర్ కేసుల్లోనే ఇలా చేస్తారన్నారు. ఇక రాష్ట్రమంతా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని కర్నూలులో దీక్షలతో పాటు ప్రజలతో సంతకాలు చేపించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి పంపాలని కార్యక్రమం చేపట్టామన్నారు. కర్నూల్లోని 258 బూత్ లలో దీన్ని చేస్తామన్నారు. ఆయనకు సరైన సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆయన భార్య భువనేశ్వరి చెప్పారని, ఆయన వయస్సు పరిగణలోకి తీసుకోవాలని కోరారు. చంద్రబాబు అరెస్టుపై మహిళల్లో బాధ పెరిగిపోయిందన్నారు. ప్రజలందరూ ఆలోచించాలని వచ్చే ఎన్నికల్లో టిడిపి వస్తేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు జియా, నౌషాద్, ప్రేమ్, శివ, భగీరథ, మెహబూబ్ ఖాన్, ఆకిబ్, ఆదిబ్, దిల్షాద్, వేణు గోపాల్, మకుబుల్, మెహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌బాల్ క్రీడాకారులకు సహకారమందిస్తా

- టీజీ భరత్



కర్నూలు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : జిల్లాలో నెట్ బాల్ క్రీడాకారులకు అన్నివిధాలా సహకారమందిస్తానని యువ పారిశ్రామికవేత్త, కర్నూలు టిడిపి ఇంచార్జి టీజీ భరత్ అన్నారు. స్థానిక డియస్ ఎ అవుట్ డోర్ స్టేడియంలో కర్నూలు జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9 వ అంతర్ జిల్లా నెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెట్ బాల్ క్రీడకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందన్నారు. నెట్ బాల్ క్రీడలో పతకాలు సాధించిన ఎందరో క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయని అన్నారు. రానున్న రోజుల్లో నెట్ బాల్ క్రీడకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు లభించేలా తాను కషి చేస్తానని అన్నారు. క్రీడాకారుల్లో పోటీతత్వం నెలకొనాలని ఆయన ఆకాక్షించారు. కర్నూలు జిల్లా నెట్ బాల్ సంఘం అధ్యక్షుడు నాగేశ్వర బాబు మాట్లాడుతూ జిల్లాలో నెట్ బాల్ క్రీడకు సంబంధించి విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించేందుకు తాము అన్ని విధాలా కషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నెట్ బాల్ సంఘం సెక్రెటరీ శివరామ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద రావు, నాగరత్నమయ్య, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు శంకర్ గౌడ్, రేపల్లె సూర్యచంద్ర, వేణుగోపాల్, గంగాధర్, బాలాజీ రెడ్డి, ఉపేంద్ర, సుప్రియ, గీతాంజలి, రాలా ఫౌండేషన్ అధ్యక్షుడు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 19న జిల్లాలో ముఖ్యమంత్రి జగన్ పర్యటన

- కష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ వద్ద 68 చెరువులకు నీరు అందించే పథకాన్ని ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ : ఈ నెల 19 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ వద్ద 68 చెరువులకు నీరు అందించే పథకాన్ని ప్రారంభించనున్నారనిజిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా గురువారం కృష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ వద్ద పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య లతో కలిసి జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ వద్ద 68 చెరువులకు నీరు అందించే పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్న సందర్భంగా హెలిప్యాడ్, పైలాన్, ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్‌కు తగిన స్థలాన్ని సాయంత్రం లోపు గుర్తించాలని సూచించారు. అలాగే ప్రారంభోత్సవానికి తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డిఓ మోహన్ దాస్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్, ఇరిగేషన్ డిఈ రామకష్ణ, తహసీల్దార్ పాల్గొన్నారు.



# బూమ్రాతో మా బలం పెరిగింది

కొలంబో: టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీతో జట్టు బలం పెరిగిందని బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే అన్నాడు. వచ్చే నెలలో జరగనున్న వన్డే ప్రపంచకప్కు నలుగురు ఫాస్ట్ బౌలర్లు పూర్తి ఫిట్నెస్తో అందుబాటులో ఉన్నారని తెలిపాడు. ఆసియాకప్ 2023లో భాగంగా అఫ్గానిస్థాన్తో జరగనున్న సూపర్ 4 మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన పరాస్ మాంబ్రే.. బౌలింగ్ విభాగం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీతో టీమిండియా బౌలింగ్ బలం పెరిగింది. ఎన్సీఏ నుంచి బుమ్రా పురోగతిని నిశితంగా పరిశీలిస్తున్నాం. అతను జట్టులోకి వచ్చి సత్తా చాటడం సంతోషంగా ఉంది. బుమ్రా రాకతో మాకు నలుగురు నాణ్యమైన ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఇలాంటి బౌలింగ్ ఆప్షన్స్ ఉండటం జట్టుకు మంచిది. జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యాలకు ఎక్కువ అవకాశాలిచ్చి షమీని పక్కన పెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. అయితే ఆ విమర్శల్లో పసలేదు. మహమ్మద్ షమీ ఎంతో అనుభవజ్ఞుడు. దేశం కోసం ఎన్నోసార్లు అసాధారణ ప్రదర్శన చేశాడు. మహమ్మద్ షమీ లాంటి ఆటగాడిని పక్కనపెట్టడం అంత సులువు కాదు. మేం ఆటగాళ్లతో మాట్లాడాం. వారు మాపై విశ్వాసం ఉంచారు. మేం ఏ నిర్ణయం తీసుకున్నా అది జట్టుకు ప్రయోజనం కోసమే అని ఆటగాళ్లకు బాగా తెలుసు. ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా బౌలర్గా రాణించడం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నా. దీని కోసం మేం చాలా కాలం కృషి చేశాం. అతని వర్క్లోడ్ను మేనేజ్ చేస్తున్నాం. హార్దిక్ పాండ్యా ఫిట్గా ఉన్నాడని, ఆశించిన మేరకు రాణిస్తాడని నిర్ధారించుకున్నాం. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయ గలడు. భిన్నమైన బౌలర్. అతను మాకు వికెట్ టేకింగ్ బౌలర్.'అని పరాస్ మాంబ్రే చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఆసియా కప్లో ఆడుతున్న హార్దిక్ పాండ్యా పొదు పుగా బౌలింగ్ చేస్తున్నాడు. కీలకమైన సమయాల్లో వికెట్లు పడగొడుతున్నాడు. వరుస విజయాలతో దుమ్ము రేపిన టీమిండియా.. ఇప్పటికే ఆసియా కప్ ఫైనల్ బెర్త్ను ఖరారు చేసుకుంది. వెన్ను గాయంతో బాధపడిన బుమ్రా ఇటీవల ఐర్లాండ్తో జరిగిన టీ20 సిరీస్తో రీ ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియాకప్లో తన బౌలింగ్తో ఆకట్టుకుంటున్నాడు. అక్టోబర్ 5 నుంచి భారత్ వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్లో బుమ్రా కీలకం కానున్నాడు.



న్యూఢిల్లీ: టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్పై వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. కేఎల్ రాహుల్ రాకతో టీమిండియా మిడిలార్డర్ సమస్య తీరిందన్నాడు.అతని కారణంగా జట్టు బ్యాటింగ్లో నిలకడ పెరిగిందన్నాడు. ఐపీఎల్ 2023 సీజన్ సందర్భంగా తొడ కండరాల గాయానికి గురైన రాహుల్.. సుమారు 5 నెలల తర్వాత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. పాకిస్థాన్తో సూపర్ మ్యాచ్తో పునరాగమనం చేసిన రాహుల్.. తొలి మ్యాచ్లోనే శతకంతో చెలరేగాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్లోనూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వికెట్ కీపర్గానూ రాణిస్తూ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీని గుర్తు చేశాడు. ఒకప్పటి ధోనీలా బౌలర్లకు సలహాలు ఇస్తూ.. రివ్యూల విషయంలో కెప్టెన్ రోహిత్ శర్మకు అండగా ఉంటున్నాడు. విమర్శకులకు తన ఆటతోనే సమాధానం చెప్పాడు. తాజాగా ఓ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్ గురించి మాట్లాడిన అశ్విన్.. ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'కేఎల్ రాహుల్ రాకతో టీమిండియా మిడిలార్డర్కు నిలకడ వచ్చింది. మిడిలార్డర్లో బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. గతంలో ధోనీ తనదైన బ్యాటింగ్తో సత్తా చాటేవాడు. ఇప్పుడు కేఎల్ రాహుల్ అంతే సౌకర్యవంతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. రాహుల్ను ధోనీతో పోల్చడం లేదు. ధోనీ ఫినిషర్గా బరిలోకి దిగేవాడు. 6, ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసేవాడు. రాహుల్ నెమ్మదిగా ధోనీని తలపిస్తున్నాడు. శ్రీలంకతో ఇషాన్ కిషన్తో కలిసి అతను నెలకొల్పిన భాగస్వామ్యం అద్భుతం. టాపార్డర్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టిన దునిత్ వెల్లలాగే అద్భుత బౌలింగ్ను కూడా సమర్థవంతంగా ఆడాడు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. టీమిండియాకు తన సేవలు అవసరమనుకుంటే ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని అశ్విన్ తెలిపాడు. 'గత 14-15 సంవత్సరాలుగా టీమిండియా తరపున ఆడుతున్నా. నా కెరీర్లో ఎన్నో గొప్ప క్షణాలున్నాయి. అలాగే వైఫల్యాలు కూడా ఉన్నాయి. విజయాలు, వైఫల్యాలు సమానంగా ఉన్నాయి. కానీ, ఇండియన్ క్రికెట్ అని నా హృదయానికి దగ్గరగా టాటూ వేయించుకున్నాను. వారికి నా సేవలు రేపటి నుంచే అవసరమైనా అందుకు సిద్ధంగా ఉన్నా. నా వంద శాతం ప్రదర్శన చేస్తా'' అని అశ్విన్ పేర్కొన్నాడు.

## అతని రాకతో టీమిండియా బ్యాటింగ్ బలం పెరిగింది : అశ్విన్

## బంగ్లాదేశ్‌తో మ్యాచ్..

## భారత తుది జట్టులో కీలక మార్పులు!

హైదరాబాద్: ఆసియాకప్ 2023లో ఇప్పటికే ఫైనల్ చేరిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. సూపర్-4లో భాగంగా బంగ్లాదేశ్తో శుక్రవారం జరగనున్న మ్యాచ్లో అమీ తుమీ తేల్చుకోనుంది. ఆదివారం జరిగే ఫైనల్కు ముందు రిహార్సల్గా ఈ మ్యాచ్ను ఉపయోగించుకోనుంది. ఈ మ్యాచ్లో గెలిచినా.. ఓడినా టీమిండియాకు వచ్చే నష్టం ఏం లేదు. మరోవైపు బంగ్లాదేశ్కు జరిగే నష్టం కూడా ఏం లేదు. ఇప్పటికే ఆ జట్టు ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. వరుస విజయాలతో ఫైనల్ చేరిన టీమిండియా అదే జోరులో బంగ్లాదేశ్ను చిత్తు చేసి టైటిల్ బరిలోకి దిగాలని భావిస్తోంది. నామమాత్రపు మ్యాచ్ కావడంతో తుది జట్టులో మార్పులు చేసేందుకు టీమిండియా మేనేజ్మెంట్ సిద్ధమైంది. ముఖ్యంగా బౌలింగ్ విభాగంలో బెంచ్ బలాన్ని పరీక్షించాలని టీమిండియా మేనేజ్మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాతో పాటు మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యాలకు విశ్రాంతి ఇచ్చి వారి స్థానాల్లో మహమ్మద్ షమీ, శార్దూల్ ఠాకూర్, ప్రసిధ్ కృష్ణలను ఆడించనున్నారని క్రిక్బజ్ పేర్కొంది. బ్యాటింగ్ విభాగంలో సూర్యకుమార్ యాదవ్కు అవకాశం ఇవ్వనున్నారని పేర్కొంది. అతని కోసం ఇషాన్ కిషన్ను పక్కనపెట్టే అవకాశం ఉంది. ఆసియాకప్ 2023లో టీమిండియా వరుస విజయాలతో జోరు మీదుంది. పాకిస్థాన్తో జరిగిన లీగ్ మ్యాచ్ వర్షంతో రద్దయినా.. నేపాల్ విజయంతో సూపర్-4 చేరిన భారత్.. పాకిస్థాన్తో పాటు శ్రీలంకను చిత్తు చేసింది. పాకిస్థాన్తో బ్యాటింగ్, బౌలింగ్లో దుమ్మురేపిన టీమిండియా.. శ్రీలంకతో మాత్రం కాస్త తడబడింది. శ్రీలంక స్పిన్ ధాటికి బ్యాటింగ్ విభాగం విఫలమైనా.. బౌలర్లు సత్తా చాటి అద్భుత విజయాన్ని అందించారు.



## ఆదుకున్న రిజ్వాన్.. శ్రీలంక ముందు భారీ లక్ష్యం!

కొలంబో: ఆసియాకప్ 2023లో భాగంగా శ్రీలంకతో జరుగుతున్న సూపర్ 4 మ్యాచ్లో పాకిస్థాన్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్ (73 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సతో 86 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్తో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 42 ఓవర్లలో 7 వికెట్లకు 252 పరుగులు చేసింది. రిజ్వాన్కు తోడుగా ఇఫ్తికర్ అహ్మద్(40 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సతో 47) రాణించాడు. ఈ ఇద్దరూ ఆరో వికెట్కు 108 పరుగుల భాగస్వామ్యాన్ని అందించి జట్టును ఆదుకున్నారు. శ్రీలంక బౌలర్లలో మతీష పతీరణ(3/65) మూడు వికెట్లు తీయగా.. ప్రమోద్ మధుషాన్(2/58) రెండు వికెట్లు పడగొట్టాడు. మహీశ్ తీక్షణ, దునీత్ వెల్లలాగే(1/40) ఓ వికెట్ దక్కింది. టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన పాకిస్థాన్కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఇన్నింగ్స్ 5వ ఓవర్లో ఫకార్ జమాన్(4)ను ప్రమోద్ మధుషాన్ ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన బాబర్ ఆజామ్ మరో ఓపెనర్ అబ్దుల్లా షఫీఖ్(52) సైతం ఆదుకునే ప్రయత్నం చేశాడు. ఈ ఇద్దరూ కాస్త ఎదురు దాడికి దిగడంతో పాకిస్థాన్ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 36 పరుగులు చేసింది. అనంతరం స్పిన్నర్లు రంగంలోకి దిగగా.. పాకిస్థాన్ బ్యాటర్లు కాస్త తడబడ్డారు.

ఇప్పటికే ఎంతోమంది ఇతర రాష్ట్రాల ముద్దుగుమ్మలు టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. వారిలో.. విశ్వాసం, ఎంతవాడుగానీ సినిమాల్లో అజిత్ కూతురిగా నటించిన అనిఖా సురేంద్రన్ ఒకరు. మలయాళంతో పాటు తమిళ, కన్నడ చిత్రాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ.. తెలుగులోనూ బాగా పాపులర్ అయింది. నాగార్జున ఘోస్ట్‌లోనూ ఒక పాత్రలో మెరిసిన ఈ పాప.. వివరాల్లోకి వెళితే.. తెలుగులో హీరోయిన్‌గా అనిఖా సురేంద్రన్‌కు బుట్టబొమ్మ సినిమా మొదటిది. యూత్‌లో మరింత క్రేజ్‌ను పెంచుకునేందుకు ఈ ముద్దుగుమ్మ తన గ్లామర్‌పై మరింత ఫోకస్ పెంచింది. సోషల్ మీడియా లో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. రకరకాల డిఫరెంట్ ఔట్ ఫిట్లలో ఫొటోషూట్ చేస్తుంటుంది. హాట్‌హాట్‌గా పోజులిస్తూ అభిమానులకు ఎప్పుడూ టచ్‌లోనే ఉండేందుకు ప్రయత్నాలు చేస్తోంది. తన లేలేత అందాలతో కుర్రకారు మనసు దోచేస్తోంది. తమిళ స్టార్ హీరో ధనుశ 50వ పాన్ ఇండియా చిత్రంలోనూ అవకాశం అందుకుంది. ఇంకా ఈ అమ్మడు చేతిలో ఓ మలయాళ సినిమా మరో నాలుగు తమిళ చిత్రాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమాల్లో కొన్ని పోస్ట్ ప్రొడక్షన్స్ జరుపుకుంటుండగా.. మరికొన్ని చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఇవి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ చిత్రాలు కనుక మంచి విజయం సాధిస్తే అనిఖాకు భవిష్యత్‌లో మరిన్ని సూపర్ ఆఫర్స్ రావడం ఖాయమే.. ఫైనల్ గా అనిఖా.. తన యాక్టింగ్, బోల్ గ్లామర్ తో మంచి అవకాశాలనే పట్టేస్తుందని నెటిజన్లు అంటున్నారు.




మనం సినిమా manamcinema

## గ్లామర్ డోస్‌తోనే ఛాన్సులు కొట్టేస్తోంది!

## SIIMA - 2023 అవార్డ్స్‌కి సర్వం సిద్ధం



సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ ప్రతి ఏడాది అట్టహాసంగా జరుగుతుందనేది మనకు అందరికీ తెలిసిందే. ఇక ఈ ఏడాది కూడా మన సౌత్ సినీ పరిశ్రమకు చెందిన పలు సినిమాలు పలు క్యాటగిరిల్లో అవార్డులకు నామినేట్ అయ్యాయి. అయితే వీటిలో ఎవరెవరికి ఏ ఏ అవార్డులు దక్కాయి అనేది మరొక రెండు రోజుల్లో తెలియనుంది. కాగా ఈ అవార్డుల వేడుకని నేడు, రేపు దుబాయ్‌లో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో గ్రాండ్‌గా నిర్వహించ నున్నారు. కాగా సైమా - 2023 అవార్డుల వేడుకకి సంబంధించి ప్రెస్ మీట్ జరిగింది. ఈ ప్రెస్‌మీట్‌లో రానా దగ్గుబాటి, లక్ష్మి మంచు, శ్రీలీల, ప్రణీత సుభాష్, జేవీ ప్రకాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈవెంట్ ఈ ఏడాది మరింత గ్రాండ్‌గా జరిపేందుకు మేకర్స్ అన్నివిధాలుగా సన్నాహాలు చేసారని, తప్పకుండా ఇది అద్భుతంగా జరుగుతుందని ఆశి స్తున్నట్లు గెస్టులు తెలిపారు. కాగా వారి ప్రెస్ మీట్ తాలూకు ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## డ్రగ్స్‌ను ప్రోత్సహించేలా 'బేబి' చిత్రంలో సీన్లు

### 'బేబి' టీమ్‌కు షాకిచ్చిన హైదరాబాద్ సీపీ..!

బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్ అందుకున్న బేబి సినిమా నిర్మాతలు వివాదంలో చిక్కుకున్నారు. ఈ చిత్రంపై హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్‌ను ప్రోత్సహించేలా చిత్రంలో సీన్లు ఉన్నాయన్నారు. డ్రగ్స్‌ను ఏ విధంగా ఉపయోగించాలనే దశ్యాలను చూపించారని నోటీసులు జారీ చేశారు. మాదాపూర్‌లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో దాడులు నిర్వహించిన సమయంలో సన్నివేశాలు 'బేబి' సినిమాలో ఉన్నాయని సీపీ వివరించారు. అలాంటి దశ్యాలను చిత్రీకరించొద్దని సినిమా రంగానికి సీపీ విజ్ఞప్తి చేశారు. ఇప్పటి నుంచి ప్రతి సినిమాపై పోలీసుల నిఘా ఉంటుందని హెచ్చరించారు.




## పవన్‌కళ్యాణ్ 'ఓజి' స్టోరీపై ఇంట్రెస్టింగ్ బజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న లేటెస్ట్ భారీ మాస్ యాక్షన్ గ్యాంగ్ స్టర్ డ్రామా మూవీ ఓజి. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్ స్టర్‌గా పవర్‌ఫుల్ రోల్ చేస్తుండగా ఆయనకు జోడీగా ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ నుండి ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ గ్లింప్స్ హంగ్రీ చీతాకి సూపర్‌గా రెస్పాన్స్ లభించడంతో పాటు అది పవన్ ఫ్యాన్స్‌లో అలానే ఆడియన్స్‌లో మూవీపై భారీ అంచనాలు ఏర్పరిచింది. ఇక ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ యొక్క స్టోరీకి సంబంధించి ప్రస్తుతం ఒక న్యూస్ ప్రచారం అవుతోంది. దాని ప్రకారం ముంబై నగరానికి ఒక సాధారణ వ్యక్తిగా వచ్చిన ఓజాస్ గంభీర అనే టూరిస్ట్ కొన్ని అనుకోని పరిస్థితుల్లో గ్యాంగ్ స్టర్‌గా మారడం, అనంతరం అతడి చర్యల వలన కుటుంబాన్ని కోల్పోవడం జరుగుతుందట. అనంతరం శత్రువులపై అతడు ఏ విధంగా రివేంజ్ తీర్చుకుంటాడు అనే కథాంశంతో ఓజి తెరకెక్కుతున్నట్లు ప్రముఖ ఇంటర్నెట్ రేటింగ్ సంస్థ ఐఎండీబీ వారి పోర్టల్‌లో పోస్ట్ చేయబడింది. అయితే మరి ఈ కథ నిజంగానే ఓజి మూవీ దేనా లేదా ఏదైనా మార్పు ఉన్నదా అనేది తెలియాలి అంటే మాత్రం మూవీ రిలీజ్ వరకు ఆగాల్సిందే. ఎన్నో యాక్షన్ బ్లాక్స్‌తో దర్శకుడు ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.